ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, GUNTUR, ONGOLE,HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD,WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 41, పేజీలు : 12 వెల : 6.50



ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు: మీనా 2లో

శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్‌కు సన్నద్ధం: డిప్యూటీ సిఎం 3లో


# అందరి చూపు 'ఆస్కార్' వైపే





## ఆర్ఆర్ఆర్‌కు అవార్డుపై ఉత్కంఠ
## 'నాటునాటు' పాటపై జోరుగా బెట్టింగ్‌లు
## హాలీవుడ్‌కు క్యూ కట్టిన సినీప్రముఖులు

**లాస్‌ఏంజెల్స్, మార్చి12:** అంతర్జాతీయస్థాయిలో సినిమా అవార్డుల పంట పండించే అస్కార్ అవార్డుల ప్రధానోత్స వాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఉత్కంఠకు తెరతీస్తూ అవార్డుల కార్యక్రమం ప్రారంభ వేడుకలకు ఘనంగా శ్రీకారంచుట్టారు. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ప్రారొంభించిన ఈ సారి ఆస్కార్ వేడుకల్లో ట్రిపుల్‌ఆర్ చిత్రంపైనే అందరి ఫోకస్ పడింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 5.30 గంటలకు లాస్ ఏంజెల్స్‌లో ప్రారంభం అయింది. ఇప్పటికే తెలుగు చలనచిత్రసీమకు సంబంధించి ఆర్‌ఆర్‌ఆర్

≫11

# విశ్వసనీయతే ఊపిరి

## ప్రజల కలలు సాకారం చేసే దిశలో ప్రభుత్వం
## మన లక్ష్యాలు నెరవేరుతున్నాయి
## పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిఎం జగన్



**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** నమ్మకం, విశ్వసనీయత, నైతిక విలువలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. దేవుని దయ, ప్రజల దీవెనతో మన కలలు సాకారమవుతున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు. ప్రజలు మనల్ని నమ్ము తు న్నారు, మనం వారికి మంచిని చేస్తున్నామన్నారు. విశ్వసనీయత, విలువల పునాదులపై వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పురుడు పోసుకుందని ఆయన పునరుదా ్ఘటించారు. ట్విటరు వేదికగాను, పార్టీ కార్యాలయం నుంచి విడుదల చేసిన సమాచార ప్రకటనలోను సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంచుమించు నాలుగేళ్ల తమ ప్రభుత్వ పాలనలో ప్రజా సంకల్ప యాత్రల్లో భాగంగా ఏ వాగ్దానా లనైతే ఇచ్చామో, వాటిని అమలు చేసామన్నారు. ప్రజల కలలను సాకారంచేసేదిశలో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజాభ్యుదయం.అభ్యున్నతి కీలకంగా చేపట్టి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కోసం కొన్ని రంగా లపై దృష్టి సారించామన్నారు. మనల్ని మన ప్రజలు నమ్ముడమే కాకుండా జాతీయ స్దాయిలో ఇతర రాష్ట్రాలు మన కార్యక్రమాలను

≫2

# కౌన్సిల్ ఎన్నికలకు రంగం సిద్ధం

## 8 సీట్లలో నేడు పోలింగ్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు పట్టభద్రులు,రెండు ఉపాధ్యాయులు, మూడు స్థానిక సంస్థల నుంచి శాసన మండలి సభ్యుల ఎన్నికలు ఈ నెల 13న జరుగుతున్నాయి. ఈ ఎన్నికలకు పూర్వరంగాన్ని సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల జరుగుతున్న నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలలకు, ఉద్యోగులకు, ఇతరులకు సెలవులు ఇచ్చారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. శ్రీకాకుళం- విజయనగరం- విశాఖపట్టణం, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు,కడప- అనంతపురం- కర్నూల్ మూడు పట్టభద్రుల

≫2



## రాజకీయ సాధికారతకోసం
# కాపులు ఏకంకావాలి

## వారి ఓటు పడనందుకే గాజువాక, భీమవరంలో ఓడిపోయా
## అన్ని కులాలను సమానంగా చూడాలి : జనసేన అధినేత పవన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు నాయకులు సమాజానికి పెద్దన్న పాత్ర వహించాలని, బీసీ. ఎస్సీ లు,ఎస్టీలనుకలుపుకునిపోతే జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించవచ్చునని జెపీస్పీ అధినేత

≫2



# మాజీ సిఎం కిరణ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై

## బిజెపిలో చేరికకు రంగం సిద్ధం

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి


≫2

## సిబిఐ విచారణకు
# హాజరైన భాస్కర్‌రెడ్డి

## అధికారులు లేకపోవడంతో వెనుదిరిగిన వైనం
## భారీ పోలీసు బందోబస్తు మధ్య నెలకొన్న ఉత్కంఠ

**కడప క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్. వివేకా హత్య కేసులో సిబిఐ దూకుడు పెంచింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని విచారించి ఐదగురిని అరెస్టు చేసిన సీబీఐ అధికారులు కేసు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలన్న సంకల్పంతో రెండో పర్యాయం కీలక వ్యక్తులను విచారణ చేసింది. ఇందులో భాగంగా కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని మూడు సార్లు హైదరాబాదు సిబిఐ కార్యాలయంలో అధికారులు విచారించి ఆయనను ఓ దశలో అరెస్టు చేస్తారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. అయితే అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని కూడా సిబిఐ అధికా

≫2



ఆదివారం కర్ణాటకలోని మాండ్యలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీతో ఎంపి సుమలతభేటీ. చిత్రంలో సిఎం బొమ్మై

# పోరాటాల ఊపిరిగా ఎదిగిన నేత సిఎం జగన్: సజ్జల

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** పోరాటాలే ఊపిరిగా ముఖ్యమంత్రి జగన్ నాయకుడిగా ఎదిగారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టగానే ప్రజాభ్యున్నతికి బీజం పడిందన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో సిఎం జగన్ రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు.పల్లెలు ప్రగతి బాటలో ముందుకు సాగుతూ అనుష్య విజయాలను సాధించాయన్నారు.గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు అభ్యుదయాన్ని తీసుకుని వచ్చాయన్నారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మంత్రులు జోగి రమేష్,మేరుగు నాగార్జున,ఎంఎల్‌సీలు లేళ్ల అప్పిరెడ్డి,ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పోతుల సునీత,తెలుగు అకాడమీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి తదితర పలువురు నేతలతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డితో కేక్‌కోసారు.పార్టీ కార్యకర్తలకు శుభాభివందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాభ్యున్నతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశ్రమిస్తుందన్నారు. అనితర సాధ్యమైన రీతిలో రాష్ట్రంలో పార్టీని ముఖ్యమంత్రి జగన్ తీర్చిదిద్దారన్నారు. ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షంగా నిలుస్తున్నారన్నారు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సిపి ప్రజల పక్షమని తెలిపారు.

ప్రజలతో మమేకమైన రాజకీయాలే తమకు తెలుసునని పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం పాటు పడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ, విద్యా,వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వస్తున్నారన్నారు.ప్రజలకు ఏ పరిస్థితుల్లోనైనా తానుంటానని భరోసా కల్పించారన్నారు. 2009లో మహానేత వైఎస్సా రాజశేఖరరెడ్డి మరణం అంతో వందలాది గుండెలు ఆగిపోయాయన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత రాష్ట్రంలో చీకటి అలుముకుం దన్నారు. ఆయన మరణం తర్వాత ఒంటరిపోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. ఎన్నో లక్షల మంది పార్టీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి అడుగులు వేశారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ 51శాతం ఓట్లు సాధించారని తెలిపారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ప్రజా సంకల్పయాత్ర,ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతం నెరవేర్చారని పేర్కొన్నారు. ప్రతి పథకాన్ని పేదలకు చేరుస్తున్నారని వెల్లడించారు. ప్రజలు పెట్టుకున్న ఆశలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పాల్గొన్నారు.

# విశ్వసనీయతే ఊపిరి

అమలు చేస్తున్నామన్నారు.సుమారు రూ.40 లక్షల కోట్లు పెట్టుబడు పెట్టేందుకు భారీ కంపెనీలు మనతో ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. ఆదివారం సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు,ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అప్పుడే పార్టీ 12ఏళ్ల మైలు రాయికి విజయవంతంగా చేరుకుందనేదంతోషంగా ఉందన్నారు. ఈ పదేళ్ల ప్రయాణంలో కష్టసుఖాల్లో తనతోడుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందామన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితిలో నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేసామన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.విద్యా,వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.ఆ దిశలో వర్గాలను ప్రభుత్వం దృష్టిపెట్టి ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అత్యంత ఆధునిక.మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.వివిధ సంక్షేమ పథకాలద్వారా రూ.94,877కోట్లను 7.93కోట్ల మందికి అందించామన్నారు.రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.13,101కోట్లు అందించినట్లు చెప్పారు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టకు నీటిపారుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5లక్షల ఎకరాలను స్థిరీకరించేందుకు.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డయాఫ్రం వాల్ విషయంలో సాంకేతిక అంశాలను గుర్తించి పనులు చురుగ్గా ప్రారంభించామన్నారు.పేదల కోసం ప్రభుత్వం రేషన్ డోర్ డెలవరిని ప్రారంభించిదన్నారు. రాష్ట్రం పెట్టుబడిదారులకు,పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.భారత రాజ్యాంగకర్త డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ,పెన్షన్‌కానుక,కంటివెలుగు,నాడు-నేడు,వైఎస్సార్ చేయూత, ఆసరా, మత్స్యకారభరోసా, వైఎస్సార్ బీమా, జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. రాష్ట్రంలో సూదూరతగా సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి..నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎప్పుడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా,ఈ పథకాన్ని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు.7.2లక్షల ఎకరాల ఆయకట్టకు సాగునీటిని అందిస్తామన్నారు భావనపురం, మచిలీపట్నం, రామయపట్నం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలిపారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశాప్రాజెక్టు సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీలతపైన కేసుల నమోదవుతాయన్నారు.బాలికలపై జరిగే నేరాల విషయంలో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు.పాలనా,అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు.వైఎస్సార్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు.తెలుగును తప్పనిసరి చేస్తునే వచ్చే విద్యాసంవత్సరం పాఠశాల విద్యలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ప్రజల మద్దతు,కార్యకర్తల సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఆయన తమకు సహకరిస్తున్నందుకు పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



ఆదివారం మంగళగిరి జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతున్న పవన్

# కాపులు ఏకంకావాలి

పవన్ కళ్యాణ్ అన్నారు.మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేగొండి హరిరామజోగయ్య నేతృత్వంలోని కాపు సంక్షేమ సేన సదస్సులో పవన్ మాట్లాడారు.రాజకీయ సాధికారత కావాలంటే కాపులు ఏకం కావాలని ఈ సదస్సులో పవన్ అన్నారు.కులాలను విడగొట్టి లబ్ధిపొందే నాయకులు ఎక్కువయ్యారన్నారు.2008-09లో జరిగిన ఘటనలు నాలో పంతం పెంచాయన్నారు.ఉపాధి లబ్ధి పొందే నాయకులు ఎక్కువయ్యారు.2008-09లో జరిగిన ఘటనలు నాలో పంతం పెంచాయి.ఉపాధి,ఉద్యోగాలు కావాలని అడిగే స్థితిలోనే ఇంకా ఉన్నామన్నారు.పెద్ద కులాలతో గొడవలు వద్దన్నారు.అన్ని కులాలను సమానంగా చూడాలన్నారు. కాపులు కూడా కట్టుబాటు తీసుకోవాలన్నారు. సంఖ్యాబలం ఉన్న కులాల్లో ఐక్యత ఉండదన్నారు.కులం నుంచి నేను ఎప్పుడు పారిపోను అన్నారు.సంఖ్యాబలం ఉన్న కాపులు అధికారానికి దూరంగా ఉన్నారన్నారు. కాపులు అధికారంలోకి వస్తే మిగతా వారిని తొక్కేస్తారని విష ప్రచారం జరిగిందన్నారు.సమాజాన్ని విడగొట్టేవారే ఎక్కువ కలిసే వారు తక్కువన్నారు. ఎవరితోను కలిసి ఒప్పందాలు పెట్టుకోను అన్నారు.నిర్వేపాటంగానే ఉంటామన్నారు. మీ ఆత్మగౌరవాన్ని తగ్గించనన్నారు. వాస్తవిక ధోరణి ఎలా ఉందో దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తానన్నారు. జనసేనను నమ్మిన ఏ ఒక్కరి ఆత్మగౌరవాన్ని తగ్గించనన్నారు. ఇతర పార్టీల అజెండా కోసం మేము పనిచేయమన్నారు. రూ.వెయ్యి కోట్లతో రాజకీయాలు చేయలేమన్నారు. పార్టీ పడవలేమన్నారు.భావాలబలం ఉంటేనే పార్టీని నడపగలమన్నారు. పార్టీని ఇంకా ప్రతిభాల పవనాల మధ్యే నడుపుతున్నా కాపులంతా నాకు ఓటువేస్తే గాజువాక, భీమవరంలో గెలిచేవాడినినన్నారు. ఓటర్ల వైవిధ్యమైన తీర్పును ఎవరైనా గౌరవించాల్సిందునన్నారు. పదేళ్ళుగా అనేక మాటలు పడ్డానన్నారు. అవేమీ పడాల్సిన అవసరం లేదన్నారు.గత ప్రభుత్వంలో రిజర్వేషన్ గురించి మాట్లాడిన వారు ఇప్పుడెందుకు మాట్లాడరని? అని ప్రశ్నించారు.వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాపు రిజర్వేషన్ గురించి మాట్లాడారా? కుల ఆత్మగౌరవాన్ని చంపుకొని మరీ వైకాంగ్రెస్‌కు ఎందుకు ఓటేసారు. 2024 ఎన్నికలు చాలా కీలకమన్నారు.సంఖ్యా బలాన్ని అనుసరించి మన సత్తా చాటు కోవాలన్నారు. సంఘాలను ఐక్యం చేసుకుంటే దక్షిణ భారతదేశంలోనే పెద్ద పాత్ర పోషిస్తామన్నారు.

## హాజరైన భాస్కర్‌రెడ్డి

రులు నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా ఆదివారం కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో భాస్కర్‌రెడ్డిని విచారణకు హాజరు కావాలని సిబిఐ నోటీసులు ఇవ్వడంతో ఎట్టకేలకు ఆయన ఆదివారం కేంద్ర కారాగారం వద్ద హాజరయ్యారు. అయితే భాస్కర్ రెడ్డి వస్తాడన్న తెలుసుకున్న వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య అనుచరులు భారీ సంఖ్యలో పదుల వాహనాలతో అక్కడికి చేరుకున్నారు. అయితే సిబిఐ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వైఎస్.భాస్కర్‌రెడ్డి అక్కడి నుంచి ఇంటికి వెనుదిరిగాడు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్ర కారాగారం వద్ద వైఎస్సార్సీ శ్రేణులను భాస్కర్‌రెడ్డి అనుచరులతో ఉత్కంఠకు తెరలేపింది. వీరిని నియంత్రించడం పోలీసులకు ఒదశలో వీలు కాలేదు. కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి నేతృత్వంలో పోలీసులు కారాగారం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై

రాజీనామా చేసారు.ఆ మేరకు ఆయన ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు లేఖరాసారు.కిరణ్‌కుమార్ రెడ్డి రేపు ఎల్లుండి ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షాను కలుసుకునే అవకాశం ఉంది.అనంతరం ఆయన బిజెపిలో ఆ పార్టీ కేంద్ర అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో చేరే అవకాశం ఉంది.2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఎపికి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసారు.రాష్ట్ర విభజనను వ్యతిరేకించారు. ఉమ్మడి ఏపీలో 2005 నుంచి 2009 వరకు శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్‌గాను. 2009 నుంచి 2010 వరకు శాసనసభ స్పీకరుగాను అక్కడ నుంచి సిఎంగాను బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర విభజన వరకు సిఎంగా కొనసాగారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 779853
2nd Prize Rs.7000/- 89373
3rd Prize Rs.3500/-
07602 18280 21925 24764 51546
53981 61487 70012 74096 78148
4th Prize Rs.200/-
0262 1471 2036 2972 3399 7262 8141
8867 8937 9450
5th Prize Rs.100/-
0631 2698 3306 3418 5394 7150 7252
8629 9252 9625
6th Prize Rs.50/-
0000 1741 3548 5113 6509 7734 8965
0122 1775 3646 5240 6517 7809 9029
0129 1780 3655 5257 6601 7825 9119
0288 1970 3769 5327 6615 8038 9215
0292 2197 3836 5346 6903 8134 9281
0450 2203 3869 5446 6932 8173 9345
0537 2542 4190 5526 7017 8230 9409
0593 2688 4237 5544 7325 8615 9435
1024 2752 4425 5583 7389 8652 9457
1080 2829 4567 5623 7545 8742 9622
1151 3092 4648 5637 7598 8828
1243 3298 4701 5879 7605 8838
1593 3303 4745 5964 7625 8862
1627 3362 4874 6213 7635 8939
1712 3413 5018 6316 7719 8964

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 131184
2nd Prize Rs.7000/- 69264
3rd Prize Rs.3500/-
08564 08986 14282 15822 19012
25036 37130 48671 61004 98116
4th Prize Rs.200/-
0626 0920 1176 2239 3321 4076 5044
6040 6690 7265
5th Prize Rs.100/-
1412 2736 3442 4130 4944 5733 7367
7888 8159 9037
6th Prize Rs.50/-
0174 2229 3154 4499 5950 7851 8967
0288 2252 3214 4540 6105 7859 8970
0352 2344 3307 4567 6275 7886 9112
0593 2436 3358 4620 6428 7891 9439
0868 2476 3536 4683 6516 7899 9449
0953 2543 3588 4686 6567 7929 9501
1052 2558 3647 4791 6746 7993 9635
1104 2579 3729 4807 6857 8021 9708
1174 2625 3780 4863 7301 8062 9829
1233 2665 4111 4908 7378 8265 9913
1411 2731 4206 5354 7381 8267
1443 2847 4292 5503 7464 8414
1636 2899 4364 5621 7656 8570
1827 3033 4413 5775 7807 8701
1947 3036 4418 5870 7826 8711

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 452729
2nd Prize Rs.7000/- 40431
3rd Prize Rs.3500/-
17026 21002 22032 49987 62999
64454 65389 73296 74192 93352
4th Prize Rs.200/-
0001 0747 0893 2541 2899 3332 4114
5258 5502 7748
5th Prize Rs.100/-
0446 0683 1412 2507 4256 5726 7349
7912 8041 9075
6th Prize Rs.50/-
0045 1504 2853 4575 5954 7610 8822
0085 1563 2957 4694 6045 7691 8973
0200 1667 3124 4743 6086 7882 9056
0269 1754 3216 4772 6216 7901 9347
0725 1766 3217 4863 6225 7908 9358
0797 1796 3298 4930 6423 8145 9540
0835 1856 3631 4937 6603 8241 9606
0850 2114 3726 5105 6899 8354 9697
0935 2274 3938 5316 6922 8366 9774
1159 2308 4013 5421 6944 8378 9933
1297 2403 4099 5614 7071 8450
1317 2434 4149 5799 7333 8528
1419 2476 4165 5800 7391 8533
1472 2493 4384 5813 7462 8747
1487 2837 4440 5873 7604 8779

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 539476
2nd Prize Rs.7000/- 14911
3rd Prize Rs.3500/-
24795 38650 42628 44188 67663
74122 79862 83420 94644 97231
4th Prize Rs.200/-
1186 1329 2404 2513 2612 2950 7511
7910 8123 9099
5th Prize Rs.100/-
0282 0856 1696 2682 4774 5784 6381
6399 6575 7178
6th Prize Rs.50/-
0014 1512 2500 4190 5870 7492 8977
0028 1617 2547 4223 5924 7543 8982
0091 1751 2633 4301 6247 7608 9173
0209 1915 2856 4456 6291 7721 9177
0265 1962 3066 4603 6305 7741 9327
0302 1963 3112 4772 6407 7972 9497
0418 1997 3128 4883 6614 8041 9498
0542 2171 3346 4927 6639 8067 9545
0616 2249 3495 5034 6803 8116 9717
0655 2268 3508 5070 6884 8505 9882
0837 2273 3511 5378 7014 8647
1243 2274 3591 5541 7122 8712
1389 2276 3737 5600 7176 8717
1412 2310 3840 5657 7204 8724
1509 2407 4156 5747 7316 8924

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 379231
2nd Prize Rs.7000/- 06703
3rd Prize Rs.3500/-
08879 18565 45707 48145 54555
58461 62221 62291 79742 88151
4th Prize Rs.200/-
0255 0354 1253 7478 7623 8371 9116
9198 9658 9782
5th Prize Rs.100/-
0529 0835 1131 2730 3518 3743 5984
7098 7209 7676
6th Prize Rs.50/-
0002 2042 3681 4680 6638 8099 8930
0007 2050 3692 4984 6659 8164 8981
0389 2084 3698 5069 6709 8195 9041
0503 2285 3748 5186 6834 8217 9234
0526 2362 3823 5229 6837 8239 9526
0616 2363 3921 5601 6941 8309 9529
0805 2528 3969 5794 6967 8397 9622
0972 3045 4011 5871 7171 8477 9748
1107 3066 4128 5884 7195 8483 9822
1438 3116 4321 5921 7427 8706 9859
1442 3394 4456 5946 7692 8721
1546 3447 4522 6328 7807 8853
1620 3543 4564 6422 7934 8862
1868 3642 4603 6436 8031 8880
1894 3657 4637 6553 8067 8881

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 256785
2nd Prize Rs.7000/- 44409
3rd Prize Rs.3500/-
06473 15022 17852 34018 41797
50435 58657 74530 86791 91134
4th Prize Rs.200/-
0022 0463 0914 1273 1938 3325 4226
8966 9144 9379
5th Prize Rs.100/-
0515 0812 1865 2203 2222 4003 6739
7434 9398 9704
6th Prize Rs.50/-
0062 1595 3574 5310 7017 8105 9486
0102 1674 3596 5379 7021 8284 9593
0302 1755 3864 5408 7026 8300 9616
0496 1960 4269 5422 7052 8304 9683
0539 2066 4422 5567 7182 8480 9740
0563 2388 4493 5707 7226 8497 9759
0727 2553 4697 5771 7255 8535 9795
0790 2578 4703 5998 7438 8630 9848
0900 2788 4881 6036 7724 8663 9853
1161 3002 4893 6135 7763 8772 9900
1227 3041 4926 6295 7782 8806
1404 3172 4993 6366 7855 9074
1476 3310 5134 6439 7887 9211
1478 3532 5163 6630 8067 9330
1543 3566 5236 6844 8069 9449

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 376326
2nd Prize Rs.7000/- 14097
3rd Prize Rs.3500/-
08881 13378 19411 34763 43652
64112 71840 75932 85606 95228
4th Prize Rs.200/-
0622 0652 0918 2334 5361 5510 7350
8070 8581 9071
5th Prize Rs.100/-
0337 1984 2222 4464 5175 5634 7091
8995 9634 9685
6th Prize Rs.50/-
0049 1368 2671 4222 5497 7287 8318
0113 1433 2727 4255 5752 7296 8531
0190 1482 2781 4327 5901 7337 8717
0328 1578 2841 4479 6020 7365 8861
0431 1646 2973 4511 6110 7465 8917
0510 1857 3168 4525 6210 7645 9280
0558 1889 3215 4579 6229 7648 9429
0700 1976 3322 4740 6307 7698 9465
0855 2028 3437 4793 6361 7764 9480
0893 2095 3792 4884 6762 7914 9512
0942 2210 3879 4944 6883 8047
1136 2329 3961 5001 6952 8096
1209 2374 3966 5060 7114 8101
1267 2439 4080 5211 7121 8149
1303 2445 4111 5301 7146 8256

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 886504
2nd Prize Rs.7000/- 03267
3rd Prize Rs.3500/-
15496 25228 27593 50829 62084
71322 71885 73197 78334 93007
4th Prize Rs.200/-
1170 2674 2915 3741 5373 7082 7284
7409 8182 8584
5th Prize Rs.100/-
1100 2502 2680 2901 3756 4142 5857
6154 8652 9701
6th Prize Rs.50/-
0028 1358 3324 4635 6203 7875 9293
0311 1442 3465 4662 6377 7904 9320
0468 1799 3475 4858 6510 7928 9323
0586 2065 3671 4968 6617 8061 9370
0587 2082 3693 5151 6777 8268 9380
0741 2259 3695 5197 6817 8296 9511
0849 2449 3798 5280 6827 8388 9799
0873 2605 3995 5321 6998 8491 9825
0887 2758 4114 5344 7029 8536 9844
0996 2817 4147 5428 7306 8578 9992
1075 2874 4197 5884 7455 8686
1079 3041 4395 5894 7584 8709
1167 3077 4551 5903 7632 9168
1312 3087 4555 5917 7701 9188
1332 3100 4578 5936 7828 9217

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 453135
2nd Prize Rs.7000/- 25832
3rd Prize Rs.3500/-
04754 07186 13002 44539 58054
73535 74787 76056 82052 86886
4th Prize Rs.200/-
0753 1550 4190 4626 4776 5341 6132
6502 7516 8062
5th Prize Rs.100/-
1640 2919 2950 5300 6595 7105 7934
8685 9005 9119
6th Prize Rs.50/-
0006 1327 3219 4559 5626 6762 8889
0167 1366 3377 4563 5705 7036 8902
0220 1559 3603 4577 5713 7200 9011
0240 1690 3693 4657 5715 7205 9079
0386 1772 3775 4808 5767 7215 9112
0486 1837 3826 4852 5773 7299 9196
0563 2135 3925 4943 5936 7322 9222
0572 2171 4018 4988 6028 7585 9421
0646 2242 4037 5091 6060 7784 9786
0930 2669 4067 5127 6505 7987 9828
1156 2704 4073 5159 6522 8446
1182 2967 4163 5207 6531 8512
1184 2976 4272 5285 6550 8585
1202 2977 4435 5340 6671 8668
1207 3055 4518 5583 6746 8731

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 978917
2nd Prize Rs.7000/- 85351
3rd Prize Rs.3500/-
10641 16477 35293 37935 50330
61418 63388 63848 64464 82410
4th Prize Rs.200/-
0837 1379 3119 3512 3643 5020 5031
5858 7864 9292
5th Prize Rs.100/-
1214 2507 3710 5763 5871 6382 7829
8071 8318 9513
6th Prize Rs.50/-
0032 1527 3007 4465 5789 7346 9424
0197 1668 3054 4505 6011 7379 9430
0309 1683 3154 4541 6256 7549 9477
0461 1955 3590 4623 6281 7684 9509
0824 1966 3681 4727 6330 7877 9547
0970 2026 3719 4777 6423 8084 9555
1055 2054 3725 4805 6446 8158 9632
1126 2119 3744 4818 6531 8247 9752
1210 2195 3983 4874 6685 8298 9937
1311 2371 4005 5134 6770 8360 9952
1339 2381 4096 5188 6832 8398
1345 2401 4141 5233 6948 8411
1401 2790 4304 5356 7156 8584
1468 2880 4332 5425 7179 9351
1490 2986 4396 5748 7258 9415

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 598845
2nd Prize Rs.7000/- 43247
3rd Prize Rs.3500/-
19398 19687 21345 32509 43604
54138 65866 76940 87338 87452
4th Prize Rs.200/-
0582 3320 4054 4778 5121 5830 6113
6569 7377 9866
5th Prize Rs.100/-
0304 0719 3162 3750 4194 5387 5629
8050 8109 8167
6th Prize Rs.50/-
0056 1723 3240 5384 6954 8040 9327
0060 1990 3700 5500 7070 8091 9414
0089 2197 3765 5826 7185 8152 9428
0123 2229 4104 5879 7196 8189 9436
0289 2382 4117 5972 7203 8246 9552
0322 2453 4141 6140 7273 8286 9591
0395 2463 4161 6212 7404 8328 9682
0748 2464 4202 6317 7448 8811 9902
0978 2560 4385 6347 7562 8865 9939
1079 2575 4388 6361 7574 9029 9954
1138 2748 4632 6449 7647 9039
1312 2826 4912 6521 7657 9077
1346 3038 4996 6643 7747 9202
1394 3141 5007 6650 7825 9276
1652 3229 5259 6702 7948 9315

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 831764
2nd Prize Rs.7000/- 64186
3rd Prize Rs.3500/-
18694 29925 31609 42410 53810
64429 75504 86440 86847 97575
4th Prize Rs.200/-
1097 1247 2167 3490 3948 4054 6989
7421 8404 9766
5th Prize Rs.100/-
0009 1050 2027 2340 2424 3539 4077
5320 6504 8138
6th Prize Rs.50/-
0215 2005 3414 4718 6596 7420 8832
0464 2020 3460 4877 6664 7494 8930
0510 2040 3487 4894 6788 7502 8995
0521 2059 3618 5045 6901 7718 9029
0713 2062 3856 5199 6929 7854 9098
0887 2416 3888 5289 6962 7887 9405
0891 2509 3895 5359 6979 8117 9539
1019 2683 4128 5413 7006 8163 9662
1227 2764 4195 5535 7050 8179 9816
1443 2801 4401 5946 7081 8256 9981
1446 2877 4456 6041 7091 8313
1466 3090 4471 6210 7111 8612
1581 3171 4484 6245 7283 8620
1618 3294 4629 6297 7347 8633
1681 3396 4672 6537 7418 8641

# ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం

## ఉదయం 8 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా




**సచివాలయం, మార్చి12, ప్రభాతవార్త:** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని ఎన్నికలకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేసినట్లు సమాచారం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆదివారం సచివాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం 8 గంటలు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందని ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్లు నమోదుకు సంబంధించి ప్రతిపక్షాలు అందించిన వివరాలపై ఇప్పటికే రెండు సార్లు విచారించి అనర్హత ఉన్న ఓట్లను తొలగించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు తుది ఓటర్ల జాబితాను జారీ చేశామని ఆ తేదీకు ముందు అందిన అన్ని ఫిర్యాదులపై స్పందించామని తెలిపారు. టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకు సంబంధించి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, జిల్లాల్లో అన్నీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని తుది నివేదికను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలకు సంబంధించి బ్యాలెట్ పేపర్ చాలా పెద్దగా ఉన్నందున తెలంగాణ రాష్ట్రం నుంచి బ్యాలెట్ బాక్సులు అదనంగా తెప్పించామన్నారు. కొన్ని బ్యాలెట్లలో 38 మంది అభ్యర్థులు ఉండగా కొన్ని బ్యాలెట్స్‌లో 44 మంది అభ్యర్థులు ఉన్నారని దీంతో ప్రాధాన్యత క్రమంలో ఓట్లు వేయాల్సి ఉన్నందున జాప్యం జరిగే అవకాశం ఉందని.. అవసరం అయితే సమయం పొడిగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి 48గంటల ముందు నుంచే నిలిపివేశామని దీంతో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే తప్పకుండా చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఫోన్లు, కెమెరాలు, వీడియో చిత్రీకరణ అనుమతించబడదని పోలీస్ స్టేషన్‌లో నలుగురి కంటే ఎక్కువ ఉండకూడదన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశామని లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో అనుమతించామని తెలిపారు. మొత్తంగా మూడు గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్, 8 లోకల్ అథారిటీలకు సంబంధిచిన అభ్యర్థులకు పోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతిపక్షాలు నుంచి 663 ఫిర్యాదులు అందగా 500 పైగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ఏజెంట్‌గాఉండేవారు ఆ నియోజకవర్గానికి సంబంధించిన వారైతే అనుమతిస్తామని ఆధార్ కార్డు, అడ్రస్ ప్రూఫ్ పరిశీలించి ఏజెంజ్‌గా నియమించుకోవచ్చని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారైనా అభ్యంతరం లేదన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొబైల్ పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బలగాలు అందుబాటులో ఉంటూ పర్యవేక్షిస్తుంటారని దీనికి సంబంధించి ఆయా నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 16న ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రారంభిస్తామని సమయం ఎంతైనా ఫలితాలు వచ్చే వరకూ కౌంటింగ్ కొనసాగుతుందని తెలిపారు.

# కౌన్సిల్ ఎన్నికలకు రంగం సిద్ధం

నియోజకవర్గ స్థానా లకు, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప-అనంతపురం - కర్నూలు రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాలకు,శ్రీకాకుళం,పశ్చిమగోదావరి, కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పు గోదావరి, చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎదురుగా ఎవ్వరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,మొత్తం రేపు ఎన్నికలు జరిగే మొత్తం 8 స్థానాల్లో మూడు పట్టభద్రుల స్థానాలకు 1,172 పోలింగ్ స్టేషన్లు, 2 ఉపాధ్యాయ స్థానాల ఎన్నికకు 351 పోలింగ్ స్టేషన్లు,మూడు స్థానిక సంస్థల స్థానాల ఎన్నికలకు 15 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.మొత్తం ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగే స్థానాల్లోని 1,538 పోలింగ్ స్టేషనుల్లో 584 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గురించారు.వీటిలో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు పోలింగ్ కేంద్రాలకు వెలుపల కుడా వీడియోగ్రఫీని చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఈ పోలింగ్ సందర్భంగా అధికార,విపక్షాలు ఆయా కేంద్రాల్లో మోహరించి పనిచేస్తున్నాయి.ముఖ్యంగా రెండు ఉపాధ్యాయస్థానాల ఎన్నికకు సంబంధించి అధికార,విపక్షాలు పూర్తి దృష్టి పెట్టాయి.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా విపక్షాలు పనిచేయాలని టీడీపీ,సీపీఐ.సీపీఎం పిలుపును ఇచ్చాయి.

## వారం - వర్జ్యం

**13-3-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
షష్ఠి సా.06-28; అనూరాధ తె.05-30
వర్జ్యం ఉ.10-00 ల 11-33
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా నడుస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**మిథునం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** ఆందోళన చెందుతారు. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కన్య:** ఖర్చులు అధికంగా ఉంటాయి. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండడం చెప్పదగిన సూచన.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేస్తారు.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల ఫలితాలపై వ్యతిరేక ఓటు ప్రభావం

## అనూహ్యంగా కార్యదర్శిగా ఎన్నికైన మల్లికార్జున

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంప్లాయీస్ సంఘ్ బలపర్చిన మల్లికార్జున కార్యదర్శిగా అనూహ్యంగా గెలుపొంది అందరినీ విస్మయానికి గురి చేశారు. డివిజన్ లో కాల పరిమితి పూర్తి అయిన రైల్వే ఇన్స్టిట్యూట్ల పాలక మండలిలకు ఎన్నికలు నిర్వహించాలని రైల్వే నిర్ణయించింది. ఇందులో భాగా కీలక పదవులు అయిన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులతోపాటు లలిత కళలకు సంబంధించిన పదవుల నిర్వహణ నిమిత్త ఠ ఆరుగురు కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఆయా అభ్యర్థులను ఎన్నుకునేందుకు ఈ నెల 2న నందలూరులో 10న గుంతకల్లు, గుత్తి రాయచూరులలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో నందలూరు, గుత్తిలలో రైల్వే మజ్దూర్ యూనియన్ ప్యానెల్, రాయచూరులో ఎంప్లాయీస్ సంఘ్ ప్యానెల్ లు విజయం సాధించాయి. ఇక గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 927 మంది ఓటర్లు ఉండగా వీరిలో 810 మంది ఓ టర్లు తమ ఓటు హకు ్కను వినియోగించుకోవడంతో మొత్తం పోలింగ్ 87.37 శాతం నమోదైంది. ఎంపి, ఎమ్మెల్యేల సాధారణ ఎన్నికలను తలపించే రీతిలో సాగిన ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. గత ఎన్నికల్లో గెలుపొందిన రైల్వే మజ్దూర్ యూనియన్ బలపర్చిన మేఘశ్యాం ప్యానెల్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం, అవినీతి, అక్రమాలు, సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వంటి అంశాలను, తప్పిదాలను ఎండగడుతూ ఓటర్ల దృష్టికి తీసుకెళ్లే విధంగా ఎంప్లాయీస్ సంఘ్ ప్రచారం నిర్వహించింది. తమదే విజయమని ఓవర్ కాన్ఫిడెన్స్ తో కార్యదర్శి అభ్యర్థిని మార్చకుండా, కొత్త వారితో ఏర్పడ్డ ప్యానెల్ తో ఎన్నికల బరిలో దిగింది. సంయుక్త కార్యదర్శి కోశాధికారి పదవులతోపాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులు గెలిచిన, అత్యంత కీలకమైన కార్యదర్శి పదవి మాత్రం ఎంప్లాయీస్ సంఘ్ ప్యానల్ నుంచికార్యదర్శిగా బరిలో దిగిన మల్లికార్జునకు వరించింది. మల్లికార్జున 426 ఓట్లు లభించగా, మేఘశ్యాంకు 284 ఓట్లు మాత్రమే వచ్చాయి. దింతో ఎంప్లాయీస్ సంఘ్ కార్యదర్శి అభ్యర్థి మల్లికార్జున తన సమీప ప్రత్యర్థి మేఘశ్యామ్‌పై 142 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో వ్యతిరేక ఓటుతో మేఘశ్యాం అపజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసిన మునీర్ బాషాకు 188 ఓట్లతో, కోశాధికారిగా పోటీ చేసిన యల్లప్ప 128 ఓట్ల మెజార్టీతో, కమిటీ సభ్యులుగా చంద్రమౌళి-231, యస్.కె. మహబూబ్ బాషా-72, సయ్యద్ ముజఫర్-52, నటరాజ్ నవీన్-74, రంగస్వామి-102, వహీద్ అలీ షేక్లు మెజార్టీతో గెలుపొందినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# 30న శ్రీరామనవమి ఆస్థానం


## - 31న పట్టాభిషేకం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడిగా అవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# సిఎం జగన్ ఓటమే అందరి లక్ష్యం

- అందుకే పిడిఎఫ్‌తో పరస్పర ఒప్పందం- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు
- మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపికే.. 2వ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్‌కు - పార్టీ శ్రేణులకు, ప్రజలకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా నిరంకుశ పాలన సాగిస్తున్న సిఎం జగన్ ఓటమే ఇప్పుడు అందరి లక్ష్యంగా మారిందని సిపిఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన బుద్ధి చెప్పేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో అవకాశం వచ్చిందన్నారు. అందుకే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని పక్షాలతో కలిసి వెళ్తున్నామని ఆమె చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ రామకృష్ణ, సిపిఐ ముఖ్య నాయకులతోపాటు పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు, ఏజెంట్లతో ఆమె సమావేశమయ్యారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులతో పరస్పరం అవగాహనతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. అందుకే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని, రెండవ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్‌కి వేయాలని సూచించారు. అదే సందర్భంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే వారు రెండవ ప్రాధాన్యత ఓటు టీడీపీకి వేసేలా సహకరిస్తున్నారని సునీత అన్నారు. సమయం లేనందున ఈ విషయాన్ని ఎక్కువమందికి చేర్చాలన్నారు. అన్ని చోట్ల అన్ని ఎన్నికల్లో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న వైసీపీకి గట్టి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం

## - పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న బ్యాలట్ బాక్సులు

## - నేటి ఉదయం 8 నుంచి సా.4గంటల వరకు పోలింగ్

**తొట్టంబేడు, మార్చి 12 ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి ఎంఎల్‌సి, పట్టభద్రుల ఓటర్లు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లుపూర్తిశామని ఎఈఆర్ మరియు ఆర్డీవో కెఎస్.రామారావు వివరించారు. ఈసందర్భంగా ఆదివారం స్కిట్ కళాశాలలో శ్రీకాళహస్తి డివిజన్‌లోని 8మండలాలకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. డివిజన్ పరిధిలో 25 పోలింగ్ కేంద్రాల్లో 15043 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, 811మందిఉపాధ్యాయ ఓటర్లు , ఇతరులు ఇద్దరు ఉన్నారన్నారు. ఎన్నికల్లో విధులు ఎలా నిర్వహించాలో పిఒ, ఎపిఒలు, సెక్టోరల్ అధికారులుతో పాటు పోలీసు సిబ్బంది ద్వారా వారివారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఓటు ఎలా వేయాలో తెలియజేస్తారన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుందని, ఇప్పటికే సంబందిత ఓటర్లకు స్లిప్పులను పంపిణీచేశామన్నారు.ఓటు వేసే ప్రతి ఒక్కరు తమ ఆధార్‌కార్డు, లేదా ఓటర్‌కార్డు తప్పక తీసుకురావాలన్నారు. ప్రతి రూట్‌కు బస్సులను ఏర్పాటుచేశామని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటుచేయడంతోపాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేశామన్నారు.



పోలింగ్ సామగ్రిని తీసుకెళ్తున్న సిబ్బంది

పట్టభద్రుల ఎన్నికలపోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్‌నంబర్ 238 సరస్వతీబాయి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రూం నంబర్ 13, జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల బూత్ నంబర్ 239, రూం నంబర్ 22 సరస్వతీబ్లాక్ మరియు 239ఎ రూంనంబర్ 20, 239బి రూం నంబర్ 19 సరస్వతీబ్లాక్, కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం 240, రూం నంబర్ 18, 240ఎ రూంనంబర్ 5, తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రూంనంబర్ 2 ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి ఎఈఆర్ఓ మరియు ఆర్డీవో రామరావు మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి రేణిగుంట గ్రాడ్యుయేట్స్‌కు పోలింగ్ కేంద్రాలు 235, 236, 236ఎ, టీచర్స్ పోలింగ్ కేంద్రం 117, ఏర్పేడు మండలంలో 237, 237ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రానికి సంబంధించి 118, శ్రీకాళహస్తి 238, 239, 239ఎ, 239బి, 240, 240ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రం 119, నారాయణవనం 246, 246ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రం 125, తొట్టంబేడు 241, టీచర్ల పోలింగ్ కేంద్రం 120 కెవిబిపురం బూత్ నంబర్ 245, టీచర్ల పోలింగ్ కేంద్రం 124, పిచ్చాటూరు 247 పోలింగ్ కేంద్రం, టీచర్ల పోలింగ్ కేంద్రం 126, నాగలాపురం 248, టీచర్ల పోలింగ్ కేంద్రం 127ను ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం మధ్యాహ్నం భోజనవిరామం తర్వాత పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్‌బాక్సులు, బ్యాలెట్‌పేపర్లు, ఇతర సామగ్రిని అందించి పటిష్టపోలీసు బందోబస్తుతో ఆర్టీసి బస్సుల్లో వారివారి కేంద్రాల వద్దకు చేర్చారు. పోలింగ్ కేంద్రంలో పిఒలు ఇచ్చిన పెన్‌తోనే ఓటు వేయాలని తెలిపారు.

# కనిగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - అదుపు తప్పి కారు బోల్తా.. ఇద్దరు మృతి

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త** కనిగిరి సమీపంలో కాశిరెడ్డి కాలనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారులో విజయవాడ వైపు నుంచి నెల్లూరు వైపు కనిగిరి మీదుగా వెళ్తుండగా ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. కల్వర్టుని ఢీకొని పల్టీలు కొటి ్ట బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా స్థానికులు 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం కనిగిరి ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం రాంపాడు గ్రామానికి చెందిన నర్రా రామకోటయ్య సతీమణి వాణి కుమారుడు బ్రహ్మేశ్వరావులు గుంటూరులో జరుగు వివాహానికి సొంత కారులో బయలుదేరడం జరిగింది. వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలో నిద్ర మంపుకు గురై తెల్లవారుజామున కాశిరెడ్డికాలనీలో కారు సైడు కల్వర్టును ఢీకొని మూడు పల్టీలు కొట్టడం జరిగింది. తండ్రి, కుమారులు అయిన రామకోటయ్య, బ్రహ్మేశ్వరరావులు అక్కడికక్కడే మృతి చెందగా కొన ఊపిరితో బ్రహ్మేశ్వరరావు తల్లి వాణి కొట్టుమిట్టాడుతుంది. అక్కడ గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై ్స మృతదేహాలను పోస్టుమార్టంకు వైద్యశాలకు తరలించారు.

# జగన్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం

## ఓటమి భయంతోనే ఓట్ల మార్పిడికి ప్రతిపక్షాల నిర్ణయం

### - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం ఉందని ప్రతి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గెలుపొందుతుండటమే ఇందుకు నిదర్శనమని,ల ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం వైసిపి అభ్యర్థులనే, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆదరిస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ వేడుకలను అనంతపురం జిల్లా కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఓట్లమార్పిడి చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం వారిలోని ఓటమి భయాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రతిపక్షాలకు ఆత్మ విశ్వాసం లేక మాకు మీరు ఓటు వేయండి, మీకు మేము ఓటు వేస్తామని ఒప్పందం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ఎన్నికల బరిలో దిగిన టిడిపి నేడు పిడిఎఫ్ అభ్యర్థులకు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని సూచిస్తుండటం తమకు బలం ఉందని చెప్పుకుటున్న పిడిఎఫ్ రెండో ప్రాధాన్యత ఓటు టిడిపికి వేయాలని చెప్పుకుంటుండటం ప్రజలను మోసం చేయడమే



ఆవిర్భవించిందన్నారు. మహా నేత వైఎస్ఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకుని నేడు ముఖ్యమంత్రి సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు.

# తిరుమలలో అధికార వికేంద్రీకరణ జరగాలి

- జెఇఒ అధికారి ఉండాలి! - విశ్రాంత న్యాయమూర్తిగా కనీస గౌరవం లేదు - జస్టిస్ ఈశ్వరయ్య సంచలన వ్యాఖ్యలు

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులను దేవుడిని చూడకముందే నెట్టివేస్తున్నారని, విఐపి బ్రేక్‌లోనూ భక్తులను ఆలయంలోపల సిబ్బంది దేవుడ్ని చూడండి అంటూ నెట్టివేస్తున్నారని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. విశ్రాంత న్యాయమూర్తి అని కూడా చూడకుండా ఆలయంలో నెట్టివేయడం సమంజసం కాదని, తనపట్ల ఆలయ సిబ్బంది దురుసుగాప్రవర్తించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం విశ్రాంత న్యాయమూర్తిగా తనకు తగిన గౌరవం ఇవ్వలేదని అసహనం చెందారు.



గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తిగా పనిచేశానని, తెలుగురాష్ట్రాల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాననిఅన్నారు. తిరుమలలో సామాన్యభక్తులకు మెరుగైన సేవలందాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలని అభిప్రాయపడ్డారు. ఇఒ అధికారే అన్ని పనులు చేయలేడని, తిరుమలకు జెఇఒఅధికారిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని వర్గాలకు చెందిన హిందువులను పాలకమండలిలో సభ్యులుగా నియమించాలన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు వచ్చే భక్తులకు కనీసం దేవుడ్ని చూడకుండా నెట్టివేస్తుండటం మంచిదికాదన్నారు. ఆదివారం ఉదయం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య తన అనుచరులతో కలిసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు.

# మానవహక్కులకు భంగం కలుగకూడదు

## గవర్నర్ అబ్దుల్ నజీర్



గవర్నర్ అబ్దుల్ నశీర్‌తో మానవ హక్కుల కమీషన్ చైర్‌పర్శన్ మందాత

**విజయవాడ, మార్చి12,ప్రభాత వార్తప్రతినిధి:** రాజ్యాంగం ,ప్రజాస్వామ్యం కల్పించిన హక్కులన్నింటిని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ వా ్యఖ్యానించారు.మానవ హక్కుల వినియోగానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను మానవ హక్కులు కమిషన్ చైర్‌పర్శన్ జస్టిస్ మంధాత సీతారామమూర్తి ్త మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఆయనతో పాటు సభ్యుడు(జుడిషియల్) దండే సుబ్రహ్మణ్యం, నాన్‌జ్యూడిషియల్ సభ్యుడు డాక్టర జి,శ్రీనివాసరావులు రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను కలుసుకున్నారు. కొద్ది సేపు బేటీ అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను డా క్టర్ శ్రీనివాసరావు రచించిన " భారత్‌లో అవినీతిని ఎదుర్కోవడంలో- అవినీతి నిరోధక సంస్థల పాత్ర" అనే ప్రతిని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌కు అందించారు.ఈ పుస్తకాన్ని పరిశీలించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ రచయితను అభినందించారు. ఇటువంటి పుస్తకాలు సామాజిక జాగృతిని కలిగిస్తాయన్నారు. అవినీతిని అందరు ప్రతిఘటించాలన్నారు. మానవహక్కుల కమిషన్ ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు గురుతర బాధ్యతను పోషిస్తుందన్నారు. మానవ హకు ్కలకు భద్రతను కల్పించే దిశలో ప్రతి ఒక్క వ్యవస్థ వ్యవహరించాలన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కలిగించిన మానవ ప్రాథమిక హక్కుల పరిరక్షణ విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

# పోడు సాగు భూముల నుండి గిరిజనులను వెళ్ళగొట్టేందుకు

## కేంద్రం ఆదేశాలు

### మాజీ యంపి, ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు

**రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త** ంంద్రప్రభుత్వం 20 రాష్ట్రాల్లో కొండపోడు సాగు చేసుకుంటూ అర్జీ చేసుకున్న 42 లక్షల మందిని పోడు భూముల నుండి ఈఏడాది జూన్ 12 తేదీ లోపు ఖాళీ చేయించాలని అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు భద్రాచల పార్లమెంట్ మాజీ యంపి, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు ఆరోపించారు. ఆదివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో ఒకార్యక్రమానికి వచ్చారు. ఈసందర్భంగా పాత్రికేయులుతో డా.బాబూరావు మాట్లాడుతూ్రైబల్ ఎడ్వయిజరీ కమిటీ పేరుకే ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 450 గ్రామాలు షెడ్యూల్ ఏరియా బయట ఉన్నాయన్నారు. వాటిని షెడ్యూల్ ఏరియా కలిపడానికి టిపిసి కృషి చేయవచ్చునని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల పోడు భూములకు మాత్రమే హక్కు కల్పించి మిగతా 5లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు కల్పించడానికి అనేక షరతులు విధించడం ఎంతవరకూ న్యాయమని అన్నారు. పోడు హక్కుకు గ్రామసభల తీర్మానం ప్రామాణికం కాగా, జిల్లాకమిటీ నిర్ణయాన్ని పరిగణిలోకి తీసుకుంటున్నారన్నారు. ఐటిడిఏలు నిర్వీర్యమవుతున్నాయని, కనీసం పాలకవర్గ సమావేశాలను నిబంధనల ప్రకారం జరుపటం లేదన్నారు.న జిఒ నెంబరు.3 లో గిరిజనులకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు పుట్టా రామరాజు ఆయన వెంట ఉన్నారు.

# శ్రీశైలంలో మాస్టర్‌ప్లాన్‌కు సన్నాహాలు

## ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి12,ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో మాస్టర్‌ప్లాన్‌కు రంగం సిద్దం చేస్తునట్లు ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పునర్దుఘ్ఘటించారు.ఆదివారంనాడు శ్రీశైలం చేరుకున్న ఆయన భ్రమరాంబ అతిది గృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాల్గొన్నారు.కాగా క్షేత్రబివృద్ధి అనేది రాబోవు 30,40 సంవత్సరాల పరిస్థితిని అంచనవేస్తు అబివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే మాస్టర్‌ప్లాన్ అమలుకు ముఖ్యమంత్రి జగన్‌మొహన్‌రెడ్డి సమ్మతం తెలపడం జరిగిందని వివరించారు.క్షేత్రవైభం నలుదిశాల వ్యాపించే విధంగా భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకోని ప్రణాళికలను రూపోందించడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా ఆలయంను పెద్ద ఎత్తున అబివృద్ధి చేయాలని ఇటివల సంభాషనలో ముఖ్యమ ంత్రి ఆదేశించడం జరిగిందని తెలపారు.శ్రీశైలంలో ప్రధానమైన సమస్య అటవిశాఖ,ఆలయంకు సంబందించిన భూముల విషయంలో డిమార్కకేషన్ లెకపోవడం వలన మన ఆలయం భూములు పరిది ఎంత వరకు ఉన్నదాంట్లో అటవిశాఖ నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని చెప్పారు.దినిని దృష్టిలో ఉంచుకోని రెవిన్యూశాఖ మంత్రిని,అటవిశాఖ మంత్రిని,ఉన్నాతాదికారులను విజయవాడలోని సెక్రటేట్‌లో సమావేశ పరచి వారందరి సమక్షంలో ఒక అంగికారంకు వచ్చి సర్వే చేసేందుకు ఆదేశాలను ఇప్పించడం జరిగిందని అన్నారు.త్వరలోనే భూముల అప్పగింతకు వారంరోజులలోపే ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నద్దం చేయడం జరుగుతుందని పేర్కన్నారు.అదే విధంగా ఆలయంకు సంబందించి భక్తుల సంఖ్యా రోజురోజుకు పెరుగుతున్న నేపధ్యాంలో వసతి సముదాయంను పెంచే యేచన చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే నిర్మించిన గణేష్ వసతి సముదాయంను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంబించేందుకు ఏరా ్వట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.దేవస్థానంకు సంబందించి ఆలయప్రాంగణలోని అసు ్తలను ట్రాన్స్‌ఫ్‌రెంటుగా ఉన్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఉన్నా అన్ని ఆలయాలకు సంబందించిన వివారాలను అన్‌లైన్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని అన్నారు.కే ంద్రప్రభుత్వం ఇప్పటికే ప్రసాదం స్కిం ద్వారా అబివృద్ధి పనుకు నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు.ఇంకా ప్రసాదం స్కిం ద్వారా నిధులను కేటాయించేందుకు అవకాశం కల్పించమని అడగడం జరుగుతుందని వ్యాక్యనించారు.శ్రీశైలక్షేత్రం అబివృద్దిలో బాగంగా పర్యావరణ పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోని ముందుకుపోవడం జరుగుతుందని అన్నారు.ఉగాది పర్వదినం సందర్బంగా అన్ని ఏర్పాట్లును చేసేందుకు అదికారులు సన్నదం అవుతుడడం జరుగుతుందని చెప్పారు.భక్తులకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘంటా ఇందిర స్మారక మల్లెతీగ జాతీయ స్థాయి కార్టూన్‌ల విజేత బొమ్మన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఘంటా ఇందిర స్మారక మల్లెతీగ జాతీయ స్థాయి కారు ్టనుల పోటీ విజేతగా బొమ్మన్ నిలిచారు.ఆయనకు రూ.10వేల నగదు బహుమతి, విలువైన జ్ఞాపిక అందజేస్తారు.గత నాలుగేళ్ళుగా వరుసగా ఆరోగ్య,వైద్య,సామాజిక సేవకురాలు,రచయిత్రి ఘంటా ఇందిర స్మారకార్ధం మల్లెతీగ సాంస్కృతిక సాహిత్యసేవ సంస్థ కార్టూనుల పోటీని నిర్వహిస్తుంది.ఈ ఏడాది నిర్వహించిన కార్టూనుల పోటీకి సుమారు 400 కార్టు ్టనులు జాతీయ స్థాయిలో అందాయి.ఈ పోటీ ఫలితాలను ఆదివారం కృష్ణాతీరంలో విడుదల చేసారు.వీటిలో ద్వితీయ బహుమతి హైదారాబాద్‌కు చెందిన మాదవ్ గెలుచుకున్నారు,ఆయనకు రూ.5000ల నగదు,విలువైన జ్ఞాపిక లభిస్తుంది. ప్రత్యేక బహుమతులను వల్లూరి కృష్ణ(హైదారాబాద్), పి.చిదంబరం(విజయవాడ), జెన్నా(విశాఖపట్టణం),ప్రసిద్ధ(హైదారాబాద్), భూపతి (కరీంనగర్), గోపాలకృష్ణ(పెనుగొండ),డి.శంకర్(కోరుట్ల), ఆది నారాయణ(విజయవాడ), నాగిశెట్టి(విజయవాడ), ఎన్,శేషయ్య (తిరుపతి),



పైడి శ్రీనివాస్(వరంగల్), వినోద్(సఃనిటిపల్లి), అరుణ్(హైదారాబాద్), మురళీధర్(విజయవాడ) లభించారు. వీరికి ఒక్కొక్కరికి రూ.500నగదు, విలువైన జ్ఞాపిక అందజేస్తారు.విజేతలకు బహుమతులను ఏప్రిల్ మాసాంతంలో అందజేస్తారు.ఈ ఫలితాల ప్రకటన సందర్భంగా జరిగిన కారక్రమంలో మల్లెతీగ వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ కార్టూనిస్టు కలిమిశ్రీ, వైజెటీవీఎండీ గంగాధర్, మల్లెతీగ బాధ్యులు కె.సంపత్,చొప్పా రా ఘువేంద్రశేఖర్, కుర్రా సురేష్‌బాబు, ఎజీ ప్రసన్నకుమార్‌లు పాల్గొన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయం

**శ్రీకాళహస్తి,మార్చి 12 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం శివభక్తులతో కిట కిట లాడింది. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలనుసజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవికావటంతో భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ధ తరువాత చూపటం లేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.

**తరచూ బదలీలతో గందరగోళం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలను గాలికి వదలిపెట్టి అవసరం లేని నిర్ణయాలను తీసుకుంటున్నారు. వారానికి 15రోజులకొక మారు బదిలీలతో పరిపాలన కుంటుపడే ప్రమాదం చోటు చేసుకుంటుంది. అయితే క్రమశిక్షణే లక్ష్యం అయినపుడు బదిలీలతోనే సరిపోతుందా? అని చర్చించుకుంటున్నారు.ఇక ఆలయంలోని బదలీలకు సంబంధించి రెగ్యూలర్ ఉద్యోగులను ప్రాధాన్యత లేని సీట్లు కేటాయిస్తూ కైలాసగిరుల్లో నియమించిన ఉద్యోగులను ప్రాధాన్యత సీట్లు కేటాయించటం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తిచోటు చేసుకుంది.ఇక ఆలయ పాలనలో సమన్వయ లోపం అస్తవ్యస్తంగా మారింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.

వార్త

ప్రతీకార చర్యలతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి. జాన్ రస్కిన్

-ఫ్రాన్సిస్ బేకన్

# శాశ్వత అధ్యక్షపీఠంవైపు జిన్‌పింగ్ !

నిత్యం ప్రపంచదేశాల నోట నలిగే మాట చైనా లేదా ఆ దేశం అధ్యక్షుడు జిన్‌పింగ్. తనదైన శైలిలో పాలన వ్యవహారాలు, సంస్కరణల పేరుతో ముందుకుపోవడం, ఇతరదేశాల సరిహద్దుల్లో మాటువేసి చొరబాట్లకు ఉపక్రమించడం వంటివాటిలో ఆరితేరిన వ్యూహాలు అమలు చేసే జిన్‌పింగ్ చైనాకు ఇపుడు వరుసగా మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన మదిలో చైనాకు శాశ్వత అధ్యక్షుడుగా కొనసాగాలనే ఉంది. అయితే అందుకు పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో ఆయన చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లోనే తనను అధ్యక్షుడుగా ప్రకటించేందుకు అనువైన పావులు కదిపారు. కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి నాయకుడు జిన్‌పింగ్ మాత్రమేనని చెప్పాలి. చైనా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయాలకు ఆమోదం వేయడంవల్ల చైనా పార్లమెంటు ఇకపై జిన్‌పింగ్ రబ్బర్ స్టాంప్‌గా వినియోగించుకోవచ్చన్న భావన కూడా ఉంది. వాస్తవానికి 2012లో చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్ తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో ఆయన్ను చైనాలో ఉదారవాద కమ్యూనిస్టు నాయకుడని కొందరు అంచనావేసారు. కుటుంబ నేపథ్యం, ఆయన వ్యక్తిగత శైలి వంటివి పరిగణనలోనికి తీసుకుని వేసిన అంచనాలు ఈ పదేళ్లలో తప్పయ్యాయి. మావోజెడాంగ్ తర్వాత అత్యంతశక్తివంతమైన పాలకుడిగా ఎదిగారు. తనకు వ్యతిరేక కూటమి కట్టినవారిని జైళ్లకు పంపించారు. అసమ్మతిని పైకి ఎక్కడా కనిపించనీయకుండా తనదైన నిరంకుశ వాదాన్ని అమలుచేసారు. ఆధునిక చైనా ఆశయం కోసం అన్నివనరులను ఉపయోగించి నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారు. చైనీయుల జీవనశైలిలోని ప్రతి అంశంలోకి జిన్‌పింగ్ చొరబడ్డారనే చెప్పాలి. 1974లో పార్టీ అధ్యక్షుడుగా మొదలైన జిన్‌పింగ్ ప్రస్థానం 1999లో ఫుజియా ప్రావిన్స్ గవర్నర్ ఆ తర్వాత జింగ్జియాంగ్ ప్రావిన్స్ పార్టీ చీఫ్‌గాను అనంతరం అత్యంత రద్దీనగరం షాంఘై పార్టీ చీఫ్‌గా కూడా వ్యవహరించి పార్టీలోని అన్ని వ్యవస్థలను పూర్తిగా ఆకళింపు చేసున్నారు. పార్టీపై పూర్తిస్థాయి పట్టును సాధించేందుకు అహరహం శ్రమించారు. ఇపుడు మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నికకావడంతోపాటు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఛైర్మన్‌గా కూడా ఎన్నిక కావడంతో అటు సాయుధ దళాలు, ఇటు పాలన యంత్రాంగం పూర్తిగా జిన్‌పింగ్ తనచేతుల్లోకి తీసుకోగలిగారని స్పష్టం అవుతోంది. చైనాలో ప్రస్తుతం కొనసాగుతున్న 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్థాయీ సంఘం జాతీయ మహాసభల్లోనే ఈ నిర్ణయం ప్రకటించడంలో జిన్‌పింగ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఐదురోజులుగా బీజింగ్‌లోని గ్రేట్ హాల్‌ఆఫ్ పీపుల్స్ వేదికగా జరుగుతున్న ఈసమావేశాలే ఇపుడు జిన్‌పింగ్‌ను ముచ్చటగా మూడోసారి అధ్యక్షుడుగా కొనసాగేందుకు కీలకం అయ్యాయి. సుమారు 2952 మంది సభ్యులు హాజరయిన ఈ సమావేశాల్లోనే జిన్‌పింగ్‌ను చైనా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తనకు అనుయాయులైన వారినే ఉపాధ్యక్షుడు, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లుగా నియమించుకున్నారు. ఉపాధ్యక్షుడుగా హ్యాన్‌ఝుంగ్, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా గ్జావో లెఝీలను నియమించుకోవడం ద్వారా అటు ఎన్పీసీలో కూడా ఆయన పట్టు సడలిపోకుండా జాగ్రత్తలు తీసుకోగలిగారు. వాస్తవానికి జీరో కొవిడ్ పాలసీతో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా లక్షలాదిమంది చైనాలో రోడ్లమీదకు వచ్చారు. ఆయన దిగిపోవాలని నిరసనలతోపాటు పలుచోట్ల అల్లర్లకు సైతం దిగారు. తదనంతరం జిన్‌పింగ్ నాయకత్వంపై చైనాలో వ్యతిరేకత పెరుగుతుందని అందరూ భావించారు. అయితే అంచనాలను తల్లకిందులు చేస్తూ మూడోసారి అధ్యక్ష పీఠంపైకి వచ్చారు. అసలు పోటీ అనేదే లేకుండా అధినేతగా ఎన్నికయ్యారు. దీనికితోడు సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు కూడా జిన్‌పింగ్‌కే రావడంతో ఇక చైనా అధినేతకు తిరుగులేకుండాపోయింది. దీనికితోడు చైనా రక్షణరంగానికి భారీగా కేటాయింపులు పెంచారు. బడ్జెట్‌లో యుద్ధానికి సన్నద్ధం అవుతున్నారా అనేంతగా నిధులు కేటాయింపులు పెరిగాయి. అలాగే ఆర్మీ బలగాలకు సైతం ఎక్కువప్రాధాన్యతనిచ్చారు. తనసైనిక బలగాలను ఎప్పటికప్పుడు విస్తరిస్తూ వచ్చిన జిన్‌పింగ్ తనకు సరిహద్దుగా ఉన్న దేశాలపట్ల కూడా అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ అవసరమైతే సైనిక చర్యకు సైతం దిగుతామన్న హెచ్చరికలతో తన పాలనతీరును బయటపెట్టుకున్నారు. అగ్రరాజ్యం అమెరికాతో బెడిసిన సంబంధాలు, ఉప్పునిప్పుగా కొనసాగుతున్న వైనం తెలిసిందే. వీటికితోడు ఉక్రెయిన్‌పై దండయాత్రలో రష్యాకు మద్దతుగా నిలవడంతోపాటు పాకిస్థాన్‌కుసైతం అండదండలివ్వడం వంటివి ప్రపంచంలోని కొన్ని దేశాలకు సుతరాము నచ్చడంలేదు. అయినా కూడా జిన్‌పింగ్ తన స్థాయిలో తాను ముందుకు దూసుకుపోతూనే ఉన్నారు. మూడుపర్యాయాల పాలన కాలంలో అసమ్మతి వాదులందరినీ జైళ్లకు పంపించారు. ఉయ్‌ఘర్ ముస్లింను మరో మాటే లేకుండా అణిచివేత కార్యాచరణను అవలంభించారు. డిటెన్షన్ సెంటర్లలో వారిని చిత్రహింసల పాలు చేసినట్లు చైనాపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ కూడా విమర్శలుచేసింది. తైవాన్‌పై సైనిక చర్యకు ఉపక్రమించడం, భారత్‌తోను కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న చైనా ఇతర దేశాలు అంతుబట్టని విదేశాంగ విధానం అమలుచేస్తున్నదని నిష్కర్షగా చెప్పవచ్చు. ఈనేపథ్యంలో మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన జిన్‌పింగ్ ఇక పాలనతీరు ఏక్రమంలోకి మారుతుందోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

చట్టాలు లేకుండా ప్రభుత్వాలు ఉండగలవుకాని, ప్రభుత్వాలు లేకుండా చట్టాలు ఉండవు.



రస్సెల్

బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు

### ప్రజారోగ్యానికి పెనుసవాల్

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పెరుగుతున్నయాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రజారోగ్యానికి పెనుసవాలు విసురుతోంది అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల పట్ల మన ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇష్టారాజ్యంగా యాంటీ బయాటిక్స్ వాడకంతో శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గి అంటువ్యాధులనిర్వహణలో అనేక సమస్యలకు దారితీసి, పేషెంట్లను తీవ్రఅనారోగ్యం పాలుచేస్తుంది. యాంటీ బయోటిక్స్ అధికంగా వాడితే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని సదరు నివేదిక హెచ్చరించింది. దీంతోపాటు రోగుల వైద్య వ్యయాన్ని జీవిత కాలాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. ఎఎంఆర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేటా మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఏడు లక్షలకుపైగా ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యల్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### వాయిదా పాలన!

రాష్ట్రపాలనలో ప్రతిఅంశం వాయిదాలతో కొనసాగడం ఆశ్చర్యంగా ఉంది. ఉద్యోగుల వేతనాల చెల్లింపుల నుంచి పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించిన రాగి జావ పథకం వరకు వాయిదాలే. ఫ్యామిలీ ఫిజీషియన్ అంటూ మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. ఈ ఆర్భాటపు ప్రకటనలు పతాక శీర్షికల్లో వచ్చేలా మీడియాను మేనేజ్ చేస్తారు. వాయిదా ప్రకటనలు అందుకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఇలా వాయిదా వేయడంలో కోర్టులను మరిపిస్తున్నారు. సలహాదారులు ఎక్కువైన కొద్దీ సమస్యలు కూడా పెరుగుతున్నాయి అనుకోవాలి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎవరిని నమ్మాలి?

ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉంది. వృద్ధి రేటు అత్యధికం అంటూ నిత్యం పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చేప్రకటనలు చేస్తున్నారు. మరోవైపు సకల సలహాదారు సజ్జలగారు కొవిడ్ వలనే ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. అందువలనే ఉద్యోగుల బకాయిలు చెల్లించలేకపోతున్నామని చెబుతున్నారు. మరోవైపు ఆర్థిక మంత్రి ఎక్కువ కాలం అప్పుల కోసం ఢిల్లీలోఉంటున్నారు. అడిగిన సమాచారంఇవ్వడం లేదని కేంద్ర గణాంక తనిఖీసంస్థ కాగ్‌గగ్గోలు. ఈ విషయాలు పత్రికలవారు రాస్తే దుష్ప్రచారం అని మూకుమ్మడి ఎదురుదాడికి దిగుతారు. ఇక ఏది నమ్మాలి? ఎవరిని నమ్మాలి?

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దర్యాప్తు మరింత లోతుగా జరగాలి?

వివేకానంద రెడ్డి హత్యపై పరస్పరవిరుద్ధ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సిబిఐ విచారణ మరింత లోతుగా జరగాలి. హత్య జరిగిన రోజు అక్కడ ఉన్నవారందరినీ విచారించాలి. అలాగే కాల్ డేటా కూడా ఒకవైపు నుంచి కాకుండా ఆ కాల్స్ ఎవరికి వెళ్లాయో వారికాల్‌డేటా, వాఙ్మూలంకూడా తీసుకోవాలి. అలాగే రాష్ట్ర పోలీసుల వైఫల్యం కూడా పరిగణనలోకి తీసుకొని వారి పాత్రపైన కూడా విచారణజరగాలి. హత్యను కప్పిపుచ్చుకోవడానికి, సాక్ష్యాలు లేకుండా చేయడానికి ప్రణాళికబద్ధంగా కుట్ర జరిగింది. అది కూడా నేరమే కదా? నేరాన్ని రాజకీయ ప్రత్యర్థులపై నెట్టడంకూడా కుట్రలోభాగమే. ఎన్నికల్లో లబ్ధి పొందడానికివివేకానందరెడ్డి హత్యచేశారాఅనేకోణంలో విచారణ జరగాలి. న్యాయస్థానం ఈ మేరకు సుమోటోగా ఆదేశాలు ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అవినీతిని అరికట్టాలి

అవినీతి లేని సమాజం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకతను పాటించి అవినీతికి ఎక్కడ చోటు లేకుండా సమూలంగా అరికట్టాలి. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో ప్రజలకు విజిలెన్స్ అవర్నేస్ కార్యక్రమాలు నిర్వహించాలి. యాంటీ కరెప్షన్ సంస్థలను ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడాలంటేనే అధికారులు, నాయకులు భయపడేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకోవడమే కాదు వాటిని సక్రమంగా అమలు చేసే యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ఎం.ప్రభాకర్, తాడిచర్ల, భూపాలపల్లిజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం. ఇందుకు గతకొంత కాలంగా సుప్రీం కోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలనుకూడా భర్తీచేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు. దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. న్యాయ వ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రపాలకులు న్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-జి.అశోక్, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిపిఆర్‌పై అవగాహన పెంచాలి

**సిపిఆర్ ప్రక్రియ ద్వారా సత్ఫలితాలు పొందాలంటే అదిచేసే వ్యక్తికి మొదట దానిపై పూర్తి అవగాహన అవసరం. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుండెపోటు ద్వారా సంభవిస్తున్న ఆకస్మిక మరణాలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు వారికే కాక అన్నివర్గాల ప్రజలకు సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన తర్ఫీదు కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై అధికంగా ఉంది. అదేవిధంగా సాటి మానవుల ప్రాణాలు కాపాడడాన్ని సామాజిక బాధ్యతగా భావించి సిపిఆర్ ప్రక్రియ గురించి తెలుసుకుని దానిపై తగిన తర్ఫీదు పొందవలసిన బాధ్యత కూడా ప్రజలందరిపై ఉందనేది నిర్వివాదాంశం.**

కైలసాని శివప్రసాద్

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో సంభవిస్తున్న గుండెపోటు మరణాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అకస్మాత్తుగా ఎందుకిలా గుండెపోటు వస్తుంది? సెకన్ల వ్యవధిలో ఎందుకిలా ప్రాణాలు పోతున్నాయి? ఇప్పుడీ ప్రశ్నలు అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గుండెపోటు అనే పదం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుండడం గమనార్హం. చిన్న, పెద్ద, ఆరోగ్యవంతుడు, అనారోగ్యవంతుడు అనే భేదం లేకుండా అందరినీ హార్ట్ ఎటాక్ కాటేస్తుండడం చర్చనీయాంశం. కొద్దిరోజుల క్రితం సంపూర్ణ ఆరోగ్యవంతుడైన ఓ యువ పోలీస్ జిమ్ చేస్తూ గుండెపోటుతో కుప్పకూలి ప్రాణాలు వదిలారు. అదేవిధంగా తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో బంధువుల ఇంట పెళ్లికివచ్చిన 19 ఏళ్ల యువకుడు పెళ్లిలో డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు. సికింద్రాబాద్‌లో మరో 38ఏళ్ల వ్యక్తి బ్యాడ్మింటన్ ఆడుతూ గుండెపోటుకి గురయ్యాడు. మేడ్చెల్‌లోని ఓ ఇంజినీరింగ్ చదివే విద్యార్థి తన స్నేహితులతో మాట్లాడుతూ గుండెపోటుతో మృతిచెందాడు. పల్నాడు జిల్లాలో ఫిరోజ్‌ఖాన్ అనే 17 సంవత్సరాల బాలుడు నిద్రలోనే గుండెపోటుతో మృతిచెందగా, శ్రీ సత్యసాయి జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు కబడ్డీ ఆడుతూ అకస్మాత్తుగా కుప్పకూలిపోయి ప్రాణాలు ఒదిలాడు. ఇలా వయసుతో సంబంధం లేకుండా ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న గుండెపోటు ఘటనలు, హఠాన్మరణాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కన్నడ స్టార్ పునీత్‌రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, సినీనటులు నందమూరి తారకరత్న లాంటి సెలబ్రిటీలు యుక్తవయసులోనే గుండెపోటుతో మరణించడం కలకలం రేపుతోంది. ఏదో ఒక పనిచేస్తూ ఒక్కసారిగా కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలుతున్న ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాయామం చేస్తూ ఒకరు, డ్యాన్స్ చేస్తూ మరొకరు, లిఫ్ట్ కొరకు ఎదురుచూస్తూ ఒకరు, కూర్చున్నవారు కూర్చున్నట్లే క్షణాల్లో ప్రాణాలు కోల్పోతుండటం వైద్యులకు కూడా అంతుచిక్కని అంశంగా మారింది. కరోనా మహమ్మారి తర్వాత పక్షవాతం, గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోందన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో ఆ మరణాలకు కరోనాయే కారణం అని చెప్పే ఆధారాలేవీ లేవని సంబంధిత వైద్యనిపుణులు చెబుతున్నారు. కరోనా బారిన పడ్డ వారిలో కొద్దిమందిలో గుండె, మెదడులలో రక్తం గడ్డకట్టే అవకాశం ఉన్నా ఆస్పిరిన్, రక్తం గడ్డకట్టకుండా ఉండే మందులు వాడటంతో చాలావరకు అటువంటి ప్రమాదాలు నివారించవచ్చని



వైద్యులు సూచిస్తున్నారు. కరోనా వచ్చి తగ్గినతర్వాత ఆరు నుంచి 12 వారాల లోపల మాత్రమే దుష్ఫలితాలు కలిగే అవకాశం ఉంటుంది అని వైద్యులు బలంగా చెబుతున్నారు. అదేవిధంగా వాక్సిన్ ఆరు నెలలు మాత్రమే పనిచేయడం వల్ల ఆరు నెలలు దాటితే వాక్సిన్ వలన దుష్ప్రభావాలు చూపే అవకాశం లేదని వైద్యులు తెలుపుతుండడం గమనార్హం. గుండెపోటు రావడానికి కారణాలు ఏవైనా గుండెపోటుకు గురైన రోగుల ప్రాణాలను వారి పక్కన ఉన్న సాటి మానవులు కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) ప్రక్రియ ద్వారా ప్రయత్నిస్తే చాలావరకు ప్రాణం కాపాడవచ్చు అని ఇటీవల అనేక పరిణామాలు రుజువు చేశాయి. సిపిఆర్‌ను హృదయ శ్వాసకోశ పునరుజ్జీవం అంటారు. గుండెపోటు వచ్చిన అందరికీ సి.పి.ఆర్ చేయకూడదు. ప్రధానంగా గుండెపోటు రెండురకాలుగా వస్తుంది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో రక్తం చిన్నచిన్న మోతాదులో గడ్డకట్టినప్పుడు వచ్చే గుండె పోటులలో రోగి గుండె పల్స్ పనిచేస్తూ స్పృహలో ఉంటారు. ఇటువంటి వారికి సిపిఆర్ చేయకూడదు. ఇటువంటి వారిని యుద్ధ ప్రాతిపదికన హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించాలి. మరికొందరు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోతుంటారు. దీనినే హార్ట్‌అరెస్ట్ అంటారు. హార్ట్‌అరెస్ట్ జరిగిన వ్యక్తి గుండె, పల్స్ ఆగిపోతాయి. ఇటువంటి వారికి సిపిఆర్ ప్రక్రియ ఆలస్యం చేయకుండా ప్రసరంభించాలి. సిపిఆర్ ప్రక్రియ క్రమ పద్ధతిలో చేయాలి. హార్ట్ అరెస్ట్ అయిన వ్యక్తిని మొదటచక్కగా పడుకోబెట్టి వాయు మార్గం తెరుచుకునే విధంగా తలవెనుకకు వంచి గడ్డంపైకి ఎత్తి పెట్టాలి. ఎడమ, కుడివేళ్ల సహాయంతో ఛాతీ మధ్యలో చేతులు, మోచేతులు నిటారుగా ఉంచి నిమిషానికి వంద నుంచి 120పర్యాయాలు అదమాలి. ఛాతీ నాలుగు సెంటీమీటర్ల లోపలికి వెళ్లేటట్లునొక్కాలి. ఈ విధంగా 20నిమిషాలుపైన చేయవచ్చు. ఛాతీని30పర్యాయాలుఅదిమిన తర్వాత మధ్యలో రెండుపర్యాయాలు నోటితో శ్వాసఅందించవచ్చు. ఈ విధంగా సిపిఆర్ ప్రక్రియ నిర్ణీత ప్రమాణాలతో చేస్తే హార్ట్‌అరెస్ట్ అయిన వ్యక్తిగుండె, పల్స్ కొట్టుకోవడం ప్రారంభమయి గుండెకు, మెదడుకు రక్తం, ఆక్సిజన్ ప్రసరణ పునరుద్ధరణ జరిగి రోగి బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సిపిఆర్ ప్రక్రియ ద్వారా సత్ఫలితాలు పొందాలంటే అదిచేసే వ్యక్తికి మొదట దానిపై పూర్తి అవగాహన అవసరం. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుండెపోటు ద్వారా సంభవిస్తున్న ఆకస్మిక మరణాలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు వారికే కాక అన్నివర్గాల ప్రజలకు సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన తర్ఫీదు కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై అధికంగాఉంది. అదేవిధంగా సాటి మానవుల ప్రాణాలుకాపాడడాన్ని సామాజిక బాధ్యతగా భావించిసిపిఆర్ ప్రక్రియ గురించి తెలుసుకుని దానిపై తగిన తర్ఫీదు పొందవలసిన బాధ్యత కూడా ప్రజలందరిపై ఉందనేది నిర్వివాదాంశం. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?



మునిగంటి శతృఘ్నచారి

ప్రపంచవ్యాప్తంగా యేటా రోడ్డు ప్రమాదాలలో 13 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారట. ఐదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ఈ ప్రమాదాల గురించి ఇటీవల ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ అంటోనియా తీవ్ర ఆవేదనవ్యక్తంచేశారు. విశ్వవ్యాప్తంగా సగటున ప్రతి 24 సెకండ్లకు ఒక వ్యక్తి మరణిస్తున్నాడంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో మనకు అర్థం అవుతుంది. ఇక మనభారతదేశంలో రోడ్డు ప్రమాదాల గురించి పరిశోధిస్తే ఒక విధంగా చెప్పాలంటే మృత్యువు మన రోడ్లపై విలయతాండవమాడుతుందనే చెప్పవచ్చు. దేశంలో ఏదో ఒకచోట ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. 2021వ సంవత్సరంలో మనదేశంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాల జరిగాయి. అందులో లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోగా రెండున్నర లక్షలమంది క్షతగాత్రులైనారు. ఇందులో దాదాపు 80శాతం మంది బైకులపై ప్రయాణించే యువకులే ఉండడం మరో బాధాకరం. ఇకమన తెలుగు రాష్ట్రాల విషయానికివస్తే ఎపిలో గత ఏడాది రోడ్డు ప్రమాదాలలో 8106 మంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణలో 7557 మంది మృత్యువాతపడ్డారు. ఈ రోడ్డు ప్రమాద మృతులలో 70 శాతం మంది 18 నుండి 45 ఏళ్ల వయస్సువారే. అంటే మరణించిన వారిపై బతుకుతున్న వారి జీవితం చీకట్లు కమ్మినట్టే కదా! మరి ఎందుకు జరుగుతున్నాయి ఈ ప్రమాదాలు. ముఖ్యమైన మొదటి కారణం మితిమీరిన వేగం. ఒక ఉద్యోగి తన నివాసం నుండి ఉద్యోగం చేసే ఆఫీసుకు క్షేమంగా వెళ్లాలంటే ఒక గంటపడుతుందనుకోండి. 9 గంటలకు ఆఫీసులో ఉండాలంటే 8గంటలకు బయలుదేరాలి. ప్రాణం ముఖ్యం. అంతే కాని 8.15 నిమిషాలకు బయలుదేరి వేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగే అవకాశంఉంటుంది. రెండో కారణం మద్యం సేవించి బైకులు నడపడం. బంజారాహిల్స్, జుబ్లీహిల్స్, హైటెకేసిటి లాంటి ధనికులు నివసించే ప్రాంతాలలో యువతీయువకులు పబ్బులలో మద్యంసేవించి ఇష్టం వచ్చినట్లు కార్లు నడుపుతూ యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఈవిధంగా ఎంతోమంది ప్రముఖుల కొడుకులు ప్రాణాలు కోల్పోయారు. మూడో కారణం విపరీతమైన ట్రాఫిక్ రద్దీ. ముఖ్యంగా ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటలవరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రోడ్లపై విపరీతంగా వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ జామ్‌లు, ఓవర్‌టేక్‌లు సర్వసాధారణమైనాయి. ఈ పరిస్థితులలో ఆక్సి



డెండ్లు అవడానికి అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వెనువెంటనే ఆస్పత్రులకు తరలించాలి. కాని పోలీసుస్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాలి. మనకెందుకు ఈరిస్కు అని చూసుకుంటూనే వెళుతుంటారు. ఈవిషయమై ప్రభుత్వాలు, కోర్టులు ఆలోచించాలి. జార్ఖండ్ ప్రభుత్వం క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించిన వారికి రెండు వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. వెనువెంటనే ఆస్పత్రులకు తరలించి మెడికల్ సహాయం అందిస్తే కొంతమేరకైనా ప్రాణాలతో బయటపడతారు. పద్నాలుగు, పదిహేనేళ్ల పిల్లలు బైకులు నడుపుతుంటే కొంత మంది తల్లిదండ్రులు గొప్పగా భావిస్తుంటారు. కాలేజీలు వదిలినప్పుడు విద్యార్థులు ముగ్గురు, నలుగురు, ఒక్క బైకుపై విపరీతమైన హారన్‌మోతతో వేగంగా బైకులు నడుపుకుంటూ యాక్సిడెంట్లపాలవుతున్నారు. దేశానికి వెన్నముక లాంటి యువకులు, విద్యార్థులు ప్రమాదాలకు గురైచనిపోవడం హృదయ విదారకరం. తమిళనాడు ప్రభుత్వం ప్రమాదస్థలానికి 13 నిమిషాలలోపలే అంబులెన్సు పంపి క్షతగాత్రులను ఆస్పత్రులకు వెనువెంటనే తరలిస్తున్నారు. దీనివల్ల 58శాతం ప్రాణాలను కాపాడుతున్నారట. జార్ఖండ్, తమిళనాడు రాష్ట్రాలమాదిరి మనతెలుగు రాష్ట్రాలు, దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ పద్ధతిని పాటించాలి. వైనుషాపుల దగ్గర ఓపెన్ బార్లు రద్దు చేయాలి. దీనివల్ల తాగి బైకులు, కార్లు నడపడం ఉండదు. రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయాలంటే ప్రపంచవ్యాప్తంగా మరింతకృషి జరగాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కొన్నిసూచనలు, సలహాలుఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డుప్రమాద మృతులలో ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అల్పాదాయ, బీద దేశాల వారేనని ఆయన ప్రకటించారు. అందుకే విశ్వవ్యాప్తంగా రోడ్లను సురక్షితంగా మార్చేందుకు ఐక్యరాజ్యసమితి రహదారిభద్రతా నిధికి ఆర్థిక సహకారం, సాంకేతిక సహాయం అందించాలని ధనిక, అభివృద్ధిచెందిన దేశాలను సెక్రటరీ జనరల్ కోరారు. దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గించుకోవచ్చు. ఇకతెలుగు రాష్ట్రాల విషయానికొస్తే డ్రంక్ అండ్ డ్రైవ్‌ను మరింత కఠినంగా అమలుపరచాలి. రోడ్లపై అడుగడుగున సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి. దీనివల్ల ఎక్కువవేగంతో ప్రయాణించేవారు, ఇద్దరికంటే ఎక్కువ మందితో ప్రయాణిస్తున్నవారు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నవారు క్షణాలలో పట్టుపడతారు. రోడ్డుమీద ప్రయాణించేవారి విషయంలో ఆస్ట్రేలియా దేశంలో ఓ పద్ధతి ఉంది. రాంగ్ డ్రైవింగ్ చేస్తున్నా, నియంత్రణ వేగం కన్నా ఎక్కువ వేగంగా పోతున్నా, హెల్మెట్ లేకుండా బైక్‌పై పోతున్నా ఇద్దరి కంటె ఎక్కువ మంది ప్రయాణిస్తున్నా పట్టుకొని చాలాన్ వేస్తారు. అదే వ్యక్తిరెండోసారి పట్టుబడితే మొదటిసారి కన్నా పదిరెట్లు ఎక్కువ ఫైన్‌వేస్తారు. మూడోసారి పట్టుపడితే అతని వయస్సును బట్టి ఐదు నుండి పది సంవత్సరాలు డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తారు. మన దగ్గర మొబైల్ ఫోను మాట్లాడుకుంటూ ఒక చేత్తో డ్రైవింగ్‌చేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన డ్రైవింగ్. మనదేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ట్రాఫిక్ పోలీసులు రూల్స్ పాటించడం పట్ల కఠినంగా వ్యవహరించాలి. సురక్షితంగా, నియమ నిబంధనలను పాటిస్తూ గమ్యస్థానానికి చేరుకోవాలి. ●


(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# పతనం అంచున పాకిస్థాన్



యేచన్ చంద్రశేఖర్

వాణిజ్యం పేరుతో భారత దేశంలోకి దొంగచాటుగా చేరి సుదీర్ఘకాలం పాటు దేశ సంపదను యథేచ్ఛగా దోచుకొని వెళ్తూ వెళ్తూ దేశాన్ని రెండు ముక్కలుగా విడగొట్టి పోయారు బ్రిటిష్‌వాళ్లు. అయితే ఒక్కరోజు తేడాతో బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తవుతున్న తరుణంలో భారత్, పాకిస్థాన్ దేశాల ప్రస్తుత పరిస్థితి బేరీజు వేస్తే ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకవైపు బలహీనమైన ఆర్థిక పరిస్థితి, పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక దురాచారాలతో కొట్టుమిట్టాడుతున్న భారతదేశం ఎన్నో రాజకీయ ఒత్తిడులు, సంక్షోభాలను అధిగమించి ఎంతో సంయమనంతో మానవ సహజ వనరులను వినియోగించుకుంటూ, ప్రణాళికాబద్ధంగా కొనసాగుతూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోతుంటే మరోవైపు పాకిస్థాన్ మాత్రం రాజకీయ అనిశ్చితి, మిలటరీ పాలకుల దుందుడుకు చర్యలు, తీవ్రవాద కలాపాలకుఅడ్డాగా మారి ఆర్థిక పతనావస్థవైపు పరుగులు పెడుతోంది. 2022 వేసవిలో పాకిస్థాన్‌లో బీభత్సం సృష్టించిన వరదల కారణంగా 30 బిలియన్ డాలర్లకుపైగా ఆర్థిక నష్టాన్ని చవిచూడటం, కుంటుపడిన దేశీయ ఉత్పాదకత, ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన విదేశీ రుణాలతో పూర్తిగా ఆర్థికసంక్షోభంలో చిక్కుకుని రోజురోజుకు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయలేక చతికిలబడి ప్రపంచబ్యాంకు, బాహ్యదేశాలవైపు బేలగా చూస్తోంది. నెలల తరబడి ఏర్పడిన తీవ్రమైన ఆర్థిక సవాళ్ల కారణంగా ఆహారం, గ్యాస్, చమురు ధరలు అనూహ్యంగా పెరిగాయి. సంవత్సరాల తరబడి దేశంచేసిన అధిక బాహ్యరుణాలు, సకాలంలో వాటిని తిరిగి చెల్లించలేకపోవడంతో కరెన్సీ క్షీణించి దిగుమతులు మరింత భారంగా మారాయి. తలసరి తక్కువ ఉత్పాదకత కారణంగా చెల్లింపుల సమతౌల్యసంక్షోభం ఏర్పడడంతో దేశం వినియోగించే దిగుమతులకు నిధులు సమకూర్చడానికి తగినంత విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించలేకపోయింది. ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అడుగంటుతున్న విదేశీ మారకద్రవ్య నిల్వలతో జూన్ 2022 నాటికి ద్రవ్యోల్బణం ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది. పాకిస్థాన్ గత 25 ఏళ్లలో ప్రతి ఐదేళ్లకు రెట్టింపు అప్పులు చేస్తోంది. 1999లో మిలటరీ అధినేత జనరల్ ముషారఫ్ ఏలుబడి మొదట్లో దేశీయ రుణాలు 3.06 ట్రిలియన్లు కాగా 2022 లో ఇమ్రాన్ ఖాన్ గద్దె దిగేనాటికి 62.5 ట్రిలియన్లు. దేశీయ రుణాలు సంవత్సరానికి సగటున 14 శాతం పెరుగుతుండగా, అదే కాలానికి స్థూల దేశీయోత్పత్తి కేవలం మూడు శాతం మాత్రమే కావడం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.5.2 ట్రిలియన్లుగా ఉన్న రుణసేవల బాధ్యతలు మొత్తం ఫెడరల్ ప్రభుత్వ ఆదాయాన్ని మించిపోయింది. 2019 ఇమ్రాన్ ఖాన్ ప్రపంచ బ్యాంకు తన ముందుంచిన అనేక నిబంధనలు, షరతులను అంగీకరించి



ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించినప్పటికీ రుణం పొందడంలో విఫలమయ్యారు. మార్చి 2022 చివరి నాటికి 11,425 మిలియన్ డాలర్లుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ రిజర్వులు క్రమంగా డిసెంబర్ నాటికి దాదాపు నాలుగు సంవత్సరాల కనిష్టస్థాయి 6,715 బిలియన్ డాలర్లకు, విదేశీ మారక నిల్వలు కేవలం ఐదువారాల సరుకుల దిగుమతులకు సరిపోయేంతగా క్షీణించాయి. మార్చి 2022లో డాలర్‌తో రూ.183.48గా ఉన్న రూపాయి మారకం నిలువ స్థిరంగా క్షీణిస్తూ 9 డిసెంబర్ 2022 నాటికి రూ. 224.40కి చేరి ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2023లో మొట్టమొదటిసారిగా పాకిస్థాన్ అతి పెద్ద బ్యాంక్ కార్యనిర్వహణాధికారి హబీబ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై బహిరంగంగా వ్యాఖ్యానిస్తూ గాడితప్పిన దేశ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో వాటాదారులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే అది ఆర్థిక వ్యవస్థకు పెద్దదెబ్బ అని అభిప్రాయపడ్డారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జనవరి 2023లో పాకిస్థాన్ తన కరెన్సీపై కృత్రిమపరిమితిని ఎత్తివేసింది. దీనివల్ల కొన్ని రోజుల్లో డాలర్‌తోరూపాయి 20శాతం పడిపోయింది. ప్రభుత్వం ఇంధన ధరలను 16 శాతం పెంచడంతోపాటు పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు వడ్డీ రేటును 100బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 సంవత్సరం ప్రథమార్థంలో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం సగటున 33 శాతం ఉండవచ్చుని ఫిబ్రవరి 2023లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీ ఆర్థికవేత్త ఒకరు అంచనా వేశారు మరోపక్క పాకిస్థాన్ వినియోగదారుల ధరల సూచీ 31.5శాతానికి పెరిగి 50సంవత్సరాల గరిష్ట వార్షిక రేటును నమోదు చేసింది. విద్యుత్ సబ్సిడీ ఉపసంహరణ కారణంగా అక్టోబర్ 2022లో దేశవ్యాప్తంగా 1600 గార్మెంట్ మిల్లులు మూతపడ్డాయని, ఫలితంగా ఐదు మిలియన్ల మంది ఉపాధి కోల్పోయారని ఆల్ పాకిస్థాన్ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ (అప్టమా) ప్రకటించింది. డిసెంబర్ 2022లో దేశవ్యాప్తంగా మిల్లులు 50శాతం కంటే తక్కువ సామర్థ్య వినియోగంతో నడిచాయని 2023 నుండి వస్త్ర ఎగుమతులు మరింత పడిపోవచ్చని అప్టమా ఆందోళన వెలిబుచ్చింది. 1958 నుండి ప్రపంచంలోనే అత్యధికంగా 23సార్లు ఐఎమ్ఎఫ్ నుండి ఇలాంటి బెయిల్ అవుట్ సహాయాన్ని పొందిన పాకిస్థాన్‌కు ఈసారి మాత్రం పరిస్థితి అంత అనుకూలంగా లేదు. పెట్రోల్, డీజిల్‌పై ఇస్తున్న అధిక సబ్సిడీని ఐఎమ్ఎఫ్ షరతుల మేరకు తగ్గిస్తే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో పాకిస్థాన్ పూర్వ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బేఖాతరు చేశారు. ఇలాంటి కీలక తరుణంలో ప్రస్తుత ప్రధాని షహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ ద్రవ్య నిధిని సంతృప్తిపరచేందుకు 25శాతం పెరిగిన అమ్మకపు పన్నుతో మినీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కొన్ని గంటలలోపే లీటరు పెట్రోలు ధర రూ. 22.20 ఎగబాకి రూ. 272కి చేరింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ తదుపరి సమావేశం మార్చి 16న జరగనుంది. 2019లో ఆరు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ సహాయం పొందిన పాకిస్థాన్ గతేడాది మరో బిలియన్ డాలర్లు కూడా అందుకుంది. కాగా మిత్ర దేశాలైన చైనా, సౌదీ అరేబియాలు చేయూతనందించడానికి విముఖత చూపుతున్న ప్రస్తుత విపత్కర పరిస్థితులలో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయ ద్రవ్యనిధివైపు వేయి కళ్లతో ఆశగా ఎదురుచూస్తోంది. ●

# అంబేద్కర్ గురుకుల పది ఇంటర్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**ఎ కొండూరు, మార్చి 12, ప్రభాతవార్త :**
ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ అంబేద్కర్ పాఠశాల / కళాశాలకు చెందిన పది, ఇంటర్ విద్యార్థులకు పదిలో 80 మంది, ఇంటర్ 120 మందికి విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు అల్లు గణపతిరెడ్డి మనవడు, మనవరాలు



పుట్టిన రోజు వేడుకల సందర్భంగా పెన్నులు, ప్యాడ్లు, సామాగ్రితో పాటు స్వీట్లు వితరణ గావించారు. ఈ సందర్భంగా గణపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పది, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి గురుకుల కళాశాలకు తద్వారా ఎన్‌టిఆర్ జిల్లాకు, కృష్ణారావుపాలెం గ్రామానికి మంచిపేరు తేవాలని విద్యార్థులను కోరారు. ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని నిబద్ధతతో పనిచేయాలని వీరు కోరారు. ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది గణపతిరెడ్డిని శాలువతో సత్కరించి అభినందించారు. దాత గణపతిరెడ్డిని ప్రిన్సిపాల్‌ను శాలువతో సత్కరించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థుల పట్ల అల్లు గణపతిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పేద విద్యార్థులకు ఈ చేయూతనివ్వడం పట్ల గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎ కొండూరు, మార్చి 12, ప్రభాతవార్త :**
ఎ కొండూరు మండలంలలో వైసిపి శ్రేణులు వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఎ కొండూరు, కంభంపాడు, చీమలపాడు, రేపూడి, రామచంద్రాపురం, కోదూరు, పోలిశెట్టిపాడు, వల్లంపట్ల, జీళ్లకుంట, కృష్ణారావుపాలెం, గొల్లమందల గ్రామాల్లో ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) వైస్ ఎంపిపిలు గుంటక శివారెడ్డి, సిద్ధం పద్మ, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, చిమట రామకృష్ణా (రేజా), డి.సతీష్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ పార్టీ 13 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన ప్రతిఒక్క నాయకుడికి, కార్యకర్తకు పేరుపేరున పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తూ సుపరిపాలన సాగిస్తున్నారని భవిష్యత్తులో మనమందరం సిఎం జగన్‌కు అండగా ఉంటూ 2024లో తిరిగి జగన్‌ను రెండోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరించడానికి నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేయాలని వీరు కోరారు. ఈ సందర్భంగా అనేక గ్రామాల్లో వైసిపి జెండాలను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలు పంపిణీ చేశారు. గోపాలపురం గ్రామంలో సర్పంచ్ కోలాశ్రీను, భూక్యా శ్రీను, మూడు రవిల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.

## బీరమ్మ కొలుపులకు పోటెత్తిన భక్తులు

**చనుబండ(చాట్రాయి)మార్చి12,ప్రభాతవార్త**
చాట్రాయి మండలంలోని చనుబండ గ్రామంలో వేంచేసియున్న బీరమ్మ స్వామి కొలుపులకు ఆదివారం భక్తులు పోటెత్తారు.18 సంవత్సరాల తర్వాత కొలుపులు జరుగుతుండటంతో



గ్రామంలోని భక్తులతోపాటు ఈ గ్రామానికి చెందిన ఆడపడుచులు కూడా తరలిరావటంతో చనుబండ గ్రామం కిక్కిరిసిపోయింది.స్థానిక పెద్ద చెర్వులో విగ్రహాలకు స్నానం చేయించేందుకు వేలాదిమంది జనంతో బారీ ఊరేగింపుతో వెళ్లారు. బీరమ్మ స్వామి జీవిత చరిత్రను తెలియచెప్పటానికి ఒగ్గు కధలు వరంగల నుండి వచ్చి చెప్పారు. అంతేకాకుండా పలు రకాల విన్యాసాలతో ఊరేగింపు గావించారు. అనంతరం తెల్లవార్లు గ్రామంలో స్వామివారిని ఊరేగిస్తారని ఆ తర్వాత కళ్యాణం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలియచేశారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

### రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి

**చాట్రాయి,మార్చి12,ప్రభాతవార్త**
వైస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించే సత్తా ఏ పార్టీకి లేదని పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తూ పేదల పార్టీగా దినదినాభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన చాట్రాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న



పేదలందరికీ సంక్షేమఫలాలు అందిచటంలో దేశంలోనే ముందంజలో ఉన్న పార్టీ వైస్సార్ కాంగ్రెస్ అని కొనియాడారు. నవరత్నాల పేరుతో అర్హులకు పార్టీలకు అతీతంగా ఫలాలు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన చెప్పారు.గతంలో పింఛను రావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగటమే కాకుండా వారికి అమ్మామ్యాలు కూడా ఇవ్వాల్సి వచ్చేదని ఆయన ఆరోపించారు. జిల్లా కలక్టరుకు కూడా ఎటువంటి పింఛను మంజూరు చేసే అధికారం లేకుండా తెలుగుదేశం కార్యకర్తల ద్వారా మంజూరు చేశారని ఇప్పుడు దానికి భిన్నంగా పాలన సాగిస్తుండటంతో ఎవరి పైవరీలతో సంబందం లేకుండా 60ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ ఇంటివద్దకే వాలీంటర్లు వచ్చి పింఛను మంజూరుకు పంపుతున్నారని చెప్పారు. ఈ విధంగా కులాలు,మతాలు,పార్టీలతో సంబందం లేకుండా ప్రభుత్వ పధకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు కావటం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలవరం సహకార సంఘ అద్యక్షులు చెలికాని సత్యధర్మారావు, దామెర ప్రసాద్‌బాబు, కారంగుల శ్రీనివాసరావు, ఎం.పి.టి.సి.లు చింతకుంట్ల వేంకటేశ్వరరావు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, చళ్లగుళ్ల రాజా,ఆరుగొలనుపేట సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి, పర్సా చెన్నారావు, దారా రాజు,మిద్దె బాలకృష్ణ, సోమవరం సర్పంచ్ ఉప్పాల శోభన్‌బాబు, కొత్తగూడెం సర్పంచ్ చళ్లగుళ్ల వేంకటేశ్వరరావు, చెలికాని శ్రీరామ్ పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి రజనీ (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

చిలకలూరిపేట,మార్చి12,ప్రభాతవార్త: పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం 13వ వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని పాల్గొన్నారు. తొలుత కార్యాలయంలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహనికి మంత్రి విడదల రజనీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైసిపి నాయకుడు విడదల గోపి మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, చిలకలూరిపేట ఎంపిపి దేవినేని శంకరావు, వైసిపి మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య, వైసిపి కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వైకాపా పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి రజనీ

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ 'నాగభైరవ': 'మండలి'

గుంటూరు కల్చరల్, మార్చి 12, ప్రభాతవార్త : తెలుగు భాషోద్యమ నాయకుడిగా,రచయితగా,పరిశోధకుడిగా, కవిగా, బాల సాహిత్య కారుడిగా,వ్యాకరణ భాష్యకారుడిగా ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర మాజీ ఉపసభాపవతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం శ్రీ పద్మావతి కళ్యాణ వేదికపై ఎన్జీరంగా ఫౌండేషన్ ఆద్వర్యంలో డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ రాసిన "మట్టిబండి" గ్రంధావిష్కరణ సభ సాహిత్య ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.వికాస్ విద్యాసంస్థల అధినేత పి.వి.శంకరరావు సభకు అధ్యక్షత



వహించగా ముఖ్యఅతిధిగా పాల్గొని గ్రంధావిష్కరణ చేసిన అనంతరం బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు జాతి గరి్వంచదగ్గ రైతాంగ నాయకులు ఆచార్య రంగా అనుయాయుడిగా డాక్టర్ జక్కంపూడి సీతారామారావు సహకారంతో డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ తనలోని భావుకత్వాన్ని, ఆవేదనను,మట్టిబండి పుస్తకం ద్వారా చాటి చెప్పాడని కొనియాడారు . సాహితీ భీష్మాచార్యుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ భూమిపుత్రుల కష్టాల కడగళ్ళను,వారి దుర్భర జీవితాన్ని మట్టిబండి దీర్ఘకవిత ద్వారా డాక్టర్ నాగ భైరవ కళ్ళకు కట్టినట్లు వర్ణించాడని ప్రశంసించారు.ఈ సందర్భంగా డాక్టర్ జక్కంపూడి సీతారామారావు ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ తరుపున "భాషావిభూషణ" బిరుదుతో పాటు సువర్ణ హస్తభూషణం నూతన వస్త్రాలు ఆహుతుల సమక్షంలో అందజేశారు.డాక్టర్ పెళ్ళూరు సునీల్ గ్రంధ సమీక్ష చేశారు.డాక్టర్ వెనిశెట్టి సింగారావు సభా కార్యక్రమాన్ని నిర్వహించగా, విజిఎస్ పబ్లికేషన్స్ సీరం రామారావు,రవి పబ్లికేషన్స్ మక్కెన ఆంజనేయరావు,పలువురు సాహితీవేత్తలు,డాక్టర్ ఆదినారాయణ బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులపై కేసులు ఎత్తివేయాలి

### --నాయీబ్రాహ్మణ జేఏసి ఏపి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు



గుంటూరు విద్య, మార్చి 12,ప్రభాతవార్త : మేడికొండూరు మండలం,పేరేచర్ల గ్రామంలోని తిరువళ్ళూరు హరినాథ్ బాబు కుటుంబంపై దాడిచేసి అక్రమ కేసు బనాయించిన దుడికి రామాంజనేయులు ఆదినారాయణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ కేసు ఎత్తివేయాలని మేడికొండూరు తహసీల్ధార్ కె.కరుణకుమార్ నిజ నిర్ధారణ కమిటికి వినతిపత్రం అందించారు. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండికోళ్ళ విజయభాస్కరరావు,బిసీ మహాజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గం సాంబశివరావు,ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల మత్తయ్య,విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ,అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అద్యక్షులు బత్తుల వీరాస్వామి తదితరులు నిజ నిర్ధారణ కమిటీగా ఏర్పడి సమస్యగా ఉన్న స్థలాన్ని సందర్శించి మొదటి నుంచి ఉన్నటువంటి వాస్తవాన్ని తెలుసుకొని ఈ కేసులు ప్రధానమైన ఘట్టాలను గుర్తించి నిజనిర్ధారణ చేయడమైందని నాయకులు పేర్కొన్నారు.మేడికొండూరు ఎస్‌హెచ్‌ఓ వారిని నిజనిర్ధారణ కమిటీ సభ్యులు కలసి ఈ కేసులో నాయీబ్రాహ్మణులకు న్యాయం చేయాలని రక్షణ కల్పించాలని అక్రమ కేసు ఎత్తివేయాలని వినతిపత్రాన్ని అందించారు.మేడికొండూరు తహసీల్ధార్ కరుణకుమార్,ఎస్‌హెచ్‌ఓ వాసు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.నాయీబ్రాహ్మణ జేఏసి గుంటూరు నగర కన్వీనర్ తాళ్ళూరు శీను,మున్నంగి సుబ్బారావు,బహుజన నాయకులు మంచాల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత గిరిజన బహుజన సంఘాల ర్యాలీ

గుంటూరు విద్య, మార్చి 12, ప్రభాతవార్త : ఐడియా,ఇద్వా,ఎస్సీ సంక్షేమ సంఘం,క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి,ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్,దళిత వాయిస్ తదితర దళిత గిరిజన బహుజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక లాడ్జిసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ జరిగింది.అంబేడ్కర్



బొమ్మని భారత కరెన్సీ నోట్లపైన ముద్రించాలని ఆయన పట్ల వివక్షత చూపడం సరికాదని,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ జరిగింది.ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి పదవుల్లోనూ రిజర్వేషన్ విధానం కల్పించాలని ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్‌బాబు డిమాండ్‌చేశారు.ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పబోతుని గోవిందు,అపాయ ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టుపల్లి చినబాబు,ఇద్వా అధ్యక్షురాలు బేతపూడి భారతి తదితరులు మాట్లాడారు.

## జిఎంసీ సిటీ ప్లానర్‌గా ప్రదీప్‌కుమార్

గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 12, ప్రభాతవార్త : టౌన్ ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ప్రదీప్ కుమార్‌ను గుంటూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానింగ్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మీ,జివో నెంబర్ 159ని జారీచేశారు.గత కొన్నేళ్ళుగా ఖాళీగా ఉన్న సిటీ ప్లానర్ పోస్టుని ప్రభుత్వం ప్రదీప్‌కుమార్‌తో భర్తీ చేసింది.

## జగన్ కష్టంతోనే అధికారంలోకి వైకాపా: శ్రీదేవి

తుళ్లూరు, మార్చి12, ప్రభాతవార్తః వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదేళ్ల కష్టమే వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకువచ్చిందని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఆదివారం తుళ్లూరు మండల కేంద్రంలోని తులసీ థియేటర్ వద్ద వైఎస్సార్ సీపీ నేత నాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 13వ వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగగా



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీదేవి హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాజకీయ పార్టీ ఎలా ఉండాలో దేశంలో అన్ని పార్టీలకు చూపించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి వచ్చిన విజయం ప్రజా విజయంగా అభివర్ణించారు. రాష్ట్రంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా సీఎం జగన్ పరిపాలన చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయుడు నాగేశ్వరరావు, కాకర్ల నాగేశ్వరరావు, కొమ్మినేని విష్ణు, కంతేటి చినవెంకటేశ్వర్లు, బ్రహ్మ నాయుడు, గాదె నాగేశ్వరరావు, గద్దె శ్రీను, షరీఫ్, రెహమాన్, జానీ, అడ్డగట్టం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విలక్షణ కవి 'కొణతం': గుజ్జర్లమూడి కృపాచారి

గుంటూరు కల్చరల్, మార్చి 12, ప్రభాతవార్త : చందోబద్ధంగా పాట,పద్య రచనలు చేయడంలో విలక్షణ కవిగా కొణతం నాగేశ్వరరావు కీర్తి గడించారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు గుజర్లమూడి కృపాచారి పేర్కొన్నారు.ఆదివారం స్థానిక బ్రాడీపేట సీపిఎం కార్యాలయం కొరటా సమావేశ మందిరంలో జల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత,సాహితీ కళారత్న కొణతం నాగేశ్వరరావు రచించిన "గీత రచనాదీపిక" గ్రంధావిష్కరణ గావించి మేళం బాబురావుకు తొలి గ్రంధాన్ని అందజేశారు. డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, సారస్వత కళానిధి డాక్టర్ వెలుగోలు నాగరాజ్యలక్ష్మి, నాటక ప్రయోక్త తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు కేజీ రమేష్ గ్రంధ సమీక్ష గావించారు.జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుబాని,సభా కార్యక్రమాన్ని నిర్వహించగా పుస్తక రచయిత నాగేశ్వరరావును పలువురు సాహితీవేత్తలు అభిమానులు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో సాహితీవేత్తలు బి.వేదయ్య,ఎంపి జాను కవి,బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి,రావి రంగారావు,కందిమళ్ళ శివప్రసాద్,తాటికోల పద్మావతి,మాధవి, పింగళి భాగ్యలక్ష్మి,యక్కంటి పద్మావతి,ఈఊరి వెంకటరెడ్డి,గోవిందయ్య, జి.మల్లికార్జునుడు, డి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆక్స్‌ఫర్డ్'లో సైన్స్ ఎగ్జిబిషన్



గుంటూరు, మార్చి 12 ప్రభాతవార్త : గుంటూరు నగరంలోని ఏ.టి.అగ్రహారం బ్రాంచ్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ పలువురు సందర్శకులను, విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ భాస్కర్‌రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఎగ్జిబిషన్లో నర్సరీ నుండి 9వ తరగతి విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో వారు చేసిన ప్రదర్శనలను తిలకించి, విద్యార్థులను ఎంతగానో అభినందించారు. సైన్స్ ఎగ్జిబిషన్లో ముఖ్యంగా రాకెట్ నడిచే విధానం, ఫార్మింగ్, అలాగే 9వ తరగతి విద్యార్థి గాయత్రి కూల్ డ్రింక్ బాటిల్‌తో రూపొందించిన తాజ్‌మహల్ సందర్శకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఛలో రాజ్‌భవన్'కు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి



పెదకాకాని,మార్చి12,ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోడీ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూనేడు కాంగ్రెస్‌పార్టీరాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో తలపెట్టనున్న ఛలోరాజ్ భవన్ కార్యక్రమానికి పార్టీనాయకులు,కార్యకర్తలు విజయవాడ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయకుమార్ కొరారు.ప్రధానమంత్రి నరేంద్రమోడి పారిశ్రామిక వేత్తగౌతం అధానికి ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్.ఐ.సి.రైల్వే,నౌకాశ్రమములు,విమానాశ్రయాలను అప్పగిస్తూ దేశార్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారాని పాల్ విమర్శించారు,ఈ విధానాలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్‌కాంగ్రెస్‌కమిటి కాంగ్రెస్,మహిళాకాంగ్రెస్ యన్.ఎస్.యు.ఐ,బిసిసెల్,ఎస్సీ,ఎస్టీ,మైనారిటి విభిగాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేయాలని కొరారు,ఈకార్యక్రమములో పెదకాకానిమండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంతేటి యలమందారావు ,మైనారీటి అధ్యక్షుడు నాగుర్‌మీరా,యూత్‌కాంగ్రెస్‌నాయకులు కిరణ్‌మోజేస్,పాల్,గద్దె జేసుదాసు తదితరులు పాల్గొన్నారు,

# 13వ వసంతంలోకి వైకాపా

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, మార్చి 12,ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్ జగన్మోహనరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి అనుకున్న లక్ష్యంతో ముందుకు సాగారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన కిలారి ఆ తర్వాత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆవిర్భావ భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యకర్తలకు, నాయకులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ వైకాపా స్థాపించి 12సంవత్సరాలు పూర్తయి 13వ వసంతంలోకి అడుగిడిందన్నారు. వైకాపా అంచెలంచెలుగా ఎదిగిన పార్టీ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులే ప్రధానమన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత



జగన్‌కే దక్కుతుందన్నారు. దేశంలోని 32రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రథమస్థానానికి వెళ్ళబోతోందన్నారు. సంక్షేమ పథకాల అమలే కాదు అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని చెప్పిన జగన్మోహనరెడ్డి ఆ విధంగా అడుగులు వేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈ నెల 3,4తేదీలలో విశాఖలో జరిగిన పారిశ్రామిక మీట్ నిదర్శనమన్నారు. లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచంలోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. గత టిడిపి హయాంలో రాష్ట్రం పూర్తిగా వెనుకబాటు తనాన్ని చూసిందన్నారు. రాష్ట్రంలో అత్యధిక పేదలున్న వారి కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్‌ది అయితే సంపన్నులకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత చంద్రబాబునాయుడిదన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సమాంతరంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులను అమలు చేస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో మంచి పేరు సాధించిన జగన్మోహనరెడ్డిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు ఏకం అవుతున్నాయన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా ఏకం అయినా సింహం సింగిల్‌గానే వస్తుందన్న రీతిలో జగన్మోహనరెడ్డి ఒంటరిగా 175నియోజకవర్గాల్లో పోటీ చేసి 175సీట్లు సాధించి రాష్ట్రాభివృద్ధిలో పెద్ద పీట వేయబోతున్నారన్నారు. ప్రభుత్వ పథకాల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా అమలు చేస్తున్న ఘనత వైకాపాదేనన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో అర్హులను పక్కన పెట్టి పచ్చచొక్కాలకు, టిడిపి సానుభూతి పరులకు మాత్రమే పథకాలను అందజేశారన్నారు. సంక్షేమ విప్లవం అంటే జగన్ పాలనేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, కుర్రా పాములు, భవనం వంశీరెడ్డి, దాసరి నారాయణరావు, అమిరినేని సాంబశివరావు, దేగల శ్రీరామమూర్తి, అల్లం సాంబయ్య, అక్కి నాగరాజు, కందుల వెంకట సుబ్బారావు, దేవరకొండ గోపి, అంబటి వెంకటేశ్వరరావు, షేక్ మహమ్మద్(మాము), పుప్పాల శివయ్య, జాలాది యానాదిరావు, ఎంపిటిసి నాగరాజు, తాళ్ళపాలెం వీరయ్య, రుద్రపాటి ఆదిశేషు, యర్రంశెట్టి రామకృష్ణ, గేరా కుమారి, మూకిరి అనీల్‌కుమారి, షేక్ షర్మిల, మోపర్తి ప్రమీల, దొప్పలపూడి వాసు, బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి దిశా నిర్దేశం జనసేనతోనే సాధ్యం

**- జనసేన అధ్యక్షుడు షేక్ కరీముల్లా**

**పొన్నూరు, మార్చి 12,ప్రభాతవార్త:** రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే శక్తి ఒక్క జనసేన పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ ఈ నెల 14వ



తేదీన జనసేన ఆవిర్భావ వేడుకలకు మచిలీపట్టణానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. టిడిపి, వైకాపా పార్టీలు సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫమలయ్యారన్నారు. రైతులను, కౌలురైతులను ఆదుకోవడంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం చొరవ చూపకపోయినా పవన్ కళ్యాణ్ మాత్రం మృతుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం చేసి నిజమైన సేవకుడిగా గుర్తింపు తెచ్చుకొన్నారన్నారు. 2024ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు ఖాయమని, రాజ్యాధికారాన్ని చేపట్టాక సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళూరి అప్పారావు, యరసాని నాగభూషణం, నాగిశెట్టి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, దేశంశెట్టి సూర్య, రామయ్య, యాదవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఎపి అంతర్ జిల్లాల వాలీబాల్ విజేతలకు సత్కారం


**తెనాలి, మార్చి 12, ప్రభాతవార్త :** జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా వాలీబాల్ జిల్లా క్రీడాకారులను ఆదివారం ఎఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో ఘనంగా సత్కరించారు. ఎపి అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకున్న టీమ్ సభ్యులకు ప్రత్యేక క్రీడాదుస్తులను బహుకరించారు. మాజీ వాలీబాల్ క్రీడాకారిణి బేబి సరోజని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు రిస్టు వాచీలు,



బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్ జాతీయ వాలీబాల్ కోచ్ గోపిచంద్, ఎ.మధుసూధనరావు, ప్రసాద్, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులు జె.సింగారావు, కె.రవిశేఖర్‌రెడ్డి, రాఘవేంద్రరావులు ఆత్మీయ అతిధులుగా పాల్గొని విజేతలను సత్కరించారు.

# అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శిగా గుత్తికొండ ధనుంజయరావు

**తాడేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన గుత్తికొండ ధనుంజయరావును అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శిగా నియమిస్తూ అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వామి ఉత్తర్వులు జారీచేశారు. ఈ విషయమై ఆదివారం ఉదయం హైదరాబాద్ నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి గుత్తికొండ ధనుంజయరావుకు నియామక పత్రం అందజేశారు. ఇప్పటివరకు జాతీయ



చేనేత విభాగం ఉపాధ్యక్షులుగా ఉంటూ చేనేతపై కేంద్రప్రభుత్వం విధించిన జిఎస్టీ పై జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తన కర్తవ్యాన్ని బాధ్యతను సక్రమంగా నిర్వహించి నందుకు జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి...ధనుంజయరావును అభినందించి జాతీయ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాధం, సంఘం జాతీయ గౌరవాధ్యక్షులు శ్రీధర్ ఎన్ సుంకుర్వార్, కోస్తాంధ్ర పద మ్రశాలి సంఘం అధ్యక్షులు జి.వి.నాగేశ్వరరావు, రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొంకతి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**గుంటూరు విద్య, మార్చి 12, ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ నల్లపాడు పరిధిలోని ఎస్సీ కాలనీలో ఆదివారం సమాజ చైతన్యసంఘం అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు లాంగ్‌నోట్ పుస్తకాలు, పెన్నులు తదితర పరీక్షా సామాగ్రిని అందజేశారు. స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మెర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాస కాలంలో క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్ బంగారుమయం అవుతుందన్నారు. మాల మహానాడు నాయకుడు సొంగ వెంకటరమణ మాట్లాడుతూ సమాజ హితం కోరుతూ సమాజ చైతన్య సంఘం అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు నేతృత్వంలో జరుగుతున్న మంచి పనులు ఎనలేనివని పేర్కొన్నారు. జి.రత్నబాబు, జి.జయరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ కాలనీ సంఘ పెద్దలు మేరుగ చంటి, తురక పున్నయ్య, గుర్రాల మణికుమార్ పాల్గొని సంఘాభివృద్ధి గురించి మాట్లాడారు. నల్లపాడు ఎసీ ్సకాలనీలో కొత్తగా గ్రంధాలయం నిరి ్మంచే అంశంలో ప్రభుత్వాన్ని కోరుతూ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పరిశుద్ధరావు పేర్కొన్నారు.

బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పేదల అభ్యున్నతే వైకాపా ధ్యేయం

**బాపట్ల, మార్చి12:ప్రభాతవార్త:** పేదల అభ్యున్నతదే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. వైసిపి 13వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని పట్టణం, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల పరిదిలోని వైఎస్ విగ్రహాలకు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల అధ్వర్యంలో అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, వైఎస్‌ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత ప్యాడిసన్ పేటలో అబిమానులు, నాయకులు ఏర్పాటు చేసిన బారీకేక్‌ను కట్‌చేసారు. ఆయన స్వగృహం నుంచి నాయకులు, కార్యకర్తలతో ద్విచక్రవాహన



రా ్యలీతో బయలుదేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, అర్ధభల ం, అంగబలంతో నడుస్తున్నాయిని ప్రజాదరనే బలంగా నడుస్తున్న ఏకైకపార్ట ీ వైసిపి అని అన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడిచేయాలన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి అని అన్నారు. విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు బారం కాకుండా ఉండాలనే లక్ష్యంతో అమ్మవడి పదకాన్ని అమలు చేసి రూ.15వేలు తల్లిదండ్రుల ఖాతాలో జమజేస్తున్న ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని అనేక సంక్షేమ పదకాలకు రూపకల్పనచేసి అమలు చేస్తున్నారన్నారు. తనకు ప్రజా బలం ఉందని తాను ప్రజా నాయకుడినన్నారు. నిరంతరం నియోజకవర ్గ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని వారి అబివృద్ధి, సంక్షేమంతో పాటు, నూతనంగా సాధించుకున్న బాపట్ల జిల్లా ప్రధాన కేంద్రం కూడా రానున్న తరాల వారికి అదర్శవంతంగా అందించాలనే సదుద్దేశ్యంతోనే తాను పనిచేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, ఎంపిపి చిన్నపోతుల హారిబాబు, సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, గోర్రెముచ్చు పుష్పరాజ్యం, డేవిడ్, జాలరామిరెడ్డి, అంకిరెడ్డి, పెరికల జోసఫ్, దగ్గుమల్లి జోసఫ్‌కెనడీ, గునివిని శ్రీనివాసరెడ్డి, నర్రా వెంకటరావు, కాగిత సుదీర్‌బాబు, వెంకటరావు, కోక్కిలిగడ్డ చెంచయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 504 మందికి ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ

**బాపట్ల, మార్చి12, ప్రభాతవార్త :** సర్వేంద్రియాణం నయనం ప్రధానం అన్న సూక్తి స్ఫూర్తిగా నేత్ర జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బజరంగ్ ఫౌండేషన్ సీఈవో అంబటి మురళీకృష్ణ తెలిపారు. మండల పరిదిలోని ముత్తాయపాలెం గ్రామంలో బజరంగ్ ఫౌండేషన్ అధ్వర్యంలో అదివారం ఉచిత కళ్ళజోళ్ళ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశలోనే నేత్ర సమస్యలను గుర్తించి కళ్ళజోళ్లను అందించడం ద్వారా భవిష్యత్‌లో తలెత్తే అనేక నేత్ర సమస్యలను అధిగమించవచ్చునన్నారు. తీరప్రాంత



గ్రామాల్లోని గంగపుత్రులు, మత్స్యకార కుటుంబాలే లక్ష్యంగా నిర్వహించిన నేత్ర శిభిరానికి విశేష స్పందన వచ్చిందన్నారు. మొత్తం 702 మందికి గత సోమవారం నేత్ర పరిక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. వారిలో కళ్ళజోళ్లు అవసరమైన 504 మందికి కేవలం 6 రోజుల్లో జోళ్ళను అందించామన్నారు. రంగుల ప్రపంచాన్ని సాక్షాత్కారం చేసి కంటిచూపును తిరిగి పొందిన వారి కళ్ళలో కనిపించే సంతృప్తి ముఖ్యమన్నారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పాలన స్ఫూర్తిగా మొదలైన జగన్నామ సంక్షేమ సంవత్సరం సేవా కార్యక్రమాల పరంపర ఈ ఏడాది చివరి వరకూ సాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా చెపట్టిన 7వ సేవా శిభిరం తీరప్రాంత గ్రామాల్లోని ప్రజలకు చేరువగా ముత్తాయపాలెంలో విజయవంతంగా పూర్తి కావడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యం అత్యంత ప్రధాన మైనదని ఆరోగ్యవంతమైన జీవితం ప్రతి ఒక ్కరికి దక్కాలన్నారు. ఇప్పటికే 6700 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి 4800 మందికి కళ్ళజోళ్ళ అందించటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు కళ్ళం హారినాధరెడ్డి, బజరంగ్ ఫౌండేషన్ సిబ్బ ంది. తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ షాప్‌లో రూ.లక్ష చోరీ

**పొన్నూరు, మార్చి 12,ప్రభాతవార్త:** పట్టణానికి నడిబొడ్డున వున్న ఓ ఎలక్ట్రికల్ షాపులో ఛోరీ జరిగిన సంఘటన. అర్బన్ సిఐ మాతంగి బాబి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఐలాండ్ సెంటర్‌లోని చీరాల బస్టాండ్ వద్ద ఉన్నటువంటి శ్రీ నగేష్ ఎలక్ట్రికల్ షాపులో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు షాపులోకి ప్రవేశించి గల్లా పెట్టెలోని రూ.లక్షల నగదును అపహరించుకొని వెళ్ళారు. షాపు యజమాని



నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం కూడా రంగంలోకి దిగి ఆధారాలను సేకరించే పనిలో ఉంది. త్వరలో నిందితులను పట్టుకొంటామన్నారు. ప్రతి షాపు యజమాని సీసీ కెమెరాలు బిగించుకోవాలని అర్బన్ సిఐ బాబి సూచించారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు భువనశోం

**- మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎన్.రూత్‌రాణి**

**పొన్నూరు, మార్చి 12,ప్రభాతవార్త:** వైకాపా నాయకుడు, మాజీ కౌన్సిలర్ స్వర్గీయ బొల్లెద్దు భువనశోం నిబద్ధత కలిగిన నాయకుడని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. నిడుబ్రోలు 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బొల్లెద్దు భువనశోం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అప్పట్లో రూత్‌రాణి అందుబాటులో లేకపోవడంతో ఆదివారం నిడుబ్రోలు భువనశోం ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. మునిసిపల్ కౌన్సిలర్‌గా భువనశోం వార్డు అభివృద్ధికి కృషి



చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ భువనం తనదైన ప్రతిభను కనబరచి వార్డు అభివృద్ధికి కృషి చేశారన్నారు. భువనశోం మృతి పార్టీకి తీరనిలోటన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో వైకాపా గెలుపుకు కృషి చేసిన వారిలో భువనశోం కూడా ఒకరన్నారు.

# దేవీవరప్రసాద్ మృతి తీరనిలోటు

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రుమార్**

**పొన్నూరు, మార్చి 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన టిడిని సీనియర్ కార్యకర్త జంగా దేవీవరప్రసాద్ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆలూరు గ్రామానికి వెళ్ళి దేవీవరప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు. నరేంద్రకుమార్ వెంట మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, లక్ష్మీనారాయణచౌదరి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# పేదల కోసం ఆవిర్భవించిన వైకాపా

**: జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా**

**తెనాలి, మార్చి 12, ప్రభాతవార్త :** కోట్లాది మంది పేద ప్రజల ఆకాంక్షలు తీర్చే లక్ష్యంతో ఆవిర్భవించిన పార్టీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ దిశగా పేదల సంక్షేమమే లక్ష్యంగా అందిస్తున్న సేవలే ఇందుకు నిదర్శనమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను అంతకంటే మెరుగ్గా



అమలు చేస్తూ ప్రజాక్షేత్రంలో తనదైన పందాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముందుకు వెళుతున్నారని, పార్టీ 13వ వార్షికోత్సవ వేడుకల ప్రాధాన్యతను వివరించారు. గడచిన 12ఏళ్ళలో ఎదురైన సవాళ్ళను అధిగమించుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి లక్ష్యం రాష్ట్రంలో 175స్థానాలను రానున్న ఎన్నికల్లో ప్రజాదీవెనతో కైవసం చేసుకునేందుకు పార్టీలోని ప్రతి ఒక్కరూ శ్రమించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మన్ బత్తుల అనురాధ, పొన్నూరు జడ్పిటిసి రమేష్, మేడికొండూరు జడ్పిటిసి కందుల సుబ్బయ్య, వట్టిచెరుకూరు జడ్పిటిసి వెంకటలక్ష్మీ, కాకుమాను జడ్పిటిసి గుల్జార్‌బేగం, తెనాలి జడ్పిటిసి లక్ష్మీప్రణతి, చెరుకుపల్లి జడ్పిటిసి వెంకటపావని, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలోని అన్నివర్గాల ప్రయోజనాలే వైకాపా లక్ష్యం

**- మునిసిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్**

**తెనాలి, మార్చి 12, ప్రభాతవార్త :** సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని కొనసాగిస్తుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగానమ్మ పేటలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించి



ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ పార్టీ జెండాను ఆవిష్కరించగా పట్టణ పార్టీ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలదండలు వేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం పునరంకితమై అందిస్తున్న సేవా కార్యక్రమాలను నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కిషోర్, జడ్పిటిసి పిల్లి ఉమా ప్రణతి, మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీత, జిడిఎంఎస్ డైరెక్టర్ ప్రసాదం బాలగురవమ్మ, అక్కిదాసు కిరణ్, వీర్లపాటి విజయలక్ష్మీ, పెదలంక వెంకటేశ్వర్లు, బచ్చనబోయిన శ్రీనివాసు, మల్లెబోయిన కొండాయాదవ్, రాము, ఆవుల కోటయ్య, అడుసుమల్లి శ్రీనివాస్, తులసీ, భగవాన్, బిక్షాలు నాయక్, సాంబశివరావు తదితర పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రముఖ కళాకారుడు 'పినపాటి'కి ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 12, ప్రభాతవార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ రాజకీయ జీవితంలో కొత్తతరం నాయకులను తయారు చేసిన వైనంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వబాపూజీ, తాళ్ళూరి రాజేంద్రప్రసాద్‌లు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. 9నెలల పాలనలోనే తెలుగుదేశం పార్టీకి ఘనవైభవాన్ని తీసుకు వచ్చిన నందమూరి తారక రామారావు విభిన్న వర్గాల నుండి విద్యా వంతులైన కొత్తతరం నాయకులను తెరపైకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే



చెందుతుందన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానంలో ఆనాడు ఆయన వెంట ఉండి పార్టీ ప్రతిష్టను ఇనుమడింపచేసిన ఎంతో మంది నేడు రాజకీయ రంగంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాగా ఎన్టీఆర్ పురస్కారం కార్యక్రమంలో భాగంగా వృత్తిపరంగా ఉపాధ్యాయుడు, ప్రకృత్తి పరంగా కళాకారుడైన పినపాటి రవికుమార్‌ను ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. పురస్కార గ్రహీత రవికుమార్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను సంవత్సర కాలం నిర్వహించే ఆలోచనే గొప్పదని ఆ దిశగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో ఎంతో మంది కార్యక్రమానికి వెన్నుదన్నుగా ఉంటూ కళాకారులను సముచిత రీతిన సత్కరించే తీరు శ్లాఘనీయమన్నారు. ఎన్టీఆర్ పురస్కారం అందుకోవడం తనపూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని రవికుమార్ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, మాదల కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, వీరమాచనేని వెంకటేశ్వరరావు, దేవిశెట్టి భాస్కర్, కంచర్ల ఏడుకొండలు, రమణబాబు, నాగభూషణం, దేవరపల్లి భవాని, వెనిగళ్ళ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 14న 'జనసేన' ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

**- పార్టీ జాయింట్ సెక్రటరీ బండారు రవికాంత్**

**తెనాలి, మార్చి 12, ప్రభాతవార్త :** ఉన్నతమైన ఆశయాలతో సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకువెళుతూ వినూత్న రీతిలో యువతకు వెన్నుదన్నుగా ముందుకు సాగుతున్న జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 14న మచిలీపట్నంలో నిర్వహించేందుకు సర్వసన్నాహాలు జరుగుతున్నాయని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికాంత్ పేర్కొన్నారు. ఆదివారం తెనాలి బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు



విగ్రహానికి పూలదండలు వేసి జనసేన నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఉన్నతమైన ఆశయాలతో ముందుకు వెళుతున్నారని, గతంలో ఇప్పటంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభకు నాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టడం జరిగిందని, ఈ సారి నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభా ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును ఖరారు చేశారని ఈ విషయంలో పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనలకు అనుగుణంగా తెనాలి ప్రాంతం నుండి ఆవిర్భావ సభకు బారీగా తరలివెళ్ళేందుకు పార్టీ కార్యకర్తలు సమాయత్తమవుతున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ మాట్లాడుతూ పార్టీ 10వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మైనార్టీ నాయకులు షేక్ జాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదేశాలకు అనుగుణంగా అమరజీవికి నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, జిల్లా కార్యదర్శులు చదలవాడ వేణుమాధవ్, గుంటూరు కృష్ణమోహన్, పెరికల రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు దివ్వెల మధుబాబు, కొల్లిపర మండల అధ్యక్షులు వెంకయ్యనాయుడు, చక్రాయపాలెం ఎంపిటిసి అమ్మిశెట్టి హరికృష్ణ, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**వెల్దుర్తి, మార్చి 12 ప్రభాతవార్తః** మండల పరిధిలో ఆదివారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన వైసీపీ నేతలు కేక్‌లు కట్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన పార్టీ వైసీపీ అన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

**దాచేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:** పట్టణంలోని విజయభాస్కర కళ్యాణ మండపంలో గుజాలకు చెందిన చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ డా.చల్లగుండ్ల శ్రీనివాస్ సహాకారంతో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు జిల్లా అందత్వ నివారణ సంస్ద సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరాన్ని పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు ఎస్.సత్యన్నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ శిబిరం నందు కంటి సమస్యలతో బాధపడుతున్న వివిధ గ్రామాలనుండి పెద్దఎత్తున 432 మంది రోగులు



కంటి పరీక్షలతో పాటు బిపి,షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది.వీరిలో 210మంది రోగులకు కంటి శుక్లముల శస్త్రచికిత్సల నిమిత్తం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది.ప్రస్తుతం 80 మంది రోగులను క్యాంపు ముగిసిన అనంతరం రెండు ప్రత్యేక బస్సులలో శంకర కంటి ఆసుపత్రికి తరలించడం జరిగింది.మిగతా వారిని సోమ,మంగళ వారాలలో తరలించడానికి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరం నందు శంకర కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపుణులు డా.మహబుబ్,డా.సుస్మిత,డా. చల్లగుండ్ల శ్రీనివాస్,డా.రాయపాటి వెంకటేశ్వర్లు,డా.కర్నాటి వరలక్ష్మి,డా.విక్రాంత్ శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇన్‌చార్జ్ నాగబాబు,పారామెడికల్ స్టాఫ్ మరియు దాచేపల్లి పరసర ప్రాంత గ్రామాలకు చెందిన యువత పాల్గోని తమ వంతుగా స్వచ్చందంగా సేవలందించారు.

# ఘనంగా వైకాపా 13వ ఆవిర్భావ దినోత్సవం

**దాచేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:** స్దానిక వైకాపా కార్యాలయంలో వైఎస్ఆర్సీపి 13వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయం లో కేక్ కట్‌చేసి పార్టీ జెండాను ఎగురవేసారు.ఈ సందర్బంగా మండల వైకాపా అధ్యక్షులు కోట కృష్ణా మాట్లాడుతూ వైకాపా పార్టీ స్దాపించి 12 సంవత్సరాలు పూర్తిచేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని



సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తుందన్నారు.దాచేపల్లి నగర పంచాయితీ ఛైర్‌పర్సన కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య మాట్లడుతూ అన్ని హామీలు అమలు చేయడంతోపాటు చెప్పని హామీలు,అనేక సంక్షేమ ,అభివృద్ది కార్యక్రమాలు అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన వైఎస్ఆర్సీపి కొనసాగిసుత ఒదన్నారు.ఈ కార్యాక్రమంలో పార్టీ టౌన అధ్యక్షులు సుభాని,జెడ్పటిసీ మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి,తదితర వైకాపా నేతలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాల ప్రతిరూపమే వైకాపా

## ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, మార్చి 12 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ ఆశయాల ప్రతిరూపమే వైసీపీ అని, వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం ఆయన తనయుడు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైసీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకున్నారు. అక్కడ పార్టీ నేతల కోలాహలం, హర్షధ్వానాల మధ్య భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ప్రతి సామాజిక వర్గం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా, సామాజికంగా ప్రాదాన్యత కల్పించినట్లు చెప్పారు. పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతినెలా ఒకటో తేదీకి ఇంటికి పెన్షన్ వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలో ముందెప్పుడూ లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. నవరత్నాలు ప్రవేశపెట్టి పేదవారికి ఆర్థిక చేయూతనందించారన్నారు. పేద విద్యార్థి చదువుకునేందుకు డబ్బు ఆటంకం కాకూడదనే ఉద్దేశ్యంతో అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలను అందిస్తూ ఆర్థిక చేయూతనిచ్చారన్నారు. ఎన్నో పథకాలతో రాష్ట్ర ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శేర్రెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

## రాష్ట్ర ఫుడ్ కమిటి ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

**మాచవరం, మార్చి 12 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమిటి ఛైర్మన్ విజయప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పిల్లుట్ల కస్తూర్బా పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలల్లో భోజనం సక్రమంగా పెట్టడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై సమగ్ర



విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిన్సిపాల్ అకౌంట్‌ను హోల్డ్‌లో పెట్టాలని సూచిస్తామన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజగోపాల్, జడ్పీటీసీ శివా యాదవ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారి జాతర

**దుర్గి, మార్చి12, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ ఆమ్మవారి జాతర(తిరునాళ్ళ) ఆదివారం వైభవంగా జరిగింది. కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిని దర్శించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలతో ప్రారంబమైన తిరునాళ్ళ మహోత్సవం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయ సన్నిధిలో దేవాదాయ శాఖ తో పాటు స్వచ్ఛంధ సంస్థలు కూడా



భారీ అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా స్వచ ్ఛంధ సంస్థలు మజ్జిగ, త్రాగునీరు భక్తులకు అందించారు. పిడుగురాళ్ళ, మాచర్ల ప్రాంతాల నుంచి అమ్మవారి సన్నిధికి బస్సులు ఏర్పాటు చేశారు. ఓబులేశునిపల్లె, అడిగొప్పల, నరమాలపాడు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో విద్యుత్ భజనబండ్లు అమ్మవారి సన్నిధికి తోడ్కొని వచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో తిరునాళ్ళ జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. రాత్రికి ఏర్పాటు చేసిన పౌరాణిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైకాపాకే ఉంది

## : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపాకే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కోటప్పకొండలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ఇన్‌ఛార్జిలు, వాలంటీర్ల శిక్షణా శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని 90 శాతం పైగా అమలు చేసిన ఘనత వైకాపాకే ఉందన్నారు. గడపగడపకు తిరిగే సమయంలో వాలంటీర్లు ప్రతి సమస్యను పరిశీలించి ఆ సమస్యకు పరిష్కారాన్ని ఖచ్చితంగా



చేయాలన్నారు. పథకాలు పొందుతున్న లబ్దిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని ఆ కుటుంబానికి గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన మేలును, ఆర్థిక చేయూతను వివరించి చెప్పాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ప్రతి పనికి అడ్డుపడేవని తెలిపారు. పెన్షన్, రేషన్‌కార్డు రావడం కలగానే మిగిలిపోయేదన్నారు. పసుపు కుంకుమ పేరుతో తెలుగుదేశం ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేసిందన్నారు. ప్రజలను వంచించడంలో చంద్రబాబుకు మరెవరు సాటిలేరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై చంద్రబాబునాయుడు, జనసేన చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చిట్టిబాబు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, పలు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా నంది అవార్డును అందుకున్న కృష్ణారావు

**నరసరావుపేట టౌన్, మార్చి 12 ప్రభాతవార్త :** ఉత్తమ సేవా నంది అవార్డును అందుకున్న ఏనుగంటి కృష్ణారావును నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి సత్కరించారు. కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి, వాణిజ్య పన్నుల అధికారి చిలకా ఆనంద్‌కుమార్, ఏడుకొండలు, కటారి శ్రీనివాసరావు, బీరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంగయ్య, గంటా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాటి



దివ్యాంగులలో మనోధైర్యాన్ని నింపి ముందుకు వెళ్తున్నారని తెలిపారు. గుంటూరులో వృద్ధాశ్రమం స్థాపించి వృద్ధులకు ఆయన అందిస్తున్న సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తుంగపాడు గ్రామం నుండి ఆయన ఉన్నత స్థానానికి ఎదగడం సంతోషమని ఈ సందర్భంగా కర్నాటి కృష్ణమూర్తి తెలియజేశారు.

# పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

**నరసరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త :** పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు కోరారు. రెవిన్యూ అధికారి జబ్బార్‌తో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. మొండి బకాయిలు ఉంటే లీగల్ నోటీసులు జారీ చేస్తామన్నారు. అదే విధంగా చట్ట ప్రకారం



జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఆస్తిపన్ను, కుళాయి పన్ను, ఇంటి పన్ను తక్షణమే చెల్లించాలని ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**నరసరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త :** విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ విద్యార్థులకు వీడ్కోలు సభను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తీసుకునే నిర్ణయాలు, చదువు పట్ల చూపే శ్రద్ధను బట్టి వారి



భవిష్యత్తు నిర్ణయం అవుతుందన్నారు. విద్యార్థిగా విజయం సాధిస్తే జీవితంలోనూ అత్యున్నత స్థాయిలో నిలుస్తారని తెలిపారు. ప్రతి అంశంలోనూ మానసిక బలం, సానుకూల దృక్పథం, నిరంతర కృషి ఉండాలన్నారు. చెడు అలవాట్లకు, జలసాలకు అలవాటుపడితే జీవితం అంధకారం అవుతుందన్నారు. లోన్ యాప్స్ జోలికి వెళ్ళవద్దని ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు, గ్రామీణ సి.ఐ. భక్తవత్సలరెడ్డి, కళాశాల అధ్యక్షులు జి.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయకృష్ణ, డాక్టర్ భార్గవభూషణ్, కృష్ణారెడ్డి, డాక్టర్ సురేఖ తదితరులు పాల్గొని విద్యార్థులకు తమ సందేశాలను ఇచ్చారు.

# మహంకాళి అమ్మవారి ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త :**

మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారిని బిజెపి నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డిని కలిసి అన్నదానం, భక్తుల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇత్తడి కిరణ్, కోటేశ్వరరావు, దేవిశెట్టి శ్రీనివాసగుప్తా, కోటేశ్వరరావు, రత్తయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**వినుకొండ,మార్చి12,ప్రభాతవార్త:** నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంఘం నూతన కమిటీను రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం శ్రీనివాస్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఫర్టిలైజర్ అసోసియేషన్ హాలులో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు పారెళ్ళ రమేష్ వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన సంగీయులు అందరూ ఐక్యమత్యంతో ఉండి



రాజకీయంగా ఎదగాలన్నారు. రాష్ట్రంలో శాలివాహనులకు ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా సంఘీయులందరూ ఒక కుటుంబంగా మెలగాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సన్మానించారు. వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం నూతన అధ్యక్షులుగా గొట్టం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శిగా మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారిగా పారెళ్ళ లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షులుగా పారెళ్ళ దాసయ్య, రాజారపు కృష్ణ, చీరాల ఆంజనేయులు, చీరాల కోటయ్య, వివిధ మండలాల శాలివాహన సంఘం అధ్యక్షులుగా రాజారపు ఏడుకొండలు, పారెళ్ళ కమలాకర్‌రావు, రాజారపు వినోద్‌బాబులను వివిధ విభాగాలకు ఎని ్నక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారపు ఏడుకొండలు, శ్రీశైలం శాలివాహన నిత్య అన్నదాన సత్రం కోశాధికారి బొమ్మని శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మొగిలిచర్ల సుబ్బారావు, గుంటూరు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ, వినుకొండ పట్టణ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, యువజన విభాగ అధ్యక్షులు మామిళ్ళపల్లి సుబ్బారావు, గుంటూరు పట్టణ అధ్యక్షులు పొరల అంకమ్మరావు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి శాలివాహన సంఘీయులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



అధ్యక్షులుగా ఎన్నికైన గొట్టం గోవిందరాజులు , ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మద్దికుంట ఆదినారాయణ

# 2వ రోజు అహోరాత్రి, మహా మృత్యుంజయయాగం

**వినుకొండ,మార్చి12,ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి సాయి బృందావనం వద్ద తలపెట్టిన అహోరాత్రి, మహ మృత్యుంజయయాగం దిగ్వి జయంగా రెండవ రోజు ఆదివారం కొనసాగింది. డాల్ మిల్లర్స్ ప్రెసిడెంట్ రాచమల్లు కోటేశ్వరరావు దంపతులు, తాతా రమేష్ దంపతులు, కొప్పు రావూరి సుధాకర్



దంపతులు, ఎక్కడ ప్రవీణ్ దంపతులు హోమ యాగం కార్యక్రమంలో పాల్గొన్నారు. లోక శాంతి, ప్రజల ఆరోగ్యప్రాప్తి నిమిత్తం ఈ 72 గంటలపాటు హోమ పుణ్య కార్యాన్ని చేపట్టినట్లు గురూజీ తెలిపారు.

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వినుకొండ,మార్చి12,ప్రభాతవార్త:** వైకాపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వైకాపా



కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వైకాపా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ఆవిర్భావం నుంచి నేటి వరకు పేదలకు అండగా ఉండి పోరాడుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందజేస్తు ఆదర్శవంతమైన పాలన చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిషేదిత వస్తువులు రవాణా చేస్తే కఠిన చర్యలు

**దాచేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:** నిషేదిత వస్తువులు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని స్దానిక సిఐ విలాలుద్దీన్ అన్నారు.ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం,గంజాయి,గుట్కా, వంటి నిషేదిత వస్తువులు ఎవ్వరైనా రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని,అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. గంజాయి రవాణా అవుతుందని దానితో యువత వ్యసనాలకు లోనై తప్పుదోవ పడుతున్నారని పత్రికలలో వస్తున్న వరుస కథనాలపై విలేకరులు ఆడుగగా నిత్యం పొందుగల,తంగెడ చెక్‌పోస్టులలో తనిఖీలు




చేపడుతున్నామని గంజాయి రవాణా జరుగుతోందని ఇంత వరకు మా దృష్టికి రాలేదని ఎవ్వరైనా అలా గంజాయిని రవాణా చేస్తున్నారని తెలిస్తే సమాచారం ఇవ్వాలని సమాచారం గోప్యంగా ఉంచుతామని సిఐ బిలాలుద్దీన్ తెలిపారు.

# వారసత్వ చట్టం-ఆస్తి హక్కులపై అవగాహనా సదస్సు

**పిడుగురాళ్ళ,మార్చి 12, ప్రభాతవార్త:**

పిడుగురాళ్ళ పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో శ్రీ భారతీ దేవాలయ పరిరక్షణ వేదిక ఆధ్వర్యలో ఆదివారం వారసత్వ చట్టం-ఆస్తి హక్కులు అనే అంశంపై అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు న్యాయవాది రెడ్డి సాంబశివరావు అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్



రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారు సభని ఉద్దేశించి మాట్లాడుతూ హిందూ,మహమ్మదీయ,క్రైస్తవ మతాలకు వర్తించే వారసత్వ చట్టాలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. పూర్వీకుల మొక్క ఆస్తి కొడుకు,కూతుర్లకు చెందే విధానాన్ని స్పష్టంగా తెలియజేసారు.హైకోర్టు న్యాయమూర్తి ఈ ప్రాంతానికి విచ్చేసి న్యాయ అవగాహన కల్పించడం ఎంతో సంతోషదాయకమని నిర్వాహకులు న్యాయవాదులు ఫణిదత్ చాణక్య అన్నారు.ఈ కార్యాక్రమం ద్వారా స్దానిక ప్రజల్లో ఎంతో అవగాహన లిగిందని అన్నారు.ఈ కార్యాక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీఐవైఆర్ కృష్ణారావు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బిజీ పార్దసారధి,4వ అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్,10వ జిల్లా అదనపు జడ్జి జి.వెంకటేశ్వర్లు,గురజాల రెవిన్యూ డివిజినల్ అధికారి కె.అద్దయ్య,పిడుగురాళ్ళ మున్సిపల్ ఛైర్మన్ సుబ్బారావు,పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి జి.మురళి గంగాధరరావు తదితరులు పాల్గోన్నారు.





'ఆస్కార్' ప్రీఈవెంట్‌లో 'యంగ్‌టైగర్'ఎన్టీఆర్.



లాస్‌ఏంజిల్స్‌లో అభిమానులతో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్

## 14న నాని దసరా. ట్రైలర్ విడుదల

నాచురల్‌స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కీర్తసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్



మెటీరియల్‌తో ఈచిత్రం భారీ అంచనాలను పెంచేసింది.. టీజర్, పాటలు సెన్సేషన్ క్రియేట్ చేశాయి.. తాజాగా మేకర్స్ ఈచిత్రం ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. మార్చి 14న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ తదితరులు నటిస్తున్నారు. ఈనెల 30న ఈచిత్రం పాన్‌ఇండియస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'భారీతారాగణం' ట్రైలర్ లాంచ్

బివిఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై సదన్, దీపికారెడ్డి, రేఖ నిరోష, నటీనటులుగా శేఖర్ ముత్యాల దర్శకత్వంలో బివిరెడ్డి నిర్మించిన చిత్రం భారీ తారాగణం.. ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని





విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి, కమెడియన్ ఆలీ పాల్గొన్నారు.. ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దర్శకుడుశేఖర్, నిర్మాత బివి రెడ్డి మంచి కంటెంట్ ఉన్న కథనుసెలక్ట్ చేసుకుని చాలాబాగా తెరకెక్కించారన్నారు.. ఈసినిమాకు సుక్కు అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలి పారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఆలీగారు ఈచిత్రంలో చాలా చక్కగా నటించారన్నారు. ఈ చిత్రం విడుదల తర్వా త దర్శక, నిర్మాతలకు మంచి పేరొస్తుందని అన్నారు.. కమెడియన్ ఆలీ మాట్లాడుతూ,. ఈచిత్రం మేకర్స్‌కు బిగ్ హిట్ అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రంలో మా అన్న తమ్ముడు సదన్ హీరోగా చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నా రు. కార్యక్రమంలో నిర్మాత బివిరెడ్డి, చిత్ర దర్శకుడు శేకర్ ముత్యాల,హీరో సదన్, హీరోయిన్లు తదితరులు పాల్గొన్నారు.

## 'కల్యాణమస్తు' నుంచి మరో లిరికల్ సాంగ్



ఎస్ ఎంఎస్ క్రియేషన్స్‌న పతాకంపై శేఖర్ వర్మ, వైభవి జంటగా ఓ సాయి దర్శకత్వంలో బోయపాటి రఘు బాబు నిర్మించిన చిత్రం కల్యాణ మస్తు.. ఈసినిమా నుంచి ఇంతకు ముందు విడుదల చేసిన ముక్కు పుడక లిరికల్ సాంగ్‌కు మంచి స్పంద న వచ్చింది. ప్రేక్షకులు ఆ పాటను మరువక ముందే తాజాగా ఏమైందో.. ఏమైందో అని సాగే మరో మంచి లిరికల్ సాంగ్‌ను విడుదల చేసింది యూనిట్.. ఈ పాటకు లిరిసిస్ట్ అలరాజు చక్కటి లిరిక్స్ అందిం చారు.. చిత్ర నిర్మాత బోయపాటి రఘుబాబు మాట్లా డుతూ, ఈసినిమా నుంచి ఇంతకు ముందు మేం విడుదల చేసిన పాటలకు మంచి స్పందన వచ్చిం దన్నారు. ఇందులో హీరోహీరోయిన్లు పోటీపడి మరీ నటించారన్నారు.. అందరి సహకారంతో సినిమా బాగా వచ్చిందన్నారు. త్వరలో విడుదల చేస్తామన్నారు.

## పిసి ఈవెంట్‌లో గ్లోబల్‌స్టార్ జంట సందడి

ఆస్కార్.. ఈవెంట్‌లో పాల్గొనేందుకు మెగా పవర్‌స్టార్, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అదే సమయంలో పలు ఈవెంట్స్‌లో ప్రత్యేకంగా పాల్గొంటున్న సంగతి తెలిసిందే.. లాస్ ఏంజిల్స్‌లోని పార మౌంట్ పిక్చర్స్ స్టూడియోలో ప్రియాంక చోప్రా హోస్ట్ చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రామ్‌చరణ్ పాల్గొ న్నారు. దక్షిణాసియాకి చెందిన చిత్రాలు ఆస్కార్‌కు నామినేట్ అయిన నందర్భంగా పారమౌంట్ సంస్థ ఈ పార్టీ ఇచ్చింది.. ఈ కార్యక్రమంలో దక్షిణాసియాకు చెందిన నటు లు, నిపుణులు, ఆస్కార్ నామినీస్, ఇతర సెలబ్రిటీలు పాల్గొన్నారు.



రామ్‌చరణ్‌తో పాటు ఆయన సతీమణి ఉపాసన కొణిదెల కూడ ఈవెంట్‌కు హాజరయ్యారు.. ఈసందర్భంగా ప్రియాంకకు ఉపాసన తన సోషల్‌మీడియా అకౌంట్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. మాకు అండగా నిలిచేందుకు వచ్చిన ప్రియాంకకు కృతజ్ఞతలు అని తెలిపారు. తన భర్త రామ్‌చరణ్ ప్రియాంక చోప్రతాతో కలిసి ఉన్న ఫొటోలను ఆమె షేర్ చేశారు.. వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నప్పటికీ రామ్‌చరణ్ పార్టీ సమయాన్ని కేటాయించి హాజరయ్యాఉ. అంజుల ఆచార్య, కలింగ్, కుమైఔల్ నంజైని, కల్‌పెన్, అజీజ్ అన్సారీ, బెలా బజ్రియా, రాధికా జోన్స్, జోసెఫ్ పటేల్, శ్రుతి గంగూలీ, అనితా చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

## 'మీటర్' నుంచి లిరికల్ సాంగ్ రెడీ

హీరోగా ప్రత్యేక టాలెంట్‌ను సంతరించుకున్నారు కిరణ్ అబ్బవరం.. ఇటీవల వినరోభాగ్యము విష్ణుకథ తో విజయం అందుకున్నారు.. ఇపుడు హీరోగా చేసుత్న్న పక్కామాస్ మూవీ మీటర్.. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి, హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రం ప్రమోషన్స్ వేగాన్ని పెంచారు.. టీజర్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈచిత్రంలోని చమక్ చమక్ పోరి అనే మాస్ లిరికల్ పాటను తొలి లిరికల్ సాంగ్‌గా ఈనెల 15న విడుదల చేస్తున్నారు. . ఈ



పాటలో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ అతుల్య రవి మాస్ డ్యాన్స్‌ను చూడబోతున్నారు. సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మిస్తున్న మాస్‌ఎంటర్‌టైనర్ అన్నారు. ఆయనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ దర్శకుడు ఈచిత్రాన్ని తీర్చిదిద్దారన్నారు.ఈచిత్రంలో కిరణ్ అబ్బవరం పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా నటిస్తున్నారు.

## గీత్ ఆనంద్..'గేమ్ ఆన్'



గీత్ ఆనంద్, నేహాసోలంకి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం గేమ్ స్టార్ట్.. కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మిస్తున్నారు. రిచో రిచ్ అనే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నిర్మాత మాట్లాడుతూ, టీజర్‌కు ఇప్పటికే మంచి స్పందన వచ్చిందన్నారు. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని ఎంకరేజ్ చేస్తారన్నారు.. అందరూ ఎంతోకష్టపడి టీం వర్క్‌చేశారన్నారు. ఇన్‌టెన్స్ క్యారెక్టర్స్ మధ్య జరిగే ఎమోషనల్ జర్నీ మూవీ అన్నారు. హీరో ఒక లూజర్‌గా తన లైఫ్‌లో మిగిలిపోతున్న టైమ్‌లో తన లైఫ్‌లో ఒక గేమ్ స్టార్ట్ అవుతుంది. తనని ఆ గేమ్ ఏ లెవల్‌కు తీసుకెళుతుందనేది కథ అన్నారు. ఈసినిమాచూసిన ప్రతిఒక్కరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు, నటీనటులు, టెక్నీషియన్లు చాలా చక్కగా సపోర్ట్‌చేశారన్నారు. త్వరలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు.. దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ, రొటీన్ సినిమాలకు భిన్నంగా ఉంటుందన్నారు. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్, అన్నిరకాల ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయన్నారు.

## సహజంగా, అందంగా, ఆకట్టుకునేలా..

యువ హీరో నాగశౌర్య, దర్శకుడుశ్రీనివాస్ అవసరాల కాంబినేషన్‌లో హ్యాట్రిక్ ఫిల్మ్‌గా రాబోతున్న చిత్రం పలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి, పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తోంది.. ఈచిత్రంలో మాళవికనాయర్ హీరోయిన్.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. ఈచిత్రం ఈనెల 17న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు యువహీరో అడివి శేష్, ప్రముఖ నిర్మాతలు అశ్వనీదత్, సునీల్ నారంగ్, రవిశంకర్, దామోదర ప్రసాద్, కోన వెంకట్, దర్శకుడు బాబీ కొల్లి, మారుతి, నందినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అడివి శేష్ మాట్లాడుతూ, ట్రైలర్ చూస్తుంటా సినిమాపై ఆసక్తి




పెరుగుతోందన్నారు. హీరోహీరోయిన్ల జోడీ బాగుందన్నారు. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అశ్వనీదత్‌మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా సూపర్‌హిట్ అవుతుందన్నారు..కల్యాణ్‌మాలిక్ సహా టీంకు అభినందనలు అని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీని వాస్ అవసరాల మాట్లాడారు. నాగశౌర్య అద్భుతమైన నటుడు అనిఅన్నారు..1960 నాటి నాకిష్టమైన పాటను ఇందులోరీమిక్స్ చేశామన్నారు..టీం అందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరో నాగశౌర్య మాట్లాడుతూ,అతిథులుగా వచ్చిన వారంతా నాకు కుటుంబ సభ్యులు లాంటి వారని, వారి ఆశీస్సులు ఎపుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సినిమాతో ప్రేక్షకుల మనస్సులో కుర్చీలు వేసుకుని కూర్చుంటామని, దీని తర్వాత 10,15 ఫ్లాపులు వచ్చినా మమ్మల్ని క్షమిస్తారని, అంత మంచి సినిమా అన్నారు. హీరోయిన్ మాళవిక నాయర్, చిత్ర నిర్మాత దాసరి పద్మజ, సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్, కోన వెంకట్, దర్శకుడు బాబీకొల్లి ప్రముఖ

## 'అరి' మూవీ ట్రైలర్ విడుదల




ఆర్‌ఏరెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి నిర్మిస్తున్న సినిమా అరి.. పేపర్‌బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. టైటిల్ బాగా నచ్చిందన్నారు. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. అందరూ తెలిసిన నటులే ఉన్నారని, మంచి ప్యాండింగ్ కన్పిస్తోందన్నారు. రీసెంట్‌గా మంగ్లీ పాడిన పాట బాగా నచ్చిందన్నారు.. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.ఇలాంటి కథలు చేయాలంటే ధైర్యం ఉండాలని, నిర్మాతలకు ఇది తొలి ప్రయత్నమైనా వారిని మెచ్చుకోవలాన్నారు. కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన శిశూ మారంరెడ్డి, దర్శకుడు జయశంకర్ తదితరులు మాట్లాడారు.ఇప్పటికే ఈచిత్రం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.

## 'దసరా' రోల్ కోస్టర్ రైడ్ లాంటి మూవీ: దీక్షిత్ శెట్టి

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా మూవీ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తుననఆనరు. ఈచిత్రం ఈనెల 30 విడుదల




కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రాబోతోంది. ఈసందర్భంగా నటుడు దీక్షిత్‌శెట్టి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే... మీట్ క్యూట్ వెబ్‌సిరీస్‌లో చేవాను.. దసరాలో ఈ పాత్రకు ఆడిషన్ జరిగినపుడు మీట్ క్యూట్‌లో పనిచేసిన కో డైరెక్టర్ వినయ్ ఈ పాత్రకు నన్ను రిఫర్ చేశారు. అక్కడ నుంచి జర్నీ మొదలైంది.. ఇందులో నా పాత్ర పేరు సూరి.. క్లోజ్ ఫ్రెండ్ క్యారెక్టర్ సినిమా అంతా ఉంటుంది.. చాలా కీలకమైన పాత్ర. .రోల్ కోస్టర్ రైడ్ లాంటి సినిమా దసరా.. మంచి కంటెంట్‌తో అన్ని ఎలిమెంట్స్ మిక్స్ చేసిన అద్భుతమైన ఎంటర్‌టైనర్. దసరా ఆలాంటి పాన్‌ఇండియా మూవీలో భాగం కావటం చాలా గొప్పగా , ఆనందంగా ఉంది.. ఈసిఇమా రావటమే ఒక సక్సెస్‌గా భావిస్తున్నాను.. ఒక సినిమాలో పని చూసి మరో మూడు సినిమాల్లో అవకాశం రావటమే అసలైన వజియమని మీట్ క్యూట్ ప్రెస్‌మీట్‌లో చెప్పాను. నా వరకూ దసరా ఆల్‌రెడీ ఒక పెద్ద విజయం.. ఈచిత్రంలో తెలంగాణ యాస, బాడీ లాంగ్వేజ్ ,నడవడిక చాలా విషయాలు నేర్చుకున్నాను. అంతేకాదు చాలా ఎంజాయ్ చేశాను. ఈచిత్ర దర్శకుడికి ఒక స్ట్రక్చర్ ఉంది.. తనకు ఎలా కావాలో ఫుల్ క్లారిటీ ఉంది. ఆయన అనుకున్న పాత్రను ఆయన కోరుకున్నట్టు చేయటం వల్లే దృష్టిపెట్టాను. నాని గారితో దాదాపు 10 నెలలపాటు ప్రయాణం చేశాను. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నాను. నానిగారు ఆల్‌రెడీ నాచురల్‌స్టార్.. చాలా సహజంగా పెర్ఫార్మ్ చేస్తారు. క్రమశిక్షణగల స్టార్ ఆయన. పాటలన్నీ సూపర్‌హిట్ అయ్యాయి.. దీనికి కారణం సంతోష్ నారాయణ్., దర్శకుడు శ్రీకాంత్ ఓదెల.. ఇపుడు సినిమాలకు భాషతో అడ్డంకులులేవు..

# నేటి నుంచి రెండోవిడత పార్లమెంటు

## అస్త్రశస్త్రాలతో విపక్షాలు సిద్ధం

### ఆర్థిక బిల్లు ఆమోదంపై అధికార పక్షం ఫోకస్

**న్యూఢిల్లీ, మార్చి 12:** పార్లమెంటు రెండోవిడత బడ్జెట్‌సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఫైనాన్స్ బిల్లును ఆమోదింపచేసుకోవడం అధికారపక్షం ప్రధాన లక్ష్యంగా ఉంటే ప్రతిపక్షం మాత్రం బిజెపి రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తుసంస్థలను ప్రయోగించడంపై భారీ ఎత్తున నిలదీయాలనినిర్ణయించాయి. అలాగే ఆదానిగ్రూప్‌పై ఏం చర్యలు తీసుకుంటున్నారని కూడా ప్రభుత్వాన్ని నిలదీయాలని న్ణియించాయి. విపక్ష పార్టీలన్నీ కూడా సోమవారం ఉదయం సమావేశం అయి పార్లమెంటు ఉభయ సభల్లో వారు అనుసరించే వ్యూహం పట్ల అవగాహనకు రానున్నారు. అంతేకాకుండా హిండెన్‌బర్గ్ ఆదాని అంశానికి సంబంధించి బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాని నిలదీయాలనినిర్ణయించారు. కాంగ్రెస్ నాయకుడు కె సురేష్ మాట్లాడుతూ తమ పార్టీ ఆదాని హిండెన్‌బర్గ్ కుంభకోణంలో ప్రభుత్వంనుంచి సమాధానాలు రాబట్టేందుకు డిమాండ్‌చేస్తుందని ప్రభుత్వం మౌనం వీడి వివరణ ఇచ్చేంతవరకూ పట్టుబడుతూనే ఉంటామని తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష అయిన కాంగ్రెస్ ఈ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణ చేయించాలని పట్టుబడుతోంది. అలాగే విపక్షాలు మొత్తం ఏకమై ఇటీవల దేశవ్యాప్తంగా సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు కేవలం విపక్ష నాయకులనే టార్గెట్‌చేస్తూ చేయడంపై నిలదీయాలనినిర్ణయించాయి. అంతేకాకుండా కొన్ని



కేసుల్లో అరెస్టులుచేయడంపైనా ప్రభుత్వంపై ఒత్తిడిపెంచాలనినిర్ణయించాయి. బిజెపి రాజకీయ ప్రత్యర్థులపైనే దాడులకు పూనుకోవడం పట్ల కక్షపూరిత రాజకీయాలకు బిజెపి పాల్పడుతోందని వారంతా విమర్శలు గుప్పించారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ఆర్థికబిల్లును ఆమోదింపచేసుకోవడమే తమ ప్రథమ లక్ష్యమని వెల్లడించారు. అలాగేరైల్వేలు, పంచాయతీరాజ్, పర్యాటకశాఖ, సాంస్కృతికశాఖ, ఆరోగ్యశాఖలనుంచి అందిన గ్రాంట్లపైనా చర్చలు ఉంటాయి. చర్చలు జరిగినా లేకపోయినా వీటన్నింటినీ ఓటింగ్‌పెట్టి ఆమోదించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఫైనాన్స్‌బిల్లు ఆమోదం పొందుతుందని అన్నారు. ఆ తర్వాతనే ప్రతిపక్షం డిమాండ్లను పరిశీలిస్తామన్నారు. జనవరి 31వ తేదీ న్రపారంభించిన బడ్జెట్‌సమావేశాలు ఏప్రిల్ ఆరవతేదీతో ముగుస్తాయి. నెలరోజులపాటు విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలుప్రారంభం అవుతున్నాయి. సోమవారం పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుబంధ గ్రాండ్ల డిమాండ్‌నుప్రవేశపెడతారు. జమ్ముకాశ్మీరఖకేంద్రపాలిత ప్రాంత బడ్జెట్‌ను కూడా ఆమె లోక్‌సభలో ప్రవేశపెడతారు. జమ్ముకాశ్మీర్‌ప్రస్తుతం కేంద్రం పాలనలో ఉన్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ ప్రధానిమోడీ ప్రజాస్వామ్య వ్యవస్థనను ఖూనీ చేసేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ఆరోపించారు. బీహార్ డిప్యూటిసిఎం తేజస్వి కుటుంబంపై ఇడి, సిబిఐ దాడులను ఆయన ఖండించారు. సమాజ్‌వాదిపార్టీ, వామపక్షాలు, డిఎంకెవంటి పార్టీలు కూడా దర్యాప్తుసంస్థలను వినియోగించడంపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నాయి. ఎల్ఐసి, ఎస్‌బిఐల సమస్యాత్మక విధానాలపై టిఎంసి పార్లమెంటులో లేవనెత్తనుంది. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం పెరుగుదల, కేంద్ర దర్యాప్తుసంస్థల దుర్వినియోగం వంటి వాటిపైనే ప్రస్తావించనున్నట్లు రాజ్యసభ నేత డెరెక్‌ఒబ్రెయిన్ పేర్కొన్నారు. ఎంఎన్‌రేగా వంటి ఉపాధి హామీ పథకాలను నిధులు వెనక్కితీసుకోవడంపైనా పార్లమెంటులో డిమాండ్‌చేస్తామని అన్నారు. ఇక ఆదాని హిండెన్‌బర్గ్ వివాదంపై జెపిసి దర్యాప్తునకు ఆదేశించాలని ఆయన కోరారు. చైనా సరిహద్దు వివాదం, ధరల పెరుగుదల, నిరుద్యోగంపై విపక్షాలన్నీ ఏకమై అధికార పక్షాన్ని నిలదీయాలని నిర్ణయించాయి.

## గూఢచారి పావురానికి డిఎన్ఎ పరీక్ష



**కటక్, మార్చి 12:** ఒడిషాలోని జగత్ సింగ్ పూర్ జిల్లాలో లభించిన గూఢచారి పావురం ఎక్కడి నుంచి వచ్చిందనేది తెలుసుకునేందుకు పోలీస్ కమ్యూనికేషన్ విభాగం దర్యాప్తు జరుపుతోంది. డిఎన్ఎ పరీక్ష ద్వారా అది ఏ దేశం నుంచి వచ్చి ఉంటుందో నిర్ధారించేందుకు యత్నిస్తున్నారు. పావురానికి అమర్చిన కెమెరా, మెమొరీ చిప్‌పై ఇప్పటికే భువనేశ్వర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో దర్యాప్తు కొనసాగుతోంది. పావురం రెక్కలపై విదేశీ భాషలో రాసి ఉన్న అక్షరాలపైనా దర్యాప్తు చేస్తున్నారు. పావురం పొడవు, శరీర ఆకృతిని పరిశీలిస్తే అది ఏ ప్రాంతానికి చెందిందో తెలుస్తుందని పోలీస్ పావురాల విభాగం మాజీ అధికారులు చెబుతున్నారు. ఇది శిక్షణ పొందిన పావురమని అనుమానిస్తు న్నారు. అలాంటివి వివరాలు సేకరించిన తర్వాత యజమాని దగ్గరికి వెళ్తాయి. అయితే, ఇది కొత్తగా శిక్షణ పొందినది కావడంవల్ల తిరిగి వెళ్లే దారి మరిచిపోయి సముద్రప్రాంతంలో తిరుగుతూ మత్స్యకారుల చేతికి చిక్కింది.

## పంజాబ్‌లో 813 తుపాకుల లైసెన్స్ రద్దు



**చండీగఢ్, మార్చి 12:** పంజాబ్‌లో తుపాకీ సంస్కృతి కట్టడికి భగవంత్‌సింగ్‌మాన్ నేతృ త్వంలోని ఆప్ ప్రభుత్వం చర్య లు చేపట్టింది. రాష్ట్రంలో 813 తుపాకుల లైసెన్స్‌ను రద్దు చేసింది. లూధియానా రూరల్‌లో 87, షహీద్ భగత్‌సింగ్ నగర్‌లో 48, గురుదాస్‌పూర్‌లో 10, ఫరీద్‌కోట్‌లో 84, పఠాన్‌కోట్‌లో 199, హోషియార్‌పూర్‌లో 47, కపుర్తలాలో 6, ఎస్ఎఎస్ నగర్‌లో 235, సంగ్రూర్‌లో 16, అమృత్‌సర్ కమిషనరేట్ పరిధిలో 27, ఇతర జిల్లాల నుంచి 11 తుపాకుల లైసెన్సులను ప్రభుత్వం రద్దు చేసింది. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వంఅధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు 2000కుపైగా తుపా కుల లైసెన్సులను రద్దు చేసింది. తుపాకుల లైసెన్సుల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. బహిరంగప్రదేశాల్లో తుపాకులను ప్రదర్శించడాన్ని నిషేధం విధించింది. పంజాబ్‌లో 3,73,053 ఆయుధాలకు లైసెన్సు లున్నాయి. పంజాబీసింగర్ సిద్ధు మూసేవాలాను గతేడాది దుండగులు పట్టపగలే కాల్చి చంపిన తర్వాత గన్‌కల్చర్‌పై చర్చజరిగింది. సిద్ధు కూడా గన్‌కల్చర్‌ను ప్రోత్స హించినట్లు ఆరోపణలున్నాయి. అతడి వీడియోల్లో ఆయుధాలు పట్టుకున్న సీన్స్ వైరల్ అయ్యాయి.

## ఆకూస్ ఒప్పందం ఖరారుకు ముగ్గురు అగ్రనేతల భేటీ



శాండియాగోలో బైడెన్,సునాక్,అల్బనీస్‌ల చర్చలు

**శాండియాగో(అమెరికా), మార్చి 12:** అణుఇంధన ఆధారిత జలాంతర్గాముల సరఫరాకు సంబంధించిన మూడు అగ్రరాజ్యాలు చర్చలు జరిపేందుకు అధినేతలు భేటీ అవుతున్నారు. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లు ముగ్గురు కలిసి దక్షిణ కాలిఫోర్నియా నగరం శాండియాగోలో భేటీ అవుతున్నారు. ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో చైనా దూకుడును కట్టడిచేసేందుకు ఇప్పటికే క్వాడ్ దేశాల కూటమి పనిచేస్తోంది. వీటిలో అదనంగా ఇపుడు బ్రిటన్‌కూడా వచ్చి చేరనుందని తెలిసింది. ఇప్పటికే ఆస్ట్రేలియా చైనా చొరబాట్లను ఆర్థిక దోపిడీ, నిర్బంధంగా అభివృద్ధిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా బ్రిటన్ దేశాలు మరెమ్మక్కుగా చైనా దూకుడును కట్టడి చేసేందుకు ఆస్ట్రేలియాకు అన్నివిధాలుగా అండగా నిలవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. బ్రిటన్‌ప్రధాని రిషి సునక్ మాట్లాడుతూ ఆకూస్ ఒప్పందం పూర్తయితే అణుశక్తి ఆధారిత జలాంతర్గాములను ఆస్ట్రేలియాకు సరఫరాచేసేందుకు వీలవుతుంది. ఈ భాగస్వామ్యం 2021 సెప్టెంబరులో ప్రకటించారు. దీనిపై రిషిసునక్ కొత్తగా ఇపుడు అగ్రరాజ్యాధినేతలతో భేటీ అవుతుండటం మరింతగా చర్చనీయాంశం అయింది. మా మిత్రులకు రక్షణ, భద్రత, కొత్త టెక్నాలజీ, ఆర్థిక ప్రయోజనాలనను కల్పించే లక్ష్యంతోనే ఈ చర్చలుజరుగుతున్నట్లు తెలిపారు. రిషిసునక్ ఈనెల 12,13 తేదీల్లో ఆసీస్‌ప్రధాని ఆంథోని అల్బనీస్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లతో సమావేశం అవుతారు. ఇటీవలే అల్బనీస్ భారత పర్యటనను సైతం ముగించుకున్నారు. అక్కడినుంచి నేరుగా అమెరికాకు వెళ్లారు. ఆస్ట్రేలియా నేవీ చీఫ్ మార్క్ హామ్మండ్‌కూడా ఆయనతో ఉన్నారు. అంతేకాకుండా జోబైడెన్ కూడా శాంటియాగోకు సోమవారం బయలుదేరి వెళతారని, అక్కడే అల్బనీస్, సునక్‌లతో ద్వైపాక్షిక చర్చలుజరుపుతారని శ్వేతసౌధం కూడాప్రకటించింది. అంతేకాకుండా ఆకూస్ ఒప్పందం భారతు ఆయుధికగా చర్చలుజరుగుతాయని ప్రకటించింది. ఇప్పటివరకూ ప్రపంచంలో కేవలం ఆరుదేశాలు మాత్రమే అణుఇంధన ఆధారిత జలాంతర్గాములున్నాయి. భారత్, అమెరికా, యుకె, ఫ్రాన్స్, రష్యా, చైనాలకు ఉన్నాయి. ఆస్ట్రేలియాకు ఇప్పటివరకూ ఆరు డీజిల్ ఆధారిత కాలిన్స్‌క్లాస్ జలాంతర్గాములు పనిచేస్తున్నాయి. ఒకసారి ఆకూస్ ఒప్పందం పూర్తి అయితే అణుఇంధన ఆధారిత జలాంతర్గామి ఏడో సబ్‌మెరైన్ ఆస్ట్రేలియాకు అందుతుంది. అంతేకాకుండా ఆసీస్‌కూడా వచ్చే వర్జీనియా క్లాస్ జలాంతర్గాములను అమెరికానుంచి కొనుగోలుచేస్తోంది. 2030 నాటికి ఈ డీలీపూర్తవుతుంది. ఆకూస్‌పరిధిలోనే ఈ ఒప్పందం జరగు తున్నట్లు కథనం. అలాగే అమెరికాతోపాటు ఆస్ట్రేలియా బ్రిటన్‌తోకూడా కలిసి పనిచేస్తుందని అల్బనీస్‌ప్రకటించారు. కొత్తతరం జలాంతర్గాముల నిర్మాణానికి అమెరికా టెక్నాలజీని వినియోగించుకుంటామని, 2040 నాటికి ఈ జలాంతర్గాములు సిద్ధం అవుతాయని చెప్పారు. బ్రిటన్ తన విదేశాంగ విధానాలను సోమవారం స్పష్టంచేయనున్న తరుణంలోనే పశ్చిమ అమెరికా కోస్తాతీర నగరం శాండియాగో పర్యటనకు వెళ్లడం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. రష్యానుంచి ఎదురవుతున్న సమస్యలు, చైనా కమ్యూనిస్టుపార్టీ దూకుడు చర్యలు, హైబ్రిడ్ తరహాహెచ్చరికలు, ఆర్థికవ్యవస్థ,ఇంధన భద్రతకు ఎదురయ్యే ముప్పు వంటి వాటిపై రిషిసునక్ ఈ భేటీలో ప్రస్తావిస్తారని బ్రిటన్‌ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

## యుపి పట్టణాల్లో ఆస్తిపన్ను తగ్గింపు

### నీటిపన్ను పూర్తిగా రద్దు: ఆప్ హామీల కుమ్మరింత




**లక్నో, మార్చి 12:** ఉత్తరప్రదేశ్‌లో జరిగే పట్టణప్రాంత స్థానిక సంస్థల ఎన్నిక లకుగాను ఆమ్ ఆద్మీపార్టీ తన హామీలను కుమ్మరించింది. ఇంటిపన్నును తగ్గిం చడం, నీటిపనన్ను రద్దుచేయడం వంటి హామీలు వెల్లడించింది. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ పార్టీ ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. పార్టీ నినాదం కింద ఇంటిపన్ను సగం, నీటిపన్ను మాఫీ నినాదాన్ని వెలుగులోకి తెచ్చారు. మొత్తం 633 పట్టణప్రాంత స్థానాలకుగాను పార్టీ ప్రతి నియోజకవర్గంనుంచి పోటీచేస్తుందని వెల్లడించారు. ఇటీవలే ఇన్‌ఛార్జిగా సంజయ్‌సింగ్ ఉత్తరప్రదేశ్ పర్యటనకు వచ్చారు. ఆయన తన పర్యటనలో మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌గా మారిందని, కేంద్ర దర్యాప్తు స్థలను ప్రతిపక్షాలను టార్గెట్‌చేసేందుకు మోడీ ప్రభుత్వం భారీ ఎత్తున దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఒబిసిలకు రిజర్వేషన్లపై ఉత్తరప్రదేశ్ కేబినెట్ నివు ఇలా కమిటీ అందించిన నివేదికను ఆమోదించింది. దీనివల్ల ఇపు డు పట్టణప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒబిసిలకు స్థానాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. ఉత్తరప్రదేశ్‌నగరాలను స్వచ్ఛనగరాలుగా మార్చేందుకు తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని రాష్ట్రప్రజలను ఆప్ అభ్యర్థిస్తుందని, త్వరలోనే ప్రజల్లోకి వెళుతున్నట్లు ఆయన ప్రకటించారు.

## మూత్రపిండాల సమస్య వల్లే రాజకీయాలకు దూరమయ్యా

### ప్రముఖ సినీ నటుడు రజనీకాంత్

**చెన్నై, మార్చి 12** తనకు మూత్రపిండాల సమస్య ఉండటం వల్లే రాజకీయాలకు దూరమయ్యానని ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ వెల్లడించారు. చెన్నైలోని మ్యూజిక్ అకాడమీలో జరిగిన సేఫియన్స్ హెల్త్ ఫౌండేషన్ రజతోత్సవాల్లో




మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడితో కలిసి ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూత్రపిండాల సమస్యతో చికిత్స పొందుతున్నప్పుడే రాజకీయ ప్రవేశం చేయాలని అనుకున్నట్లు తెలిపారు. కానీ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనరాదని అప్పట్లో డాక్టర్ రాజన్ రవిచంద్రన్ సలహా ఇచ్చారన్నారు. కరోనా సమయంలో చికిత్స పొందుతున్నప్పుడు కూడా చాలా మంది తనకు ఇదే సలహా ఇచ్చారని వెల్లడించారు. బహిరంగ సభల్లోనూ పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని, అందువల్లే రాజకీయాల నుంచి వైదొలిగానని తెలిపారు. ఈ విషయాలన్నీ చెబితే తాను భయపడుతున్నానని అనుకుంటారని, అందుకే ఎక్కడా చెప్పలేదని వివరించారు. శరీరంలోని వ్యవస్థను చూస్తే ఆశ్చర్యం కలిగిస్తుందని, రక్తాన్ని మానవులెవరూ తయారు చేయలేరని అన్నారు. దేవుడున్నాడు అనేందుకు ఇదే నిదర్శనమని తెలిపారు. దేవుడు లేడు అనేవారు కనీసం ఒక బొట్టు రక్తాన్నైనా తయారుచేసి చూపించాలని సవాలు చేశారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావొద్దని రజనీకాంత్‌కు తాను హితవు పలికినట్లు గుర్తుచేశారు. ఆ సమయంలో తనను ఆయన అపార్థం చేసుకున్నారని తెలిపారు. యువత ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నారని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా పెద్దలు చొరవ చూపాలని హితవు పలికారు. కార్యక్రమంలో సేఫియన్స్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజన్ రవిచంద్రన్, ట్రస్టీ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## 80 యేళ్లు దాటితే ఇంటి నుంచే ఓటు

### కర్ణాటకలో తొలిసారిగా అమలు



**బెంగళూరు, మార్చి 12:** ఇంటి నుంచే ఓటు విధానాన్ని ఈ యేడాది జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి అమలు చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. ఆయన బెంగళూరులో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్‌కు అయిదు రోజులు ముందుగా వెలువరించే నోటిఫికేషన్‌ను అనుసరించే అర్హత ఉన్నవారు ఫార్మ్ 12డి ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గోప్యతను పాటిస్తూ వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామని ఆయన తెలిపారు. 80 ఏళ్లు పైబడినపనపటికీ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికి ప్రయత్నించాలని, సాధ్యంకాని పక్షంలోనే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రాజీవ్ కుమార్ సూచించారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియో తీస్తామని, విఎఫ్‌హెచ్ సౌకర్యం కల్పించిన చోట అన్ని రాజకీయ పార్టీలకు సమాచారమిస్తామని తెలిపారు. గతంలో విఎఫ్‌హెచ్ విధానాన్ని పలు ఉప ఎన్నికలతో పాటు గుజరాత్ ఎన్నికల్లోనూ ఎలక్షన్ కమిషన్ అమలు చేసింది. తొలిసారి ఓటు వేసే ఓటర్లతో పాటు వృద్ధులు, యువత, దివ్యాంగులు తమ ఓటును సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు రాజీవ్‌కుమార్ సూచించారు. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ముగియనున్న మే 24లోపే ఎన్నికలను నిర్వహిస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన వెల్లడించారు. కర్ణాటకలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాజీవ్ కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్‌గోయల్‌లు మూడు రోజులపాటు పర్యటించారు.

## మంచులో చిక్కుకున్న 900మంది పర్యాటకులు



**గ్యాంగ్‌టక్, మార్చి 12:** సిక్కింలో దాదాపు 900మంది పర్యాటకులు మంచులో చిక్కుకున్నారు. నాథులా, సోంగోలేక్ నుంచి సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్‌వైపు శనివారం సాయంత్రం బయలుదేరిన 89 వాహనాలు దట్టమైన మంచులో చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ సాయంతో వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అడ్డంకులను తొలగించడంతో ఇప్పటికే 15 వాహనాలు గ్యాంగ్‌టక్‌వైపు బయలుదేరాయని తెలిపారు. మిగతా వాహనాలు గ్యాంగ్‌టక్‌కు 42 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని తెలిపారు. కొందరు పర్యాటకులను సమీపంలోని శిబిరాలకు తీసుకెళ్తామని వెల్లడించారు. తూర్పు సిక్కిం ప్రాంతంలో భారీగా మంచు కురుస్తుండటంతో నాథులా, సోంగోలేక్ ప్రాంతాల సందర్శనకు పాసులు జారీ చేయడాన్ని అధికారులు నిలిపివేశారు.

## విమానంలో సిగరెట్ తాగిన ప్రయాణికుడు



### కాళ్లూ, చేతులూ కట్టేసి కూర్చోబెట్టిన సిబ్బంది

**ముంబయి, మార్చి 12:** లండన్ నుంచి ముంబయి వస్తున్న ఎయిరిండియా విమానంలో ప్రయాణికుడు సిగరెట్ తాగడం కలకలం రేపింది. అది గమనించి ప్రశ్నించిన సిబ్బందితో అతడు గొడవకు దిగాడు. దాంతో, అతడి కాళ్లూ, చేతులూ బంధించి సీటులో కూర్చోబెట్టారు. ఆ తర్వాత అతడిపై సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. రమాకాంత్(37) అనే వ్యక్తి ఇటీవల లండన్ నుంచి ముంబయికి ఎయిరిండియా విమానంలో ప్రయాణించాడు. అతడు విమానంలోని బాత్రూంలో స్మోకింగ్ చేస్తుండగా అలారమ్ మ్రోగింది. దాంతో, అప్రమత్తమైన సిబ్బంది బాత్రూందగ్గరికి వచ్చారు.వెంటనే అతని చేతిలో ఉన్న సిగరెట్ తీసేశారు.దాంతో, అరవడం మొదలుపెట్టిన అతడిని సీటు వద్దకు తీసుకెళ్లి కూర్చోబెట్టిసర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అతడు సిబ్బందిని లెక్కచేయకుండా విమానం డోర్ తెరిచేందుకు యత్నించాడు. అతడి చేష్టలతో భయభ్రాంతులకు గురైన ప్రయాణీకులు జోక్యం చేసుకున్నావినలేదు. దాంతో,అతని కాళ్లూ,చేతులూ కట్టేసి కుర్చీలోనే కూర్చునేలాచేశామని సిబ్బంది తెలిపారు.అతడు కుర్చీలోనూ తలను గట్టిగాతిప్పుతూ ఆగ్రహం వ్యక్తంచేశాడని సిబ్బంది పేర్కొన్నారు. విమానంముంబయి చేరుకున్న తర్వాత సిబ్బంది ఫిర్యాదుతో ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ అతడినిఅదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత అతనిపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనెల 10న ఈఘటన జరిగింది. ప్రస్తుతం, పోలీసులు అతని మానసికపరిస్థితి ఏమిటన్నది నిర్ధారించేందుకు ఆస్పత్రికి పంపించారు.అమెరికా పౌరసత్వంకలిగిన అతడు భారతసంతతి వ్యక్తిగా గుర్తించారు.

## ముంబయి సహకార బ్యాంకుపై ఎస్వీబి ఎఫెక్ట్

### ప్రచారం నమ్మవద్దని ముంబయి సహకారబ్యాంకు ట్వీట్లు




**న్యూఢిల్లీ, మార్చి 12:** అమెరికాలోని అతిపెద్ద బ్యాంకు సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలిన ప్రభావం భారత్‌లోని 116 ఏళ్ల ప్రాచీన సహకార బ్యాంకుపై చూపించింది. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం ప్రకంపనలు ఇపుడు భారత్ బ్యాంకుకు సైతం తాకాయని తెలుస్తోంది. సుమారు 13వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక సహకార బ్యాంకుపై ఈ ప్రభావం ఉండటమేమిటని ఆర్థికనిపుణులుసైతం ఆశ్చర్యపోతున్నారు. ముంబయి లోని ఎస్‌విసి సహకార బ్యాంకు ఇందుకు సంబంధించి ట్విట్టర్‌లో ఒక వివరణ ఇస్తూ తమ కీలక బ్యాంకు అమెరికా స్టార్టప్‌లకు ఇచ్చిన రుణాలకు తమకు సంబంధం లేదని వెల్లడించింది. సిలికాన్ వ్యాలీబ్యాంకుతో తమ ఎస్‌విసి బ్యాంకుకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది. ఎస్వీబి సిలికాన్ వ్యాలీ కాలిఫోర్నియాలో ఉందని గుర్తుచేస్తూ మా సభ్యులు, ఖాతా దారులు ఇతరులు మొత్తం ఎలాంటి ప్రచారాలను నమ్మవద్దని, బ్రాండ్ నేమ్‌ల ఆధారంగా కొంతమంది విషప్రచారం చేస్తున్నట్లు బ్యాంకు ట్వీట్ చేసింది. ఇలాంటిప్రచారంచేసేవారిపై న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించింది. ట్వీట్‌పై స్పందించిన జిప్ ఎలక్ట్రిక్ సిఇఒ ఆకాశ్‌గుప్తా మాట్లాడుతూ ఇక రానున్న ఎస్ఎల్బీ కావచ్చని అంటే సంజయ్ లీలా భన్సాలి కావచ్చని చమత్కరించారు. వాస్తవానికి ఎస్వీసీ బ్యాంకును 1906లో స్థాపించారు. అమెరికా కేంద్రంగా ఉన్న ఎస్వీబికి ఎలాంటి సంబంధంలేదు. కాలిఫోర్నియా బ్యాంకింగ్ రెగ్యులేటర్లు ఈ బ్యాంకును రెండురోజుల క్రితంనుంచి మూసివేసారు. హైటెక్‌సంస్థలకు రుణాలిచ్చే ఈపెద్దబ్యాంకు షేర్లు దిగజారడంతో కస్టమర్లు, డిపాజిటర్లు ఆందోళన వ్యక్తంచేసారు. వెంచర్‌క్యాపిటల్‌ఫైనాన్సింగ్‌లో అగ్రగామిగా ఉన్న ఎస్వీబి పతనం గ్లోబల్ మార్కెట్లను తాకింది. బ్యాంకులోని కస్టమర్ల డిపాజిట్లు సుమారు 175 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. ఇపుడు ఇవన్నీ కూడా ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌నియంత్రణలోకి వెళ్లాయి. సంస్థకూడా బీమా చేసిన డిపాజిట్లు అన్నింటికీ పూర్తిభద్రత ఉంటుందని వెల్లడించింది. కస్టమర్లు షేర్లు ఒక్కసారిగా కుప్పకూలడంతో డిపాజిట్లు విత్‌డ్రాచేసుకోవడం ప్రారంభించారు. దీనితో కంపెని సెక్యూరిటీ హోదాలను కూడా నగదీకరణ ప్రారంభించింది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు పెంపుదలతో సెక్యూరిటీల స్థాయికూడా దిగజారింది. వడ్డీరేట్లు ఆకస్మికంగాపెరగడంతో సెక్యూరిటీలపై ప్రభావంచూపించింది.

### భారత చరిత్రలో కీలకఘట్టం 'దండి సత్యాగ్రహం'

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఉప్పుసత్యాగ్రహం నిర్వహించడంద్వారా మహాత్మా గాంధీ లాంటి మహనీయులు ఆనాడు జరుగుతున్న అన్యాయాన్ని సమిష్టిగా వ్యతిరేకించి సఫలురయ్యారని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహం లేదా దండి మార్చ్ వార్షికోతన్సవం సందర్భంగా ప్రధాని మహాత్మాగాంధీ ఆనాడు యాత్రలో పాల్గొన్న అందరు నాయకులు ప్రతినిధులకు ఘననివాళి అర్పించారు. విభిన్న రూపాల్లో మనకు జరుగుతున్న అన్యాయాన్ని సమిష్టిగా ఎదుర్కొన్న పోరాటంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దండి మార్చ్ ఒక చరిత్రాత్మక ఘటనగా నిలిచిపోతుందన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సత్యాగ్రహిలు గాంధీ నేతృత్వంలో సాబర్మతి ఆశ్రమంనుంచి కోస్తాగ్రామం దండి వరకూ యాత్రను నిర్వహించారు. మార్చి 12నుంచి ఏప్రిల్ 15వ తేదీవరకూ నిర్వహించిన ఈయాత్రలో వేలాదిగా ప్రజలు, సంగ్రామ యోధులు పాల్గొన్నారు.

## స్వలింగ వివాహాలు భారతీయ కుటుంబ వ్యవస్థకు విరుద్ధం

**న్యూఢిల్లీ, మార్చి 12:** స్వలింగ వివాహాల విషయంలో సుప్రీంకోర్టు ముందు కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయం వెల్లడించింది. స్వలింగ వివాహాలు భారతీయ కుటుంబ వ్యవస్థకు విరుద్ధమని కేంద్రం స్పష్టం చేసింది. స్వలింగ సంపర్కులు కలిసి జీవించడం, లైంగిక సంబంధాలు కలిగి ఉండటం నేరం కానప్పటికీ, భార్యాభర్తల సంబంధానికి, భారతీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొంది. స్త్రీ, పురుషుల కలయిక ద్వారా జన్మించిన పిల్లలు..భవిష్యత్‌లో మరికొందరు పిల్లలకు తల్లిదండ్రులుగా మారుతారని..స్వలింగ సంపర్కం ద్వారా అది ఎలా సాధ్యమని ప్రశ్నించింది. స్వలింగ సంపర్క జంటలు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాలని కోర్టుకు సూచించింది. ఇటీవల కొందరు స్వలింగసంపర్క జంటలు తమ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు..కేంద్రం నుంచి వివరణ కోరింది. కేంద్రం తరఫున అఫిడవిట్‌ను ఆదివారం సుప్రీంకోర్టులో సమర్పించారు. ఎన్నో మతాలకు నిలయమైన భారత్‌లో..ఆయా మతాలవారీగా వివాహ చట్టాల్లో కొన్ని నిబం ధనలున్నాయి. స్వలింగ వివాహాలను గుర్తిస్తే..వాటిని కొందరు తమకు అనుకూలంగా మార్చుకొనే అవకా శమున్నదని కేంద్రం తన అఫిడవిట్‌లో తెలిపింది. స్త్రీ,పురుషులను ఒకటిగా చేయడమే వివాహం ముఖ్య ఉద్దేశమని, సామాజికంగా, సాంస్కృతికంగా,చట్టబద్ధంగా వివాహం అంతర్గత అర్థం ఇదేనని పేర్కొంది. కానీ, ఒకే లింగానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వివాహం చేసుకోవడం, దానికి చట్టబద్ధత కల్పించడం ద్వారా



### ఆ పిటిషన్లను తిరస్కరించండి: సుప్రీంకోర్టుకు కేంద్రం సూచన

ప్రజల నమ్మకాలకూ, ఆచార, వ్యవహారాలకూ భంగం కలుగుతుందని తెలిపింది. స్త్రీ,పురుష వివాహాల్లో భార్య, భర్త అనే బంధం ఉంటుంది. వారికి కలిగే పిల్లలతో తల్లి, తండ్రి అనే బంధం ఉంటుంది. ఇది కుటుంబ వ్యవస్థ. స్వలింగ సంపర్కుల విషయంలో ఆ విధమైన బంధానికి అవకాశంలేదని కేంద్రం సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. ఈ అంశంలో దాఖలైన పిటిషన్లపై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరపనున్నది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 525, ఇద్దరు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,90,492

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 525 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,90,492కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,56,093 మంది కోలుకోగా 3618 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,781కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,336కి చేరగా,79,89,426 మంది వరకు కోలుకున్నారు.1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,534కి చేరింది.అందులో 67,58,417 మంది కోలుకున్నారు.71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,719కి చేరింది.అందులో 40,33,926 మందికోలుకున్నారు.40,312మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,95,198కి చేరింది. అందులో 35,56,925 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి కేసులు

**జెనీవా, మార్చి 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో అయితే ఈ పెరుగుదల మరింత ఆందోళన కలిగిస్తోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.15 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.12 లక్షల మంది చనిపోయారు. మరో 40,323 మందిపరి స్థితి విషమించింది.రికవరీలు 65.44 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.69 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 20.22 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 24.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.49 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.15 లక్షలమంది చనిపోయారు. మరో 7531 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.34 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 21.47 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.38 లక్షలమందిచనిపోయారు. మరో 15,558 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13,51 లక్షలమందిచనిపోయారు. మరో 10,183 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.63కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,543 మందిపరిస్థితిమరింత విషమించిందని తెలుస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,64,186 మందిపరిస్థితి మరింత దయనీయంగా మారింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 26,221 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,572 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.

**68.15 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు**

**68.12 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు**

# కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి

### కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

### జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**సచివాలయం. మార్చి 12. ప్రభాతవార్త:** కాం ట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తూ కాలయాపన జరిగిందని, ఇప్పటికైనా కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఆలస్యం చేయకుండా వెంటనే క్రమబద్ధీకరించాలని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం విజయవాడలోని ఏపీ రెవిన్యూ అసోసియేషన్ భవన్‌లో అన్ని ప్రభుత్వ శాఖల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొప్పరాజు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు విషయాలపై ఇప్పటికే ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సీనియార్టీ ప్రాతిపదికన వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఆర్థికేతర అంశాలైన మహిళా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు లీవులు, ఇతర సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. 11వ పీఆర్సీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అధికారుల కమిటీ నిర్ణయించిన మేరకు వేతనాలు పెంచకపోగా కేవలం 23 శాతం పెంచడం బాధాకరమని, తక్షణమే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థ సేవలను విస్తృత పరిచి జిల్లా స్థాయిలో ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను అక్కడే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలన్ని వర్తింపజేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వయస్సుతో సంబంధం లేకుండా తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించడమైనదన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ అమరావతి చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరు పాల్గొని సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ సుమన్, సెక్రటరీ జనరల్ భానుజీరావు, అన్నీ జిల్లాల కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

## ఛైర్‌పర్సన్‌గా తన్నీరు సుధారాణి ఎన్నిక



ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన తన్నీరు సుధారాణికి నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి, త్రిసభ్య కమిటి ఛైర్మన్ శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపిపిఎస్ఏ) ఛైర్‌పర్సన్‌గా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తన్నీరు సుధారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూజివీడు త్రివిధ స్కూల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా, జిల్లాలవారీ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. జగ్గయ్యపేట విజన్ విద్యాసంస్థల అధినేత్రి తన్నీరు సుధారాణి ఉమ్మడి జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికకాగా ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవటంపట్ల కృతజ్ఞతలు తెలిపారు. కాగా సమావేశంలో ఉమ్మడి జిల్లాల ఛైర్మన్ గొల్లపూడి మోహనరావు, కార్యదర్శి కుమార్, గౌరవ సలహాదారు ప్రవీణ్, ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు భార్గవరాజు, జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు కె భరద్వాజ్ పలు విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఐఎస్‌ఎఫ్ మరింత బలోపేతానికి చర్యలు

### ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని ఉక్కుపాదంతో అంతం చేస్తాం

### 54వ రైజింగ్‌డే వేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### అలరించిన పెరేడ్.. సిఐఎస్‌ఎఫ్ జవాన్ల సాహస విన్యాసాలు

**హైదరాబాద్, (శామీర్‌పేట్) మార్చి 12, ప్రభాతవార్త:** కేంద్ర పారామిలటరీ బలగంలో కీలకమైన కేంద్ర పారిశ్రామిక భద్రతా బలగం (సిఐఎస్ఎఫ్)ను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇదే సమయంలో ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని ఉక్కుపాదంతో అంతం చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే పదేళ్ల అంతా డిజిటల్ యుగంగా వుండబోతున్న తరుణంలో ప్రభుత్వరంగ సంస్థల భద్రతలో కీలకంగా వుండే సిఐఎస్ఎఫ్‌ను టెక్నాలజీపరంగా మరింతగా ఆధునీకరిస్తామని ఆయన



చెప్పారు. నగర శివార్లలో హకీంపేట్‌లోని నిసా అకాడమిలో ఆదివారం ఉదయం జరిగిన సిఐఎస్ఎఫ్ 54వ రైజింగ్ డే వేడుకలకు అమిత్‌షా ముఖ్య అతిథిగా విచ్చేస్ సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రతీయేటా మార్చి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఈ వేడుకలు తొలిసారిగా మరోచోట జరగడంపై అమిత్‌షా మాట్లాడుతూ మార్పులో భాగంగా హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 1969లో కేవలం మూడు వేల మందితో ఏర్పాటైన ఈ విభాగం నేడు లక్షా 70 వేల మంది బలగంతో అతిపెద్ద పారా మిలటరీ బలగంగా వుంటూ కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వరంగ సంస్థలు, విమానాశ్రయాల భద్రతను పర్యవేక్షిస్తున్నాయని ఆయన తెలిపారు. సిఐఎస్ఎఫ్ విభాగం ఆషామాషీ విభాగం కాదని దేశాభివృద్ధిలో భాగంగా వున్న ప్రభుత్వంరంగ సంస్థల భద్రతకు ప్రాణాలు సైతం అర్పిస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే సిఐఎస్ఎఫ్‌ను రాబోయే కాలంలో మరింత బలోపేతం చేయడంతోపాటు టెక్నాలజీపరంగా మరింత ఆధునీకరిస్తామని, అధునాతన డ్రోన్ టెక్నాలజీని సమకూరుస్తామని అమిత్‌షా తెలిపారు. దేశంలో అంతర్గత భద్రతలో పారామిలటరీ బలగాలు కీలక పాత్ర వహిస్తుండ గా ఇందులో సిఐఎస్ఎఫ్ కూడా ముఖ్య భూమిక వహిస్తుందని ఆయన వెల్లడించారు. సిఐఎస్ఎఫ్‌కు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు వుందని, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన తెలిపారు. దేశం యావత్తూ సిఐఎస్ఎఫ్ సేవలను చూసి గర్వపడుతుందని అమిత్‌షా చెప్పారు. దేశ ఆర్థిక పురోగమనంలో సిఐఎస్ఎఫ్ పాత్ర ఎంతగానో వుందని ఆయన కొనియాడారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం విషయంలో గడచిన తొమ్మిదేళ్లుగా తమ సర్కారు అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పు వుండబోదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. దేశవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా అణచివేస్తామని ఆయన అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ఈ సందర్భంగా అమిత్‌షా తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థల పీచమణచడంలో భద్రతా బలగాలు సఫలం అయ్యాయని, ఇందుకు అక్కడ అనుసరిస్తున్న కఠినమైన విధానాలు ఒక కారణంగా ఆయన తెలిపారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వం రాజీపడే సమస్యేలేదని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో దేశ అంతర్గత భద్రత విషయంలోనూ రాజీ పడబోమని ఆయన తెలిపారు. సిఐఎస్ఎఫ్ డిజి శీల్‌వర్ధన్‌సింగ్ మాట్లాడుతూ ఒకప్పుడు చిన్నపాటి యూనిట్‌గా వున్న సిఐఎస్ఎఫ్ నేడు అతిపెద్ద పారా మిలటరీ బలగంగా రూపొందిందని అన్నారు. ఇందుకు సిఐఎస్ఎఫ్‌లోని అన్నిస్థాయిల్లో వున్న అధికారులు, సిబ్బంది అందించిన సహకారం ముఖ్యమని ఆయన తెలిపారు. తమకు అప్పగించిన విధుల్లో సిఐఎస్ఎఫ్ బలగాలు ఏనాడు రాజీ పడకుండా పనిచేశాయని, ఇది నేటికీ కొనసాగుతోందని ఆయన తెలిపారు. కాగా సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే సందర్భంగా హకీంపేట్‌లో ఆ బలగం సిబ్బంది నిర్వహించిన కవాతు ఆహూతులను అలరించడంతోపాటు అందరిని అలరించింది. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది నిర్వహించిన సాహస విన్యాసాలు కూడా ఆకట్టుకుంది. జాగిలాలతో కలిసి సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేబట్టే ప్రత్యేక ఆపరేషన్ ఎలా వుంటుందో... చూపించిన తీరు అబ్బురపరిచింది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపైనా ఈ విభాగం సిబ్బంది నిర్వహించిన సాహస విన్యాసం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, డిజిపి అంజనీకుమార్ సహా సిఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

### - రామకుప్పం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతపురం రేంజ్ డిఐజి

**చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:** రామకుప్పం మండలం అటవీ ప్రాంతంలో రాష్ట్ర సరిహద్దులో వుండటంతో ఇక్కడ జరిగే అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా వుంచి అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశించారు. రామకుప్పం పోలీస్ స్టేషన్‌ను ఆదివారం అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, స్టేషన్ కేసు డైరీ, విలేజ్ రోస్టర్, క్రైమ్ రికార్డు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ రామకుప్పం మండల పరిధిలో ఎక్కువ శాతం అటవీ ప్రాంతం వుండటంతో ఇక్కడ స్మగ్లింగ్‌కు అవకాశం వుందని దీనిపై గట్టి నిఘా వుంచాలని పోలీసులను ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, బాడీలీ ఆఫెన్స్‌పై విలేజ్ పోలీసు అధికారులు, మహిళా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ఈ సందర్భంగా ఆయన రామకుప్పం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి పోలింగ్ పక్కా నిర్వహణకు చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, పలమనేరు రూరల్ ఇన్స్‌పెక్టర్ రియాజ్ అహ్మద్‌లు పాల్గొన్నారు.



# ఇడి పబ్లిక్ ప్రాసిక్యూటర్ నితేశ్‌రాణా రాజీనామా

### ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసులో స్పెషల్ పిపిగా రాణా

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్న నితేశ్‌రాణా తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేస్తున్నానని తెలిపారు. 2015 నుంచి ఇడికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నితేశ్ పని చేశారు. కేంద్ర మాజీమంత్రి చిదంబరం, కాంగ్రెస్ నేత డికె శివకుమార్, ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్, టిఎంసి నేత అభిషేక్ బెనర్జీ కేసులలోనూ ఇడి తరఫున నితేశ్ వాదించారు. లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు హాఫీజ్ సయీద్. సయ్యద్ సలావుద్దీన్‌లాంటివారి కేసుల్లోనూ నితేశ్ ఇడి తరఫున పని చేశారు. ఎయిర్ ఇండియా స్కాం, విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీ కేసుల్లోనూ నితేశ్ ఇడి తరఫున పని చేశారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ లీగల్ పవర్ లిస్ట్ ఆఫ్ 2020లో నితేశ్‌కు చోటు దక్కింది. ఇడి తరఫున యుకె కోర్టులోనూ మనీలాండరింగ్ కేసుల్లో నితేశ్ వాదించారు.

# ఓటర్లకు భారీగా డబ్బు పంపిణీ

### అందరి దృష్టి ఉపాధ్యాయ స్థానాలపైనే

### పోలింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ

**కడప, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో :** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండు ఉపాధ్యాయ, మూడు పట్టభద్రుల శాసన మండలి స్థానాలకు సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యంగా రాయలసీమ ఉమ్మడి జిల్లాలో జరిగే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. సీమలో జరిగే ఎన్నికలు కావడంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికి సవాల్‌గా మారాయి. గత సార్వత్రిక శాసన సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి ఏకపక్ష ఫలితాలను ఇచ్చాయి. దీంతో ఈ ఎన్నికల్లో కూడా విజయకేతనం ఎగురవేసి ప్రజల్లో ప్రభుత్వానికి ఆదరణ తగ్గలేదని నిరూపించాలని వైసిపి నేతలు తీవ్రంగా ప్రయతి న్నస్తున్నారు. ఇప్పటికే ఆ పార్టీ మద్దతు దారుల విజయం కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు జోరుగా ప్రచారం చేయడంతో పాటు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు చేయని ప్రయత్నం లేదు. ప్రచారం నుంచి పోలింగ్ దాకా ఒక ఎత్తు అయితే పోలింగ్ రోజు పోల్ మేనేజ్‌మెంట్ ఇందుకు భిన్నంగా ఉంటుంది. ఎ ఎన్నికల్లో అయినా అధికార పార్టీకి పోలింగ్ రోజు కొన్ని అనుకూల పరిస్థితులు ఉండడం సహజం. అందువల్ల నేడు జరిగే పోలింగ్‌పై ఆ పార్టీ నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. పశ్చిమ రాయలసీమ (కడప, కర్నూలు, అనంతపురం) ఉపాధ్యాయ స్థానానికి వైసిపి తరపున కడపకు చెందిన యం.వి. రామచంద్రారెడ్డి పోటీ చేస్తుండగా, పిడిఎఫ్ (ప్రోగ్రేసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) తరపున సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి భరిలో ఉండగా స్వతంత్ర్య అభ్యర్థిగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి రెండవ సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మరికొంత పోటీలో ఉన్నప్పటికి త్రిముఖ పోరు నెలకొంది. మొదట్లో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డికి తెలుగుదేశం పార్టీ మద్దతునిచ్చింది. అయితే వామపక్ష పార్టీతో కుదిరిన అవగాహన కారణంగా పిడిఎఫ్ అభ్యర్థులకు తెలుగుదేశం తమ మద్దతు ప్రకటించింది. అదే విధంగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ స్థానం నుంచి అధికార పార్టీ మద్దతుతో చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉండగా పిడిఎఫ్ భలపరుస్తున్న బాబు రెడ్డికి టిడిపి మద్దతునిస్తోంది. స్వతంత్ర్య అభ్యర్థి రమణారెడ్డికి మొదట్లో టిడిపి మద్దతు నివ్వగా మారిన రాజకీయ సమీకరణలో భాగంగా పిడిఎఫ్ అభ్యర్థికి మద్దతు నిస్తున్నారు. ఇక్కడ మాత్రం వైసిపి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్యే పోటీ నువ్వా.. నేనా.. అన్నట్లుగా ఉంది. తూర్పు టీచర్స్ నియోజకవర్గ పరిధిలో 27,694 మంది ఓటర్లు ఉన్నారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పరిధిలో 28,146 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 19,412 మంది ప్రభుత్వ ఉద్యోగులు కాగా 8,714 మంది ప్రైవేటు పాఠశాలల ఉద్యోగులు ఉన్నారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డి పోటీలో ఉండగా నాగరాజును పిడిఎఫ్, తెలుగుదేశం బలపరుస్తోంది. ఇక్కడ వీరిరువురు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానం నుండి టిడిపి తరపున వేపాడ చిరంజీవ రావు పోటీ చేస్తుండగా సీతం రాజు సుధాకర్‌ను వైసిపి భరిలో దింపింది. తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానంలో అధికార పార్టీ తరపున చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి తరపున శ్రీకాంత్‌లు భరిలో ఉన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ప్రతిపక్ష పార్టీలతో కలసి అధికార పార్టీ ఎన్నికల్లో నిలిపిన అభ్యర్థులను ఎలాగైనా ఓడించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తమపై కక్షసాధింపు దోరణిలో వ్యవహరిస్తున్న అధికార పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయులు సంఘటితంగా ప్రయత్నిస్తున్నారు. అయితే అధికార పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల నుండి డబ్బులు, నజరానాలు చాలా మంది ఉపాధ్యాయులు తీసుకున్నారు. దీంతో వారు ఎటువైపు మొగ్గుచూపుతారనే ఆందోళన ప్రతిపక్షపార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల్లో నెలకొంది. అంతేగాక ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. తమ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పిడిఎఫ్ తరపున బరిలో ఉన్న వారికి రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన సూచించారు. అదే విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకు వేస్తే రెండవ ఓటు టిడిపి వారికి వేసే విధంగా వామపక్ష నేతలతో టిడిపి ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చింది.

# విచ్చలవిడిగా డబ్బులు పంచిన వైఎస్సార్సీ నాయకులు

### - చోద్యం చూస్తున్న పోలీసులు - సిపిఎం నాయకుడు కందారపు మురళి మండిపాటు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 12 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక యశోదనగర్‌లో వైసిపి నాయకులు చైతన్య,అరుణ్‌లు విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంచారని సిపిఎం నాయకుడు కందారపు మురళి మండిపడ్డారు.ఆదివారం వీరు వాలంటీర్లతో కలిసి డబ్బులు పంచుతుండగా సిపిఎం కార్యకర్తలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పచెప్పారు. అయితే పోలీసులు వీరిని దర్జాగా విడిచిపెట్టారు.దీనికి నిసరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో కందారపు మురళి మాట్లాడుతూ..ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురాలోచనతో వైసిపి విచ్చలవిడిగా తప్పులకు పాల్పడుతోందన్నారు. ఇందులో భాగంగానే ఇంటింటికీ డబ్బులు పంచే కార్యక్రమమన్నారు.డబ్బులు పంచుతున్న వారిని పట్టుకుని తాము పోలీసులకు అప్పచెప్పినా,వారి సమక్షంలోనే వారు దర్జాగా వెళ్లిపోవడం,అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు.వారు పంచుతున్న కరపత్రాలు,బ్యాలెట్ పేపర్లు,వీడియోలు,ఫోటోలను కలెక్టర్‌కు పంపడం జరిగిందన్నారు.వాలంటీర్లను పక్కన పెట్టుకుని ఎవరు ఓటర్లో తెలుసుకుని వారి వద్దకు వెళ్లి నిర్భయంగా డబ్బులు పంచడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో తమకు అర్థం కావడం లేదన్నారు.తిరుపతిలో విచ్చలవిడిగా దొంగ ఓట్ల కార్యక్రమం,డబ్బులు పంచే కార్యక్రమంపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.



# హృద్రోగి శస్త్రచికిత్సకై రక్తదానం చేసిన జగ్గయ్యపేట యువకులు

**.జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు అరుదైన బి నెగిటివ్ రక్తాని ఒక హృద్రోగి శస్త్రచికిత్స నిమిత్తం స్పందించి విజయవాడ వెళ్ళి తమలోని మానవత్వాన్ని, ఆపద్కాలంలో ఆదుకునే స్వభావాన్ని చాటుకున్నారు. మనుషుల్లో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని, ఆపదలోవున్న వారిని నిస్వార్థంగా ఆదుకునేందుకు సహృదయత ఉంటే చాలునని నిరూపిస్తూ ప్రాణాపాయ స్థితిలోవున్న విజయవాడకు చెందిన రాముడు అనే వ్యక్తి బైపాస్ శస్త్రచికిత్స కోసం జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్ళి ఆదుకున్నారు. జగ్గయ్యపేటలోని శాంతినగర్‌కు చెందిన మాగం రాజేష్, మిట్టగూడెంకు చెందిన షేక్ అబ్దుల్ అజీజ్, డాంగేనగర్‌కు చెందిన సాయి రక్తదానం చేశారు.

# సార్వత్రిక ఎన్నికలను తలపించిన ప్రచారం

### పోటీలో 22 మంది పట్టభద్రులు, 8మంది - ఉపాధ్యాయ నేతలు - ఓటుకు నోటు ఖరీదు 5వేలు

**నెల్లూరు జిల్లా (కందుకూరు),మార్చి12,ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికలు సోమవారం ఉదయం 8:30గంటలకు ప్రారంభం కానున్నది .ఇందుకోసం మూడు జిల్లాలఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు.తూర్పు రాయలసీమ ప్రాంతంలో ఉన్న చిత్తూరు,నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో నేడు ఎన్నికలు జరగనున్నాయి.ఇందుకు ఆయా జిల్లా కలెక్టర్లు,ఎన్నికల నిర్వహణ ప్రత్యేక అధికారులు ఓటర్లకోసం పూర్తి స్థాయిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు పూర్తిచేశారు.తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అన్ని మండల కేంద్రాల్లో నేడు పోలింగ్ నిర్వహిస్తారు.ఉమ్మడి జిల్లాల్లో 3,81,181 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు.ఇందులో పురుషులు 2,45,866మంది ఓటర్లు ఉండగా మహిళలు 1,35,284మంది ఓటు హక్కు ఉంది.ఇతరులకు కేవలం 31ఓట్లు మాత్రమే ఉన్నాయి.వీరికోసం మూడు జిల్లాల పరిధిలో 453కేంద్రాలను ఏర్పాటు చేశారు.17సహాయ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.ఇందుకు 2,180మంది సిబ్బందిని నియమించారు.2,596 బ్యాలెట్ బాక్స్‌లను పంపిణీ చేశారు.57సెక్టార్లో 78రూట్లును ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివారం సాయంత్రానికి 98శాతం ఓటర్ల స్లిప్పుల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.కాగా ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు కూడా ఈ రోజే జరుగుతాయి.27,694మంది ఉపాధ్యా ఓటర్లుగా నమోదైయ్యారు.16,825మంది పురుషులు కాగా 10,869 మహిళలు ఉన్నారు.వీరికి ప్రత్యేకంగా 176పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.వీరికోసం 195బ్యాలెట్ బ్యాక్స్‌లు సిద్ధం చేశారు.98శాతం వీరికి ఓటర్ల స్లిప్పులు అందజేశారు.పోలింగ్ సోమవారం సాయంత్రం 4గంటలకు ముగుస్తుంది.తదనంతరం బ్యాలెట్ బాక్స్‌లను చిత్తూరుకు తీసుకునివెళ్తారు.ఆ జిల్లాలోని పూతలపట్టు మండలం ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరుస్తారు.అలాగే ఉపాధ్యాయుల బ్యాలెట్ బాక్స్‌లను కూడా అదే కళాశాలలో స్టాంగ్‌రూముల్లో ఏర్పాట్లు చేస్తారు.ఈ నెల 16న అక్కడ ఓటర్ల లెక్కిం పు కార్యక్రమం జరుగుతుంది.ఉపాధ్యాయ లెక్కింపుకు 14టేబుల్లు ఏర్పాటు చేయగా పట్టభద్రుల ఓట్లు లెక్కించేందుకు 40టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇందుకోసం ఆయా జిల్లాలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు అధికారం గనం తరలివెళ్లారు.కాగాఎమె ల్సీ ఎన్నికలు రాజకీయ పార్టీలు మరో 10నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ఇందుకు ఆర్థిక అంగబలాన్ని కూడా వినియోగిస్తున్నారు.22మంది పట్టభద్రుల స్థానంలోపోటీలో నిలిచారు.

వీరిలో ప్రధానంగా టిడిపి,వైయస్సార్‌సిపి నేతల మధ్యే పోరు కొనసాగుతోంది.ఇక ఉపాధ్యాయఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకుండా ఇతర వర్గాలకు మద్దతునిచ్చింది.

# ఏ ప్రయోజనంతో వివేకాను హత్య చేశారు?

### - తాడేపల్లి లింక్ బయటపెట్టాలి
### - ఒక్క ఛాన్స్‌అంటూ రాష్ట్రాన్ని వల్లకాడు చేశారు
### - ఇంటర్నేషనల్ క్రిమినల్స్‌గా మారిన వైఎస్సార్సీ నేతలు
### - వైఎస్సార్ నేతలపై పల్నాడు టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే యరపతినేని ధ్వజం

**మాచవరం (పల్నాడుజిల్లా), మార్చి 12 ప్రభాతవార్త:** ఏ ప్రయోజనంతో సీనియర్ నేత వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేశారు.. ఆయన హత్యకు, తాడేపల్లికి ఉన్న లింక్‌ను బయటపెట్టాలి.. అంటూ తెదేపా సీనియర్ నేత, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వేమవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశంలో మా కన్ను మేమే పొడుకుంటామా? అని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వ్యాఖ్యానించారని, సీబీఐ ఈ కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి, అతని తండ్రి భాస్కరరెడ్డిని చారించిందన్నారు. ఈ కేసుకు తాడేపల్లితో లింక్ ఉందనే సమాచారం సీబీఐ వద్ద ఉంద ని, కేంద్రంలో ఉన్న పలుకుబడి వలన తాడేపల్లి దాకా రాకుండా చూసుకుంటు న్నారని అన్నారు. వివేకానందరెడ్డి హత్యకు ముందు ఫోన్లలో మాట్లాడారని, పేర్లు బయటకు వచ్చే సరికి బుకాయిస్తున్నారన్నారు. గొడ్డలి పోటును గుండెపోటు అనడానికి ఎలా సాహసించారని, మీ ప్రమేయం లేకుంటే చంపిందెవరు అని ప్రశ్నించారు. పట్టాభి ఏదో అన్నారని పార్టీ కార్యాలయం ధ్వంసం చేశారని, ముఖ్యమంత్రిగా ఉన్న నువ్వు మీ బాబాయిని చంపిన వారిని ఎందుకు వదిలిపెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీబీఐ అధికారులపైనే కేసులు



విలేకరులతో మాట్లాడుతున్న యరపతినేని

పెట్టారని చెబుతూ, నిష్పక్షపాతంగా విచారణ ఇక్కడ జరగదని తెలంగాణకు మార్చారని గుర్తు చేశారు. 2019లో ఒక్కఛాన్సు అంటూ అలివికాని హామీలతో వచ్చిన వీరు రాష్ట్రాన్ని వల్లకాడు చేశారన్నారు. పరిశ్రమలు లేవు, ఉద్యోగాలు లేవు. ఏదైనా మాట్లాడితే అరెస్టులు, హత్యలతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారన్నారు. 20 ఏళ్ల అధికారంలో ఉంటా..అని అన్నారు..కానీ మీరు ఇంకో ఏడాదిలో దిగిపోతారంటూ ఎద్దేవా చేశారు. నదిని పూడ్చే అధికారం ఎవరిచ్చారని, ప్రాజెక్ట్‌లు కట్టాలంటే పర్యావరణ, జల వనరుల శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏకంగా కష్ణానదినే పూడ్చుతారా.. వైకాపా నేతలు ఇంటర్నేషనల్ క్రిమినల్స్‌గా మారారంటూ ఆయన మండిపడ్డారు.

# పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్య

## - విశ్వవిద్యాలయాలకు ఎన్ఐఆర్ఎఫ్‌లో ర్యాంకింగ్‌లు పెంచేందుకు చర్యలు - ఐఐటిలకు దీటుగా త్రిపుల్ఐటిలు : సిఎం జగన్



**విజయవాడ, మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించే దిశలో చర్యలు చేపట్టింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ఆ దిశలో ఏపీ ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు అడుగులు వేస్తోంది.ఇంజినీరింగ్,వైద్యం,డిగ్రీలతో పాటు పీజీ రంగాల్లో పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు పలు సంస్కరణలను ఇప్పటికే చేపట్టింది. విశ్వవిద్యాలయాల్లో,వైద్య,ఇంజినీరింగ్ కళాశాలల్లో అనేక సంస్కరణలు చేపట్టింది.ఉన్నత విద్యావస్థలో చేపట్టిన ఈ నూతన సంస్కరణల విషయంలో ఏపీ సీఎం జగన్ దృష్టిని కేం ద్రీకరించి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలను ఇస్తోంది.ఇందులో భాగంగానే ఆయా కోర్సులో నైపుణ్యాభివృద్ధి అంశాలను కీలకంగా చేసింది.దీని వలన విద్యార్థిత్రిపుల్ఐటీలు,పాలిటెక్నిక్,ఐటిఐ సాంకేతిక విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల,విశ్వవిద్యాలయాల చదువులు పూర్తి కాగానే ఉపాధి,ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది.జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యను అందించే దిశలో ఏపీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా నిరే ్దశిత వ్యవధిలో ఈ కార్యక్రమాలు చేపట్టింది.సమాచార శాఖ ద్వారా లభించిన వివరాల ఆధారంగా గమనిస్తే ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి స్వయం పర్యవేక్షణ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలపై సీఎం జగన్ కీలక మార్గదర్శకాలు,ఆదేశాలు జారీ చేస్తున్నారు..దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రా ష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు.ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యాచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనా ్నరు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ.పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను,ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు.రాబోయే రెండేళ్ళలో వీటి ర్యాంకులను అనుహ్యంగా వృద్ధి చేయాలన్నారు.అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు,బోధనా పద్ధతు,బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సి న పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిబ ఉన ఒన వారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు.ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రి క్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు.విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్ధతులను,విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు.బోధనతో పాటు,కోర్సులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు.శ్రీకాకుళం,ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయంలో ట్రీపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్ళించారు.మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపడాలన్నారు.ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు.ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సు లు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సు లను కుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలనా ్నరు.ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు.సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.అంతేకాకుండా ప్రతి కాలేజీ కుడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. విద్యాసంవత్స రం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో అందుబాటులోకి రానున్నాయి..విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లుతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.ఈ సంస్థలన్నింటిని అత్యుత్తమంగా నడుపుకునేలా చక్కటి విధానాలను తీసుకునిరావాలన్నారు.వీటన్నింటిపైనా అధికారులు,మూడు,నాలుగు సార్లు విధానాలను రూపొందించాలన్నారు.అదే విధంగా సంస్కరణలు తీసుకురావాలన్నారు.ఆ మేరకు అవసరమైన బిల్లులను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలన్నారు.ఇంకా గ్రామ సచివాలయాల సిబ్బందికి ఇచ్చే శిక్షణను ట్రీపుల్ ఐటీలతో కలిసి నిర్వహించాలన్నారు.ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలకు కుడా ట్రీపుల్ ఐటీలు నిర్వహించాలన్నారు.పాఠశాల విద్యలో కేంద్ర సిలబస్‌ను ప్రవేశపెట్టాలనుకుంటున్నామనే విషయంలో అందరికి అవగాహన రావాలన్నారు.పాఠశాల,ఉన్నత పాఠశాలల విద్యా అనంతరం మన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడానికి మనం నిర్ణయం దోహదం చేస్తోందన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద మనం పాఠశాలల్లో తీసుకుని వచ్చిన మార్పుపైన అందరికి అవగాహన కలుగజేయాల్సి ఉందన్నారు.పాఠశాలలు గతంలో ఏలా ఉన్నాయనే విషయంలో ఫోటోలు చూపించాలన్నారు.మొదటి విడుత నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఏర్పడిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రెండవ విడుత పనుల్లో నాణ్యత కన్పించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అన్ని విధాలుగా స్థిరంగా ఉందన్నారు.విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు.ప్రతి పాఠశాలల్లో రీపొజిషన్ చేయాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తిని కచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులసంఖ్యకు తగినట్టుగా టీచర్లను నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు.అలా ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు బోధన సులభతరమవుతుందన్నారు.అంతే కాకుండా విద్యార్థులకు పాఠ్యంశాలపై పట్టు ఏర్పడుతుందన్నారు.అందువలనే మనం పాఠశాలల్లో బోధన మెరుగుపడాలంటే ఉపాధ్యాయుల,విద్యార్థుల సంఖ్యపైన దృష్టి పెట్టాలన్నారు.ఏయే పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారన్న దానిపై మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలన్ని అందమైన ఆకృత్తుల్లో ,రంగులతో ఆకర్షణీయంగా ఉండాలని.ఇవి మా బడులంటూ విద్యార్థులు గర్వపడే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.

# అందరి చూపు 'ఆస్కార్' వైపే

≫ చిత్రబృందం అమెరికాకు బయలుదేరి వెళ్లారు. నటులు జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళి, సంగీతదర్శకుడు కీరవాణి ఇతర నిర్మాతల బృందం కూడా ఆస్కార్ వేడుకల్లో పాల్గొనేందుకు తరలివెళ్లింది. అంతేకాకుండా ఈ వేడుకల్లోనే ఆంగ్లభాషతోపాటు విదేశీ భాషలకు ఉత్తమ చిత్రాలు, ఉత్తమ దర్శకులు, ఉత్తమ సాంకేతిక విలువల కోణం నుంచి అవార్డులను బహూకరించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హాలివుడ్ బాలివుడ్ నటీమణులు అందరూ అక్కడకు చేరుకున్నారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఈసారి భారత్‌వైపునుంచి ఎక్కువ ఆశిస్తున్నారు. భారత చలనచిత్రరంగానికి చెందినప్రముఖులందరూ కూడా ఆస్కార్ ఆహ్వానాలమేరకు అమెరికా పయనం కట్టారు. ఇపుడు ఆస్కార్ గోల్డెన్ అవార్డు ఎవరికి దక్కుతుందన్న ఉత్కంఠ అన్నివర్గాల్లోను నెలకొంది. ప్రత్యేకించి ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు పాటపై అందరికీ ఆసక్తి పెరిగింది.

**కోట్లల్లో బెట్టింగ్..!**

భారత్‌నుంచి ఆస్కార్‌బరిలో నిలిచిన ఆర్ఆర్ఆర్‌పై కోట్ల రూపాయల్లో బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, ముంబయి నగరాల్లో మకాంవేసిన బుకీలు, బెస్ట్ ఒరిజినల్‌సాంగ్‌కు నామినేట్ అయిన నాటు నాటు పాటకు ఆస్కార్‌వస్తుందా లేదా అంటూ బెట్టింగ్ వేస్తున్నారు. బెట్టింగ్ వ్యవహారం మొత్తం ఆన్‌లైన్ లోనే నడిపిస్తున్నారు. 1:4 నిష్పత్తితో నడుస్తున్న ఈ బెట్టింగ్‌లో కోట్లరూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. సామాన్యులతోపాటు టాలివుడ్‌కు చెందిన పలువురు నిర్మాతలు టెక్నీషియన్స్ కూడా బెట్టిం గ్‌లో పాల్గొంటున్నారు. తొలిసారి ఒక తెలుగుసినిమా ఆస్కార్ బరిలో నిలవడంతో టాలివుడ్‌ప్రేక్షకులంతా ఈ వేడుకకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సోషల్‌మీడియాలో ఎక్కడ చూసినా ఆర్ఆర్ఆర్ నాటు నాటుపాటగురించే చర్చనడుస్తోంది. బెస్ట్ ఒరిజినల్‌సాంగ్ విభాగంలో మరో నాలుగుపాటలతోపోటీపడు తున్న నాటునాటుకి ఆస్కార్‌వస్తుందా రాదా అన్న ఉత్కంఠ అభిమానుల్లో పెరిగిపోతోంది.

**అవార్డుల కేటగిరీలు**

ఆస్కార్ అవార్డుల్లో 23 విభాగాల్లో విజేతలనుప్రకటించి అవార్డులు ఇస్తారు. భారత్‌నుంచి మూడు విభాగా ల్లో నామినేషన్స్ లభించాయి. బెస్ట్ ఒరిజినల్ సాంగ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్‌ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్‌లకు నామినేషన్స్ లభించాయి. ఈ మూడు విభాగాల్లోను అవార్డులు రావాలనే సినీప్రేమికులు కోరుతున్నారు. పాటలకేటగిరీలో నాటునాటు పాటకు ఆస్కార్ వచ్చేఅవకాశం పుష్కలంగా ఉంది. ఆస్కార్ వేడుకల్లో కొన్ని కీలకమార్పులు కూడాచేసారని, అతిథులకు స్వాగతం రెడ్‌కార్పెట్‌పై కాకుండా విడిగా ఉం టుంది. షాంపైన్ పేరుకుమాత్రమే రెడ్‌కార్పెట్‌కానీ రంగుమాత్రం అదికాకుండా షాంపైన్‌కలర్‌కు మార్చారు. ఈ రెడ్‌కార్పెట్‌ను తొలిసారి మారుస్తున్నారు. 50వేల చదరపు అడుగులు ఉండే ఈ కార్పెట్ ధర 24వేల 700 డాలర్లు. అంటే ఏర్పాటుకు 600 గంటలు సమయం పట్టిందని సమాచారం. 60 ఏళ్లుగా కొనసా గిస్తున్న ఈ విధానానికి తొలిసారిగా స్వస్తిచెప్పారు. ఈసారి అవార్డులకోసం 56.6 మిలియన్ డాలర్లు వ్యయంచేస్తున్నారు. మనకరెన్సీలో అక్షరాలా 463.92 లక్షలకుపైబడి ఉంటుంది. కార్పెట్‌వద్ద ఓ నటివేసు కునే రడెస్ ఖరీదే పదిమిలియన్ డాలర్లు ఉంటుందని చెపుతున్నారు. ఇక ఆస్కార్ ఈవెంట్‌లో ఏదైనా యాడ్ ఇవ్వాలి అనుకుంటే 30 సెకన్లుకుగాను రెండుమిలియన్ డాలర్లుచెల్లించాలి. ఆస్కార్ వేడుకలకు హోస్ట్‌గా ఈసారి అమెరికన్ కమెడియన్ జిమ్మీ కిమ్మెల్ వ్యవహరిస్తున్నాడు.

# రూ.2 వేలకు పడిపోయిన పత్తి ధర

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** మార్కెట్‌లో పత్తి ధరలు పడిపోయి రైతన్నల పరిస్థితి దయనీయంగా తయారైంది. గత యేడాది క్వింటాలు పత్తి ధర 9,500 రూపాయలు ఉండగా ఈ ఏడాది ఏకంగా 7,500 రూపాయలకు పడిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తి క్రయ విక్రయాలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న రాష్ట్రంలోని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంట కొనుగోళ్లు ర ప్రారంభమైనప్పటి నుండి రైతులు పలు సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తోంది. కమిషన్ కోసం ఏజెంట్లు పట్టుపడుతూ తమ ద్వారానే పత్తి క్రయవిక్రయాలు జరగాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రైతులు భారీగా నష్టపోతున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో పత్తి కొనుగోళ్లలో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లదే ఇష్టారాజ్యంగా కొనసాగుతోందనే విమర్శలు ఉన్నాయి.

# ఆత్మీయ సమ్మేళనాలను 2 నెలల్లోపు పూర్తి చేయండి

## జిల్లా పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 12:** భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలోపేతం చేస్తూ 60లక్షల పార్టీ శ్రేణులను మరింత చైతన్యపరిచేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచనల మేరకు పార్టీ కొన్ని కార్యక్రమాలను స్థూలంగా రూపొందించింది. ప్రజాప్రతినిధులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలన్న ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణ చేపట్టాలని నిర్ణయించినట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పార్టీలో పనిచేసే కింది స్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధులు,రాష్ట్ర స్థాయి నాయకులందరి మధ్య ఒక ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

ఈ మేరకు ఆదివారంనాడు జిల్లా పార్టీ అధ్యక్షులు,జనరల్ సెక్రెటరీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, వారితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని,ఇందుకు ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సూచన చేశారు. ప్రతీ పది గ్రామాలను యూనిట్‌గా తీసుకొని ఎమ్మెల్యేలు పార్టీ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పట్టణాల్లో ఒక్కో పట్టణానికి లేదా పట్టణాల్లోని డివిజన్లను కలుపుకుని ఈ సమ్మేళనాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమ్మేళనాల్లో స్థానిక ఎంపీలు, ఎమ్మెల్సీలను,ఎమ్మెల్యేలను,కార్పొరేషన్ చైర్మన్లను డిసిసిబి,డిసిఎంఎస్ తదితర పార్టీ ముఖ్యులను కలుపుకొని పోవాలని, ఈ ఆత్మీయ సమ్మేళనాలను రెండు నెలల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఏప్రిల్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పూర్తి కావాలని పేర్కొన్నారు.

ఆ దిశగా జిల్లా అధ్యక్షులు తమ పరిధిలోని అన్ని గ్రామాలను కవర్ చేసేలా,10 గ్రామాలకు ఒక యూనిట్లుగా విభజించి ఆయా యూనిట్లలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించిన సంపూర్ణమైన షెడ్యూల్(క్యాలండర్) పార్టీకి వెంటనే అందించాలని తెలిపారు. ఏ రోజు ఏఏ యూనిట్‌లో ఎక్కడ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారో తేదీలతో సహా పార్టీ వివరాలు అందించాలని తెలిపారు.

వీటితో పాటు జిల్లా పార్టీ కార్యాలయాలు అన్నింటినీ ప్రారంభించుకోవాలని, ఈ కార్యక్రమం కూడా ఏప్రిల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తి కావాలని తెలిపారు. దీనికి సంబంధించన షెడ్యూల్ వెంటనే సిద్ధం చేయాలని, ఈ విషయంలలో పార్టీతో సమన్వయం చేసుకొని,కార్యాలయాల ప్రారంభోత్సవ తేదీలను నిర్ణయించాలని తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని, ఈ దిశగా జయంతి ఉత్సవాల కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు. దేశంలోని అతిపెద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మరోవైపు పరిపాలన ఆత్మగౌరవ చిహ్నం అయిన నూతన సచివాలయానికి సైతం బిఆర్ అంబేడ్కర్ పేరు పెట్టామని తెలిపారు. దళితబంధు కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నామన్నారు.

దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా అంబేడ్కర్ వారసత్వాన్ని స్ఫూర్తిని ఇంత గొప్పగా గౌరవించుకోలేదు. జూన్ 1న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ నేపథ్యంలో విస్తృతంగా పలు కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు 2023-24 విద్య సంవత్సరం జూన్ నెల నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

పార్టీ విద్యార్థి విభాగ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంటుంది. పార్టీ విద్యార్థి విభాగం నూతన కమిటీలను వేసుకోవడం, ఇంటర్మీడియట్, డిగ్రీ,ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్య కాలేజీల్లో నూతన విద్యార్థులకు స్వాగత సభల పేరుతో కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25నాడు నియోజకవర్గాల వారీగా పార్టీ ప్రతినిధుల సమావేశాలను నిర్వహించుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నేపథ్యంలో ఏప్రిల్ 25న పార్టీ జెండాల ఆవిష్కరణ అనంతరం నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజాప్రతినిధుల సభ నిర్వహించాలని సూచించారు.

టెలికాన్ఫరెన్స్‌లో పేర్కొన్న అంశాలను పార్టీ ఇచ్చిన కార్యాచరణపై ఈ వారంలోనే నేరుగా పార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం నాటికి ఆదివారం చర్చించిన కార్యక్రమాలపైన ఒక స్థూలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలని కెటిఆర్ పిలునిచ్చారు.

# ఎస్‌బిఐలో మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఎస్‌బిఐలో మహిళా దినోత్సవం జరిగింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు క్విజ్‌లను నిర్వహించింది. ఉత్తమమైన మహిళలకు పురస్కారాలను అందచేశారు. ప్రతిభావంతులైన బాలికలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్య క్రమంలో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ అధ్యక్షులు నూపుర్‌జింగన్ పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు జస్టిస్ డాక్టర్ చిల్లకూరు సుమలత ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం అమిత్ జింగ్రాన్, జిఎం మంజుశర్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజయ్యకు షాక్

## మహిళా సర్పంచ్ లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణకు మహిళా కమిషన్ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 12. ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ బిఆర్ఎస్ ఎంఎల్ఏ డాక్టర్ తాటికొండ రాజయ్యపై అదే పార్టీకి చెందిన జానకీపురం మహిళా సర్పంచ్ నవ్య చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలపై రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై సుమోటోగా విచారణకు స్వీకరించిన మహిళా కమిషన్ దీనిపై సమగ్రంగా విచారణ జరిపి తమకు నివేదిక ఇవ్వాలని ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి డిజిపి అంజనీ కుమార్‌ను ఆదేశించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా సునీతా లక్ష్మారెడ్డి వెల్లడించారు. తనను ఎంఎల్ఏ రాజయ్య లైంగికంగా వేధిస్తున్నారని సర్పంచ్ నవ్య శనివారం ఆరోపణలు చేయగా ఆదివారం రాజయ్య సర్పంచ్ ఇంటికివెళ్లి తన ప్రవర్తన వల్ల ఇబ్బంది కలిగివుంటే క్షమాపణలు చెబుతున్నట్లు చెప్పడం గమనార్హం. ఈ క్రమంలో దీనిపై పోలీసు శాఖ విచారణ ఏ విధంగా వుంటుందనేది ఆసక్తిగా మారింది.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వండి

## ఇంకా 6 జిల్లాల్లో ఫిబ్రవరి వేతనాలే అందలేదు

## ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ ప్రతి నెలా 1వ తేదిన వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. మార్చి 13వ తేది వచ్చినా ఇంకా 6 జిల్లాల్లోని ఉద్యోగులకు ఫిబ్రవరి వేతనాలు ఇవ్వలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఉద్యోగుల వేతనాలతోపాటు పెన్షనర్లకు పెన్షన్లు కూడా ఇవ్వలేదన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదన్నారు. గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు జీతాలు లేవన్నారు. వెంటనే ఉద్యోగులందరికీ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనగామ, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్స్, కేజీబీవీ సిబ్బందికి వేతనాలు జమకాలేదన్నారు. గత 5 నెలలుగా పీఆర్సీ బకాయిలు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు ఏవీ మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఉపాధ్యాయులకు నగదు, మద్యం పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. బీజేపీ మరియు పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థుల పక్షాన వారి మనుషులు ఓటర్లకు మద్యం బాటిళ్లు, రూ. 2000 నుంచి రూ. 5000 వరకు నగదు బదలీ చేస్తూ ఓట్లు వేయమని కోరుతున్నారని ఫిర్యాదు చేశారు. కేజీబీవీ, గురుకుల ఉపాధ్యాయులకు ఇరువురు అభ్యర్థులు నగదు పంపిణీ చేయబోగా పలువురు ఉపాధ్యాయులు తిరస్కరించారని వారు తెలిపారు. అనైతికంగా వ్యవహరిస్తున్న అభ్యర్థులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

# రూ.11 వేల కోట్ల నష్టాల్లో ప్రగతి చక్రాలు

## త్వరలో 1,360 ఎలక్ట్రిక్ బస్సులు అద్దెకు

## మొక్కుబడిగా కొత్త బస్సుల కొనుగోలు

## సర్వీసుల రద్దు, తగ్గిన ప్రయాణికులు



**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) నష్టాలు 11 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. సంస్థలో బస్సుల సంఖ్య తగ్గిపోవడంతో, డిపో లను మూసివేస్తూ, మరోపక్క సమయానికి బస్సులు నపడక, సర్వీసుల్లో కోత పెడుతూ, ఆదాయం వచ్చే రూట్లను నిర్లక్ష్యం చేస్తుండటం వంటి కారణాలతో ప్రయాణీకులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల సంఖ్య తగ్గిపోతూ నష్టాలు మూటకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతీ రోజూ 1.77 కోట్ల రూపాయల మేర నష్టం వస్తోంది. మరోపక్క ప్రభుత్వ ఆర్థిక సాయంలో కూడా కోత పడుతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో 1,500 కోట్ల రూపాయలను ఆర్టీసీకి కేటాయించినా, కేవలం 600 కోట్ల రూపాయలు కూడా విడుదల చేయలేదు. ఈ విధంగా కోత పెడుతూనే 2023-24 సంవత్సరంలో కూడా మళ్లీ 1,500 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయింపులు జరపడం పట్ల సంస్థ కార్మికుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క ఆర్టీసీకి ఆర్థిక సహాయం చేయకపోగా, వాహనాలపై పన్ను, డీజిల్‌పై వ్యాట్‌ను ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. అంతేకాకుండా సంస్థకు చెల్లించాల్సి న కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయడం లేదు. కాగా ఆర్టీసీలో ఇప్పటికే విలువైన స్థలాలను ప్రైవేటు పరం చేసిన యాజమాన్యం, వర్కుషాపులు, మెకానికల్, క్లీనింగ్ వంటి వాటిని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేసింది. రూట్లను కూడా ప్రైవేటుకు ఇవ్వాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది. తాజాగా కొత్త విద్యుత్ బస్సులను పెద్ద ఎత్తున అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా త్వరలో అద్దెకు 1,360 ఎలక్ట్రిక్ బస్సులను నడపనుంది. మరోపక్క బస్సులను తగ్గిపోతూ కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త వాటిని కొనుగోలు చేయడం లేదు. అద్దె బస్సులకే ప్రాధాన్యతన నిస్తోందని కార్మికుల్లో సైతం అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

మరోపక్క హైదరాబాద్‌లో అయితే డీజిల్ బస్సులకు స్వస్తి చెప్పి నగరమంతా అద్దె ప్రాతిపదికన ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అద్దె బస్సుల వల్ల కొత్తగా నియామకాలు చేపట్టాల్సి న పని ఉండదు. ఈ విధంగా తీసుకున్న బస్సులకు అద్దె చెల్లిస్తూనే వాటి నిర్వహణ ఖర్చులను సంస్థ భరిస్తుంది. మోటారు వాహనాల పన్ను, బీమా ప్రీమియం వంటి వాటిని చెల్లిస్తోంది. ఈ విధంగా నాలుగేళ్ల క్రితం అద్దె బస్సుల నిర్వహణకు సంస్థ 1,066 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇక బీమా ప్రీమియం, ఎంవీ టాక్స్ రూపంలో 2019లో మరో 430 కోట్ల రూపాయల వరకూ చెల్లించింది. ఉన్న వారిపైనే పని వత్తిడి పెంచుతూ వారంతలో వారే పదవీ విరమణకు దరఖాస్తు చేసుకునే పరిస్థితికి తీసుకువెళుతుందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా కొత్త బస్సుల కొనుగోళ్లు మొక్కుబడిగానే ఉన్నాయి.

మోటారు వాహన చట్టం ప్రకారం 12 లక్షల కిలోమీటర్లు తిరిగిన లేదా 15 ఏళ్లు పూర్తయిన బస్సులు కాలం చెల్లినవాటి కింద పరిగణించి వాటిని పక్కన పెట్టాల్సి ఉంది. అయితే ఆర్టీసీలో 17 లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటిని ఇంకా దూర ప్రాంతాలకు సైతం నడుపుతూనే ఉంది. ప్రస్తుతం 15 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగిన 424 బస్సులు, 16 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినవి 338 బస్సులు, 17 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినవి 331 బస్సులు ఉండగా, వాటిని ఇంకా రోడ్లు మీద నడుపుతూనే ఉంది. వీటితోపాటు, 15 ఏళ్లకు పైగా నడిని బస్సులు 2 వేల వరకూ ఉన్నాయి. ప్రైవేటు బస్సులు విషయానికి వస్తే సంస్థలో 9,092 బస్సులు ఉండగా వీటిలో 6,047 మాత్రమే సొంతవి ఉన్నాయి. మిగిలినవన్నీ ప్రైవేటు బస్సులే కావడం గమ నార్హం. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో 3,600 బస్సులతో రోజూ 33 లక్షల మంది ప్రయాణీకులతో కళకళాడే ఆర్టీసీ ప్రస్తుతం 2,600 బస్సులకే పరిమితం చేశారు. దీంతో ప్రయాణీకుల సంఖ్య 21 లక్షల మందికి పడిపోయింది. డిపోల మూసివేత విషయానికి వస్తే హైదరాబాద్‌లోని రాణిగంజ్, ముషీరాబాద్‌కు చెందిన రెండు డిపోలను ఇతర డిపోల్లో కలిపివేయడంతో రాష్ట్రంలో మూసివేసిన డిపోల సంఖ్య 96కు చేరుకుంది. ఈ విధంగా ఆర్టీసీ నష్టాల ఊబిలో కూరుకుపోతోందనే ఆందోళన సంస్థ కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి.

# ఆసీస్‌పై పట్టుసాధించిన టీమిండియా

## తొలి ఇన్నింగ్స్‌లో 571 పరుగులు



**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా నాలుగో టెస్టులో ఆసీస్‌జట్టుపై భారత్ ఎట్టకేలకు ఆధిక్యం సాధించింది. స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ 186 పరుగులతో భారీ శతకంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లోనే 571 పరుగులుచేసేవిధంగా పరుగులు రాబట్టాడు. సుమారు మూడేళ్ల తర్వాత విరాట్ టెస్టుల్లో సెంచరీ చేయడం విశేషం. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 480 పరుగులుచేసింది. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లోభారత్ 91 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఆరు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా మూడు పరుగులుచేసింది. క్రీజులో కునెమన్, ట్రావిస్‌హెడ్‌లు ఉన్నారు. కునెమన్ 18 బంతులాడినా పరుగులు ఖాతా తెరవలేదు. ఆసీస్ 88 పరుగుల వెనుకంజలో ఉంది. ఫీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆసీస్ ఓపెనర్ ఖవాజా బ్యాటింగ్‌కు రాలేదు. గాయం తీవ్రతను బట్టి చివరిరోజు ఆతడు ఆడతాడో లేదోననేది క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది.

చాలా రోజుల తర్వాత కోహ్లీ చాలా సాధికారికంగా బ్యాటింగ్‌చేసాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఎంతమాత్రం ఛాన్స్ ఇవ్వకుడా పరుగులు ర్యాలీ తీసాడు. ద్విశతకంవైపు సాగిన విరాట్‌కు ఆసీస్ కట్టుదిట్టంగా బంతులను సంధించింది. ఓవైపు వికెట్లు పడిపో తుండటంతో దూకుడుగా ఆడేక్రమంలో విరాట్ పెవిలియన్‌కు చేరాడు. డబుల్‌సెంచరీ మిస్ అయినప్పటికీ అభిమానుల మనసును గెలిచాడు. ఇదే మ్యాచ్‌లో విరాట్‌తోపాటు శుభమన్‌గిల్ 128 పరుగులతో సెంచరీ సాధించాడు. అక్షర్‌పటేల్ 79 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇక శ్రీకర్ భరత్ 44, పుజారా 42 పరుగులతో పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్, టాడ్ మర్ఫీ మూడేసి వికెట్లు పడగొట్టగా మిచెల్‌స్టార్క్ కునెమన్ చెరోవికెట్‌తీసారు. ఇపుడిక ఆట మొత్తం భారత బౌలర్లచేతిలోనే ఉంది. ప్రస్తుతం 88 పరుగులు వెనకబడి ఉన్న ఆసీస్‌ను చివరిరోజు ఎంత త్వరగా ఔట్‌చేయగలిగితే అప్పుడు మ్యాచ్‌ను భారత్ తన చేతుల్లోకి తసీఉకుంటుంది. సోమవారం ఆటలో తొలిసెషన్‌కీలకంగా మారుతుంది. 150లోపే కట్టడిచేస్తే భారత్ విజయం సాధించడం తేలిక. అప్పుడు శ్రీలంక కివీస్‌సిరీస్ ఫలితంతో నిమిత్తంలేకుండా ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు టీమిండియా చేరేందుకు సులువవుతుంది. నడుమునొప్పి మళ్లీ తిరగబెట్టడంతో శ్రేయస్ అయ్యర్‌బ్యాటింగ్‌కు రాలేకపోయాడు. దీనితో భారతక్ష్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయినా ఆలౌట్‌గా పరిగణించాల్సివచ్చింది. ఇదే మ్యాచ్‌తోపాటు ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు కూడా శ్రేయస్ ఆడటం కష్టమే. ఆతడి స్థానంలో కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్‌కు వచ్చాడు.



## మూడున్నరేళ్ల తర్వాత

# కోహ్లీ టెస్ట్ సెంచరీ!

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ సుమారు 1200 రోజులనుంచి వేచి ఉన్న బరువును దించేసుకున్నాడు. వన్డేలు, టి20ల్లో సెంచరీలతో ఫామ్‌లోకి వచ్చిన కోహ్లీటెస్టుల్లో మాత్రం మూడంకెల స్కోరుకోసం సుమారు ముడున్నరేళ్లపాటు వేచిచూసాడు. తాజాగా ఆసీస్‌తో అహ్మదాబాద్ వేదికగాజరుగుతున్న నాలుగోటెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో విరాట్‌కోహ్లీ సెంచరీ బాదాడు. విరాట్‌కి ఇది 28వ టెస్టుశతకం కాగా అన్ని ఫార్మాట్లుకలిపి మొత్తంగా 75వ సెంచరీ చేసాడు. మ్యాచ్ ఆరంభం నుంచి నిలకడగా ఆడిన కోహ్లీ 241 బంతుల్లో సెంచరీ పూర్తిచేసాడు. 2019 నవంబరు 22న బంగ్లాదేశ్‌పై టెస్టులో సెంచరీ చేసిన కోహ్లీకి మరో సెంచరీకి సుమారు 1200 రోజులు వ్యవధిపట్టింది. ఇందుకోసం 41 టెస్టు ఇన్నింగ్స్ తీసుకున్నాడు. తన కెరీర్‌లో అత్యంత ఎక్కువ బంతులుతీసుకుని సెంచరీసాధించడం ఇది రెండోసారి. ఇపుడు ఆసీస్‌పై 241 బంతుల్లో సెంచరీచేయగా గతంలో ఇంగ్లండ్‌పై 289 బంతులు తీసున్నాడు. కోహ్లీ స్వదేశంలో పదేళ్ల తర్వాత ఆసీస్‌పై సెంచరీ నమోదుచేసాడు. గతంలో 2013లో చేపాక్ వేదికగా సెంచరీచేసాడు. సుమారు 23 టెస్టుల్లోని 41 ఇన్నింగ్స్ తర్వాత కోహ్లీ సెంచరీ మార్క్ చేరాడు. బంగ్లాదేశ్‌పై 2019 నవంబరు 22న తన 85వ టెస్టులో సెంచరీ బాదాడు. 2018 డిసెంబరు తర్వాత కోహ్లీ ఆసీస్‌పై ఇదే తొలిశతకంచేసాడు. 2018/19 సీజన్‌లో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని దక్కించుకోవడంలో కోహ్లీ కీలకపాత్రపోసించాడు. కోహ్లీకి 28వ టెస్టుసెంచరీకాగా అన్నిపార్మాట్లలో 75వ సెంచరీ. సచిన్ టెండూల్కర్ వందసెంచరీల రికార్డును అందుకోవాలంటే ఇంకా 25 సెంచరీలుచేయాలి. సచిన్ 664 మ్యాచ్‌ల్లో వందసెంచరీలుచేస్తే విరాట్ ఇప్పటివరకూ 493 మ్యాచ్‌లు ఆడాడు.

# పొట్టికప్ విజేతకు పసికూనషాక్

## బంగ్లాచేతిలో ఇంగ్లండ్ జట్టు అనూహ్య ఓటమి



**ఢాకా:** టి20 ప్రపంచ ఛాంపియన్, 2022 పొట్టిప్రపంచ కప్ విన్నర్ ఇంగ్లండ్‌కు పసికూనగా ఉన్న బంగ్లాదేశ్‌చేతిలో ఊహించని షాక్ తగిలింది. ఢాకాలో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు గెలవడంద్వారా 2:0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఢాకా వేదికగా జరిగిన రెండో టి20లో నాలుగు వికెట్ల తేడాతో జగజ్జేతను మట్టికరిపించిన బంగ్లాదేశ్ వన్డే సిరీస్‌లో ఎదురైన పరాభవానికి 1:2 ప్రతీకారం తీర్చుకుంది. ఈసిరీస్‌లో తొలిరెండు వన్డేల్లో ఓటమి పాలయిన బంగ్లా పులులు తర్వాత అనూహ్యంగా పుంజుకున్నారు. తొలి రెండు టి20ల్లోను, చివరి వన్డేలో విజయం సాధించారు. సొంతగడ్డపై ప్రత్యర్థి ఎంతటి వాడైనా తిరుగులేని పట్టు సాధించే బంగ్లా టైగర్స్ అండర్‌డాగ్స్‌గా తమపై ఉన్న ముద్రను కొనసాగించారు. రెండో టి20లో టాస్‌గెలిచి తొలుత బౌలింగ్‌చేసిన బంగ్లాదేశ్ ఇంగ్లండ్‌ను 117 పరుగులకే ఆలౌట్ చేసింది. మొత్తం 20 ఓవర్లపాటు బ్యాటింగ్‌చేసిన బట్లర్‌సేన ఒక్కోపరుగు రాబట్టేందకు తంటాలుపడింది. బంగ్లా సంచలన స్పిన్నర్ మెహిది హసన్ మీరజ్ ఇంగ్లండ్‌పతనం శాసించాడు. తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్, షకీబ్ అల్‌హసన్, హసన్‌మహమూద్ తలోచేయివేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సాల్ట్ 25, మొయిన్ ఆలీ 15, బెన్ డక్కెట్ 28, సామ్‌కర్రన్ 12, రెహ్మాన్ అహ్మద్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. తర్వాత స్వల్పలక్ష్యం ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ నజ్ముల్ షాంటో 46 పరుగులకు నాటౌట్ అయ్యాడు. తౌహిద్ హ్రిదోయ్17 మెహిది హసన్ 20 పరుగులతోరాణించడంతో సులువుగా విజయం అందుకుంది. 18.5 ఓవర్లలోనే ఆరువికెట్లనష్టానికి 120 పరుగులుసాధించింది.



# ప్రపంచరికార్డు బ్రేక్‌చేసిన పిఎస్‌ఎల్ లీగ్ మ్యాచ్

కరాచి: పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లోప్రపంచ రికార్డులు బ్రేక్‌చేసారు. ఈ లీగ్‌లోజరిగిన 28వ మ్యాచ్‌లో ఎన్నో రికార్డులు చెరిగిపోయాయి. ఈ మ్యాచ్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్, ముల్తాన్‌సుల్తాన్స్‌జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్‌చేసిన ముల్తాన్‌సుల్తాన్స్ ఆకాశమే హద్దుగా చెలిరేగిపోయారు. ఉస్మాన్‌ఖాన్ మరీ రెచ్చిపోయాడు. కేవలం 43 బంతుల్లోనే 120 పరుగులుచేసాడు. కెప్టెన్ మహ్మద్‌రిజ్వాన్‌కూడా ధాటిగా ఆడాడు. మొత్తం 29 బంతుల్లో 55 పరుగులతో ఆకట్టుకున్నాడు. టిమ్‌డేవిడ్; కీరన్ పొలార్డ్‌కూడా రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలోకేవలం మూడు వికెట్లనష్టానికి 262 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో క్వెట్టా గ్లాడియేటర్స్‌లో ఓమైర్ యూసుఫ్ 67, ఇఫ్తికర్ అహ్మద్ 53, మార్టిన్ గప్తిల్ 37 ధాటిగా ఆడారు. కానీ చివరిలో వేగంగా ఆడలేకపోయిన గ్లాడియేటర్స్ టార్గెట్ సాధించలేకపోయింది.నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్లనష్టానికి 253 పరుగులుమాత్రమే చేసింది. ఈమ్యాచ్‌లో మొత్తం 515 పరుగులు వస్తే ప్రపంచ క్రికెట్‌చరిత్రలో అత్యధికపరుగులునమోదయిన టి20 మ్యాచ్‌గా రికార్డుల్లో నిలిచింది. అంతకుముందు ఈరికార్డు సిఎస్ఎ టి20 ఛాలెంజ్‌లో జరిగిన మ్యాచ్‌పేరిట ఉంది. ఈమ్యాచ్‌లో నైట్స్,టైటాన్ జట్లు తలపడ్డాయి. నైట్స్‌జట్టు తొలుత 271 పరుగులుచేసింది. తర్వాత టైటాన్స్ జట్టు 230 పరుగులు మాత్రమే చేసింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 501 పరుగులు వచ్చాయి.ఇప్పుడు పిఎస్‌ఎల్ గేమ్ ఈరికార్డు బ్రేక్‌చేసింది.


# సానియాకు మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ:** ఉజ్వల కెరీర్‌కు వీడ్కోలు పలికిన టెన్నిస్ స్టార్‌సానియా మీర్జాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. భారతక్రీడారంగంపై చెరగని ముద్రవేసిన ఆమె వచ్చేతరం అథ్లెట్లకు ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. ఇకపై నువ్వుప్రొఫెషనల్ టెన్నిస్ ఆడవన్న విషయాన్ని జీర్ణించుకోవడం టెన్నిస్ అభిమానులకు కష్టమే అని సానియాకు రాసినలేఖలో మోడీపేర్కొన్నారు. మోడీ రాసిన లేఖను సానియా తన ట్విట్టర్‌ఖాతాలో పంచుకుంది. నీ ఆటతో క్రీడల్లో భారత దేశ సత్తాప్రపంచానికి చూచాయగా తెలిసింది. నువ్వు టెన్నిస్ ఆడటం మొదలుపెట్టినపుడు భారత్‌లో టెన్నిస్ పరిస్థితి వేరు. మరింతమంది మహిళలు టెన్నిస్‌ను ఎంచుకుని విజయవంతం కావొచ్చని చూపించావు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలని ఉన్నా వివిధ కారణాలవల్ల అలా చేయడానికి సందేహించిన చాలామంది మహిళలకు నీవిజయాలు బలాన్నిచ్చాయని మోడీ లేఖలో పేర్కొన్నారు. సానియా విజయంతోప్రతిభారతీయుడు గర్వించాడని అన్నారు. తనకు లేఖరాసిన మోడీకి సానియా కృతజ్ఞతలు తెలిపింది.

# పన్ను ఆదా కోసం 7 పనులు పూర్తి చేయండి..

**ముంబై, మార్చి 12:** ఆర్థిక సంవత్సరం మూడు వారాల్లో ముగియనుంది. ఇప్పుడు అందరూ టాక్స్ రిటర్న్ ఫైల్ చేసే పనిలో ఉన్నారు. ఆదాయపు పన్ను పరిమితికి మించి సంపాదన ఉన్నవారు తమ పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే వాటిలో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో పన్ను ఆదా చేసుకోవడంతో పాటు జరిమా



నాల నుంచి తప్పించుకునేందుకు కొన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు తమ పాన్‌కార్డును తప్పనిసరిగా ఆధార్ కార్డుతో లింక్ చేయడానికి మార్చి 31 చివరి గడువు. ఈగడువు తర్వాత పాన్ కార్డు పని చేయదు. తద్వారా టాక్స్ పేయర్స్ పాన్ అవసరమయ్యే అనేక ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం కష్టతరంగా మారుతుంది. దీనికి తోడు చెల్లింపుల సమయంలో తప్పుడు లేదా చెల్లని పాన్ వివరాలను అందిస్తే వారిపై రూ.10వేల వరకు జరిమానా విధించబడుతుంది. రూ.10 వేల కంటే ఎక్కువ టాక్స్ చెల్లించేవారు ముందస్తుగా అడ్వాన్స్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 15లోగా 15శాతం, సెప్టెంబర్ 25లోగా 45శాతం, డిసెంబర్ 15లోగా 75శాతం, మార్చి 15నాటికి 100శాతం చొప్పున నాలుగు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. మార్చి తర్వాత బకాయిపై నెలకు ఒకశాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. మీరు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను ఆదా చేయనట్లయితే, ఆ పనిని వెంటనే పూర్తి చేయడం ప్రారంభించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద రూ.1.50 లక్షల మినహాయింపును పొందవచ్చు. దీనికోసం పిపిఎఫ్, ఇఎల్ఎస్ఎస్, ఎన్పీఎస్, సుకన్య సమృద్ధి యోజన, ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ వంటి పెట్టుబడులు ఉపయోగపడతాయి. 2019-20 లేదా 2020-21కిసంబంధించి అప్‌డేట్ చేయబడిన ఆదాయ పన్ను రిటర్న్‌ను 31 మార్చి 2023లోపు సమర్పించడం అవసరం. గడువు ముగిసిన తర్వాత దానిని ఫైల్ చేయలేరు. రీఫండ్‌ల విషయంలో, ఆదాయపు పన్ను చట్టం కింద అసెస్‌మెంట్‌లేదా రీ-అసెస్‌మెంట్ కోసం ఏదైనా పన్ను ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నట్లయితే లేదా సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి పూర్తయినప్పుడు అప్‌డేట్ చేయబడిన రిటర్న్‌ను ఫైల్ చేయడం కుదరదని గమనించాలి. మీరు ఉద్యోగం మారినట్లయితే ఫారమ్-12బి పూరించాలని గుర్తుంచుకోండి. దీని పూరించడం ద్వారా మీరు మునుపటి యజమాని నుంచి వచ్చిన జీతం టాక్స్ లెక్కింపు కోసం చేర్చబడుతుంది. దీనిని కొత్త యజమానికి అందించాల్సి ఉంటుంది. 2018 బడ్జెట్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం దీర్ఘకాలిక ఈక్విటీ పెట్టుబడులపై కేపిటల్ గెయిన్స్ లాభం రూ.లక్షల వరకు మాత్రం పన్ను రహితంగా ఉంటుంది. స్వల్పకలిక లాభాలపై కేపిటల్ గెయిన్స్ టాక్స్ 15శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్ల కోసం పదవీ విరమణ నిధిని నిర్మించడానికి ప్రధాన మంత్రి వయ వందన యోజన వంటి ఆప్షన్లు ఉన్నాయి. ప్రధాన్ మంత్రి వయ వందన యోజన కోసం దరఖాస్తులు 31 మార్చి 2023 వరకు ఆమోదించబడుతున్నాయి. ఈ స్కీమ్ 7.4శాతం వడ్డీ రాబడి హామీతో పెన్షన్ చెల్లిస్తుంది. ప్రత్యేకంగా 60 యేళ్లు పైబడిన సీనియర్ సిటిజన్ల కోసం దీనిని రూపొందించారు. ప్రతినెల రూ.9,250 పెన్షన్ పొందడం కోసం పాలసీదారులు రూ.15 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కనీసం రూ.1.62 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే నెలవారీ పెన్షన్ రూ.1000 అందుకోవచ్చు.

# మనీలాండరింగ్ నిరోధక చట్టానికి కేంద్రం సవరణలు

**న్యూఢిల్లీ, మార్చి 12:** రాజకీయ ప్రముఖుల (పిఇపి) ఆర్థిక లావాదేవీలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రికార్డు చేయడం తప్పనిసరి చేస్తూ ద్రవ్య నిరోధక చట్టంలోని నిబంతధనలను కేంద్రం సవరించింది. అలాగే ఆర్థిక సంస్థలు లేదా రిపోర్టింగ్ ఏజెన్సీలు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం లాభాపేక్ష లేనిసంస్థలు లేదా ఎన్‌జిఒల ఆర్థిక లావాదేవీల గురించి సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. సవరించిన పిఎంఎల్ నిబంధనల ప్రకారం, ఆర్థిక మంత్రిత్వ శాఖ పిఇపిల కింద సీనియర్ రాజకీయ నాయకులు, సీనియర్ ప్రభుత్వ లేదా న్యాయ, సైనికాధికారులు, రాష్ట్ర సీనియర్ అధికారులు సహా ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులను చేర్చింది. ఆర్థిక సంస్థలు తమ ఎన్‌జిఒ ఖాతాదారుల వివరాలను నీతి ఆయోగ్‌కు చెందిన దర్పన్ పోర్టల్‌లో నమోదు చేయాలి. క్లయింట్, రిపోర్టింగ్ సంస్థ మధ్య వ్యాపార సంబంధాలు ముగిసిన తర్వాత లేదా ఖాతా మూసేసిన ఐదేళ్ల పాటు రికార్డును నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ఈ వివరాల రికార్డులను నిర్వహించడమే కాకుండా వాటిని కోరినప్పుడు ఈడీకి ఇవాల్సి ఉంటుంది. ఈ సంస్థలు తమ క్లయింట్ల గుర్తింపును సూచించే కెవైసి వివరాలు, పత్రాలు రికార్డులతో పాటు అకౌంట్ ఫైల్‌లు, రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు లావాదేవీల రికార్డులతో సహా అన్ని లావాదేవీల రికార్డును నిర్వహించాల్సి ఉంటుందని సవరణలు చెబుతున్నాయి. అదేవిధంగా వారి క్లయింట్ల నమోదు చేసిన ఆఫీస్ చిరునామా, ప్రధాన వ్యాపార స్థలం వివరాలను సేకరించాల్సి ఉంటుంది.




# భారత్‌లో ఆపిల్ 3 లక్షల మందికి ఉపాధి!

**న్యూఢిల్లీ, మార్చి 12:** చైనాలో కరోనా మహమ్మారి విజృంభణ ప్రారంభమైనప్పటినుంచి ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్‌కు కష్టాలు మొదలయ్యాయి. తయారీ, సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో తన తయారీ ఉత్పత్తుల్ని చైనా నుంచి వెలుపలికి మార్చాలని తయారీదారులకు ఆపిల్ సంస్థ సమాచారం ఇచ్చింది. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌వైపు దృష్టిపెట్టింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద రెండో కంపెనీగా ఉన్న ఆపిల్ నిర్ణయంతో తయారీసంస్థలు భారత్‌లో తయారీయూనిట్ల నెలకొల్పేందుకు సిద్ధమయ్యాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చలు జరిపిన ఆపిల్, 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 1,20,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుందంటూ స్టాఫింగ్ సంస్థ తెలిపింది. అందులో 40వేల మందికి ప్రత్యక్షంగా, 80వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించ నుండగా, ఆర్థిక సంవత్సరం 2026 నాటికి 3 లక్షల మందిని విధుల్లోకి తీసుకోనుంది. వారిలో లక్ష మంది ప్రత్యక్షంగా, 2లక్షల మంది పరోక్షంగా లబ్ధిపొందనున్నారు. ఈ సందర్భంగా 36 నెలల్లో పాంట్లు, ఫ్యాక్టరీల ఏర్పాటుతో మరో లక్షమందిని ఆపిల్ నియమించుకోనుందని టీమ్‌లీజ్ సిఇఒ కార్తిక్ నారాయణ్ వెల్లడించారు.



# మైక్రోసాఫ్ట్‌లో మరోసారి ఉద్యోగాల కోత!

**న్యూఢిల్లీ, మార్చి 12:** టెక్ దిగ్గజాల్లో వరుసగా ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మెటా మరో దఫా జాబ్ కట్స్‌ను ప్రకటించగా తాజాగా మైక్రోసాఫ్ట్ మూడవ రౌండ్ ఉద్యోగ కోతలను నిర్వహించింది. ముఖ్యంగా సరఫరా గొలుసు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌కి సంబంధించిన ఉద్యోగులను తొలగించింది. అయితే ఈ సంవత్సరం ప్రారంభంలో మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 10వేల ఉద్యోగాల కోతలలో భాగంగానే వీరిని తొలగించిందని సిఆర్ఎన్ నివేదించింది. 689 మంది ఉద్యోగులను శాశ్వతంగా తొలగించినట్లు టెక్ దిగ్గజం నివేదించింది. వివిధ స్థాయిలు, విధులు, టీమ్స్, భౌగోళికాల్లో ఉద్యోగాల కోతలు ఉన్నాయని కంపెనీని ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. రికార్డుల ప్రకారం వాషింగ్టన్ రాష్ట్రంలో టెక్ దిగ్గజం ఇటీవల 689 మందిని ఫిబ్రవరిలో, 617 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే నెలలో 108 మందిని, జనవరిలో మైక్రోసాఫ్ట్ 878 మందిపై వేటు వేసింది. దీంతో వాషింగ్టన్ రాష్ట్రంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,184కి చేరుకుంది.




## వాణిజ్యం

# సెబీలో కొత్తగా రివార్డ్ విధానం

**ముంబై, మార్చి 12:** మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సువర్ణ అవకాశం కల్పించింది. ఆర్థిక నేరస్థుల నుంచి జరిమానాలు వసూలు చేసేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ రివార్డ్ విధానం తీసుకొచ్చింది. డిఫాల్డర్ల ఆస్తుల గురించి సమాచారాన్ని ఇచ్చిన వారికి రూ.20 లక్షల వరకు రివార్డ్ ఇవ్వనుంది. ఈ రివార్డ్‌ను రెండు దశల్లో మంజూరు చేయనున్నారు. దేశంలోని 50 మంది, బ్యాంకులు రూ.92,570 కోట్లు రుణాలు ఎగవేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేసింది. అయితే సెబీ ఇటీవల 9 మోస్ట్ వాంటెడ్ డిఫాల్టర్ల జాబితాను విడుదల చేసింది. సెబీ జాబితాలో చేర్చిన మోస్ట్ వాంటెడ్ డిఫాల్టర్లందరూ ప్రస్తుతం అందుబాటులో లేరు. ఇలాంటి డిఫాల్టర్ల నుంచి జరిమానా వసూలు చేసేందుకు రెగ్యులేటర్ ప్రయత్నాలు ముమ్మరం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ విధానం తీసుకొచ్చింది. ఈ 9 మందికి సంబంధించిన ఏదైనా ఆస్తి గురించి సెబీకి తెలియచేస్తే రెండు దశల్లో రివార్డ్ వస్తుంది. మొదటి దశలో ఆస్తిలో 2.5శాతం ఇస్తారు. అయితే ఈ మొత్తం రూ.5 లక్షలు మించి ఇవ్వరు. రెండో దశలో రూ.20 లక్షలు లేదా ఆస్తిలో 10శాతం ఇస్తారు. 'రికవరీ చేయడం కష్టం' అని ధృవీకరించబడిన బకాయిలకు సంబంధించి డిఫాల్టర్ల ఆస్తికి సంబంధించి సమాచారాన్ని అందచేసే రివార్డ్ వస్తుంది. సమాచారం ఇచ్చిన




వారి వివరాలను సెబీ గోప్యంగా ఉంచుతుంది. ఇన్‌ఫార్మర్ రివార్డ్ కమిటీ రివార్డ్ కోసం ఇన్‌ఫార్మర్‌ల అర్హత, ఇన్‌ఫార్మర్‌లకు చెల్లించాల్సిన రివార్డ్ మొత్తాన్ని నిర్ణయించడానికి సంబంధించిన విషయాలపై సమర్థ అధికారికి తన సిఫార్సులను అందచేస్తుంది.

# డీమ్యాట్ ఖాతాదారులకు అలర్ట్

**ముంబై, మార్చి 12:** డీమ్యాట్ ఖాతాలకు నామినీ తప్పనిసరిగా యాడ్ చేయాలని సెబి స్పష్టం చేసింది. డీమ్యాట్ ఖాతాకు నామినీని జత చేసేందుకు మార్చి 31 చివరి తేదీగా ఉంది. ఆ లోపు డీమ్యాట్ ఖాతాకు నామినీ యాడ్ చేయకుంటే ఖాతా ఫ్రీజ్ అవుతుందని సెబి హెచ్చరించింది. జులై 2021లో, సెబి ప్రస్తుతం ఉన్న అర్హత గల ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాదారులందరినీ నామినీని యాడ్ చేయాలని సెబి కోరింది. మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడి, నామినీ గుర్తింపు వివరాలు వంటి గతంలో అవసరమైన వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి. కొత్త ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాలను తెరిచి పెట్టుబడిదారులు నామినీని కచ్చితంగా యాడ్ చేయాలి. మీ డీమ్యాట్ ఖాతాకు లాగిన్ చేయాలి. ప్రొఫైల్ సెగ్మెంట్ కింద నామినీలకి క్లిక్ చేయాలి. నామినీ వివరాలను నమోదు చేయాలి. నామినీ ఐడి ప్రూఫ్ అప్‌లోడ్ చేయాలి. పత్రాలను అప్‌లోడ్ చేసిన తర్వాత మీరు నామినీకి కేటాయించాలనుకుంటున్న శాతంలో నామినీ వాటాను నమోదు చేయండి. ఆధార్ ఒటిపితో పత్రంపై ఈ-సంతకం చేయాలి. నామినీ వివరాలు వెరిఫికేషన్ కోసం ప్రాసెస్ 24-48 గంటల్లో డీమ్యాట్ ఖాతాకు నామినీ యాడ్ అయిపోతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14